మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 22.08.2026 | సంపుటి : 01 | సంచిక : 233 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 22.08.2026 | Volume : 01 | Issue :233 | Pages : 12 | Cost : 2/- |







## రాజకీయ పర్యటనలకు
# ప్రాధాన్యం ఇవ్వం

**- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ**
**- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 21 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో మిగతా2లో...



## చిత్ర పరిశ్రమలో
# విషాదం..

**దిగ్గజ నటి 'షావుకారు జానకి' కన్నుమూత!**

**హైదరాబాద్,ఆగస్టు 21 :**భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత మిగతా2లో...

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు

**- అధికారులకు సంజయ్ జాజు ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్టు 21 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మిగతా2లో...

## తెలంగాణ ఫిరాయింపు
# ఎమ్మెల్యేల కేసు

**హైకోర్టులో ముగిసిన వాదనలు: 16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు**




## పెల్లెట్ గన్స్ ఉదంతంపై
# కేసు నమోదు



**న్యూఢిల్లీ,21:**ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా రాహుల్ గాంధీ డిమాండ్ మేరకు పెల్లెట్ గన్స్ ఉదంతంపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాధితుని వైద్య నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయనున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెలువరించాయి. గత నెల జూలై 20న నీట్ పేపర్ లీక్ ను వ్యతిరేకిస్తూ విద్యార్థులు పార్లమెంట్ మార్చ్ కు శాంతియుత నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. విద్యార్థులపై పెల్లెట్ గన్ లతో భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో 19 ఏళ్ల సాహిల్ కు తీవ్ర గాయాలైయ్యాయి. బాధిత యువకుడితో కలిసి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్ స్ట్రీట్ మిగతా2లో...



## క్రమశిక్షణా కమిటీకి
# చెప్పాల్సింది చెప్ప..

**- కొత్తగా చెప్పాల్సింది**
**ఏమీ లేదు: కొండా సురేఖ**

**హైదరాబాద్,ఆగస్టు 21 :** కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. 'నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ మిగతా2లో...

## ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా
# ఎదుర్కొందాం

**సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి: వర్క్‌షాపులో పలువురు మంత్రుల సూచన**







# జిఓ 150ను రద్దు చేయాలి: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,ఆగస్టు 21 :** తెలంగాణ స్థానిక విద్యార్థులకే ఎంబిబిఎస్ సీట్లు కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో శుక్రవారం నీట్ ర్యాంకులు సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కవితతో భేటీ అయ్యారు. ప్రభుత్వం 2024లో తీసుకువచ్చిన 150 జిఓ కారణంగా ఇతర రాష్ట్రాలకు మిగతా2లో...

## ఫీల్డ్ అసిస్టెంట్‌ల
# సమస్యల పరిష్కారానికి కృషి

**ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేయాలి: మంత్రి సీతక్క వెల్లడి**







# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**- జీవిత ఖైదును రద్దు**
**చేసిన సుప్రీం కోర్టు**

# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**న్యూఢిల్లీ,ఆగస్టు 21 :**హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది.
తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

# జిఓ 150ను రద్దు చేయాలి: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)
చెందిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు వస్తున్నాయని.. ఫలితంగా తెలంగాణ ప్రాంత బిడ్డలకు అన్యాయం జరుగుతోందని వివరించారు. కవిత స్పందిస్తూ, వారం రోజుల్లో ఎంబిబిఎస్ సీట్లు అలకేట్ చేసే అవకాశ ఉండటంతో ప్రభుత్వం తెలంగాణ స్థానిక విద్యార్థులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్య సంవత్సరం నాటికి తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే జిఓ 150ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు నాలుగేళ్లు తెలంగాణలో చదివితే స్థానికత వర్తించేలా జిఓ 150 తేవడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుతోన్న విద్యార్థులకే ఎక్కువ ఎంబిబిఎస్ సీట్లు దక్కుతున్నాయని తెలిపారు. ఏటా సుమారు 1,500 నుంచి 2 వేల సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులకే దక్కుతున్నాయని, ఆ మేరకు తెలంగాణ విద్యార్థులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడేళ్లు ఏ రాష్ట్రంలో జరిగితే అక్కడ స్థానికత వర్తించేలా పాత జిఓను పునరుద్ధరించాలని సూచించారు. నీట్ కారణంగా ఇప్పటికే 15 శాతం సీట్లు కోల్పోతున్నామని, ఏ రాష్ట్రంలో మెడికల్ సీట్ల భర్తీకి ఆ రాష్ట్రమే ఎంట్రన్స్ నిర్వహిస్తే సీట్లు కోల్పోవాల్సిన ఆస్కారమే ఉండదన్నారు. విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉన్న ఈ అంశం అత్యంత సెన్సిటివ్ అని.. ప్రభుత్వం వారం రోజుల్లో ఒక నిర్ణయం తీసుకోకుంటే తెలంగాణ విద్యార్థులకు మళ్లీ అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి వెంటనే ఈమేరకు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)
సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్‌పోలను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్ఠించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

**హైదరాబాద్,ఆగస్టు 21 :**ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా సన్నద్ధం చేయాల ని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చున్నారు. ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు.

# క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్పా..

(మొదటి పేజీ తరువాయి)
కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను‘అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**హైదరాబాద్,ఆగస్టు 21 :**ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభివర్ణించారు. మీరు ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేసి.. వారితో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు లక్షల కంటే తక్కువగా కూలీల నమోదు ఉందని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లుగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు.
గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. ఆ సంఖ్యను కనీసం12 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు కూలీలతో పనులు చేయించినప్పుడు.. మనం ఎందుకు చేయించ లేకపోతున్నామని ఫీల్డ్ ప్రతినిధుల బృందాన్ని మంత్రి సీతక్క సూటిగా ప్రశ్నించారు.

# చిత్ర పరిశ్రమలో విషాదం..

(మొదటి పేజీ తరువాయి)
అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు.

అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పెల్లెట్ గన్స్ ఉదంతంపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)
పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తన ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని సాహిల్ ఆరోపించాడు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.కేసు నమోదు చేసేవరకు స్టేషన్ నుంచి కదిలేది లేదని, నెల రోజులైనా, ఆరు నెలలైన ధర్నా చేస్తానని రాహుల్ గాంధీ భీష్మించారు.
మరోవైపు ఆనాటి ఘటనపై సుప్రీంకోర్టు గురువారం ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని (హెచ్‌పిఇసి) ఏర్పాటు చేసింది.
ఈ కమిటీకి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వం వహిస్తున్నారు .ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం, ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రవిశంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శాలిందర్ కౌర్, మాజీ సీబీఐ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, రిటైర్డ్ మేఘాలయ డీజీపీ ఎల్.ఆర్. బిష్ణోయ్ కూడా సభ్యులుగా ఉంటారని తెలిపింది.

# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

(మొదటి పేజీ తరువాయి)
సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించనుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

**హైదరాబాద్,ఆగస్టు 21 :** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయ వాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచా రం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఃఔ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియో లను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# కక్షతోనే అడ్డుకున్నారు: మంత్రి వాకిటి



**హైదరాబాద్,ఆగస్టు 21 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు రాజకీయ కక్షతోనే కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. సిఎం అమెరికా పర్యటనకు అ నుమతి నిరాకరణపై కేంద్ర మంత్రు లు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ప్రజలకు సమాధానం చె ప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. పేద, బడుగు, బలహీన, దళిత, మైనార్టీ వర్గాల పిల్లలకు ప్రపంచస్థా యి విద్యను అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమం త్రి అమెరికా పర్యటనకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సి ఎం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడంద్వారా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోలేరని వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణకు ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలను తీసుకురావడం, విద్యా రంగంలో పెట్టుబడులు, అత్యుత్తమ విద్యా సంస్థల భాగస్వామ్యాలను రాష్ట్రానికి తీసుకురావడం వంటి అంశాల పై చర్చించాలన్నది సీఎం లక్ష్యమని పేర్కొన్నారు. అ మెరికా పర్యటనకు సంబంధించిన అన్ని వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి అ ధికారికంగా పంపించినప్పటికీ అనుమతి నిరాకరించడం దురదృష్టకరమని మంత్రి అన్నారు.

# సర్పంచ్ వెంటనే స్పందించి బోరు మోటార్ మరమ్మతు

● ఎస్సీ కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21:** ఎస్సీ కాలనీలోని ఆరో వార్డు సంఘం వద్ద బోరు మోటార్ కాలిపోవడంతో కొంతకాలంగా నీటి సమస్య తలెత్తింది. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఆరో వార్డు సభ్యురాలు దేవులపల్లి అఖిల రాజేందర్ సర్పంచ్ సానదుల బాల పోచయ్య దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి బోరు మోటార్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొత్త స్టార్టర్, కొత్త కేబుల్ వైరు ఏర్పాటు చేయడంతో పాటు కాలిపోయిన మోటార్‌ను రిపేర్ చేయించారు. అనంతరం శుక్రవారం ఎస్సీ కాలనీలోని సంఘం వద్ద బోరును తిరిగి ఫిట్ చేసి నీటిని పంపింగ్ చేశారు. బోరు మోటార్ పనిచేయడంతో కాలనీ ప్రజలకు నీటి ఇబ్బందులు తొలగి ఉపశమనం లభించింది. సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి అవసరమైన సామగ్రిని సమకూర్చి బోరును పునరుద్ధరించినందుకు ఆరో వార్డు సభ్యురాలు దేవులపల్లి అఖిల రాజేందర్ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# డివిఎంసి సభ్యునిగా బండారు రవి వర్ధన్ ఎన్నిక...

● నా ఎన్నికకు సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.



**ఆగస్టు 21 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నన్ను ఎంపిక చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హృదయపూర్వక ధన్య వాదములు తెలియ జేస్తున్నాను. డివిఎంసి సభ్యునిగా అవకాశం కలిగించిన భువనగిరి ఎమ్మెల్యేకి సదా కృతజ్ఞుడను. నా అను భవాన్ని , సామాజిక కార్య క్రమాలు , పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి ఎస్సీ , ఎస్టీ చట్టాల అమలుకు నా సేవలు ఉపయోగించు కోవాలనుకోవడం అభి నందనీయమన్నారు. ఈ నియామకానికి కృషి చేసిన మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కి , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్ కి , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కి , పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్‌కౌన్సిలర్లందరికీ జిల్లా పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

# మాకు స్టేడియం కావాలి డబుల్ బెడ్ రూమ్ లు వద్దు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మాకు స్టేడియం కావాలి కుషాయిగూడ జెమ్మిగడ్డ 199 సర్వే నంబర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ.మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు జిల్లా పనగట్ల చక్రపాణి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు శుక్రవారం నాడు అయన మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంతాలలో సరి అయిన క్రీడా మైదానం లేనందున ఈ స్థలంలో ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్టేడియం నిర్మాణం చేయాలని మేము బలంగా డిమాండ్ చేస్తున్నాము గతంలో మాజీ హోమ్ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ ఇదే స్థలాన్ని స్టేడియం కోసం కేటాయించిన విషయం మనందరికీ తెలిసిన విషయమే కాబట్టి ప్రజా ప్రయోజనాలకు అనుకూలమైన ఆ నిర్ణయాన్ని కొనసాగిస్తూ వెంటనే స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము స్టేడియం ఏర్పడితే యువతకు క్రీడా అవకాశాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమాజ అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుంది.కాబట్టి ఈ డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకుని డబుల్ బెడ్‌రూం ఆలోచనను విరమించుకోవాలని లేని యడల , ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము199 సర్వే నంబరులో డబుల్ బెడ్‌రూం కాదు స్టేడియం మాత్రమే కావాలి ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాలి అన్నారు

# కల్వచర్లలో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 21** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా మానవ సేవే మాధవ సేవ అనే భావనతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ ఆధ్వర్యంలో,హైదరాబాద్ యం.ఎన్.జె క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ బస్టాండ్ సమీపంలోని సాయి నిలయం,శ్రీ సత్యసాయి భజన మండలిలో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. 45 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో పురుషులు, మహిళలకు ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్,వైద్యుల కన్సల్టేషన్,క్యాన్సర్‌పై అవగాహన,కౌన్సెలింగ్ సేవలు అందించడంతో పాటు మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ,సర్వైకల్ స్క్రీనింగ్ గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందని, అందువల్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్ నూక రమేష్ కోరారు. మొదట వచ్చే 150 మందికి మాత్రమే పరీక్షలు నిర్వహించబడతాయి. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 23వ తేదీ ఆదివారం లోపు సాయి నిలయం, శ్రీ సత్యసాయి భజన మందిరం, కల్వచర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:9491144849, 9381377025, 9014350145. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కల్వచర్లలోని సాయి నిలయంలో శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్,విశ్రాంత సింగరేణి అధికారి నూక రమేష్,శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి,సేవాదల్ కో ఆర్డినేటర్ హన్మంతరావు, సత్యసాయి భజన మండలి సభ్యులు కొలిపాక సారయ్య,గరిగంటి రాజం, తోట ప్రసాద్,కొండ సమ్మయ్య,గుండ శంకరయ్య,పుల్లూరి అన్వేష్ తదితరులు తెలిపారు.

# పండుగ సాయన్న జయంతి, వర్ధంతికి రాష్ట్ర కార్యక్రమాల హోదా

● ముదిరాజ్ సంఘం హర్షం



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21:** పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల నంగునూరు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గౌరబోయిన సంపత్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీవోఆర్టీ నంబర్ 1217 ద్వారా ఈ నెల 20వ తేదీన ఉత్తర్వులు జారీ చేయడం ముదిరాజ్ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇకపై ప్రతి సంవత్సరం అక్టోబర్ 22న పండుగ సాయన్న జయంతి, డిసెంబర్ 10న పండుగ సాయన్న వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ కార్యక్రమాలను రాష్ట్ర కార్యక్రమాలుగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం విశేషమని సంపత్ తెలిపారు.

భావితరాలకు స్ఫూర్తిగా పండుగ సాయన్న

పండుగ సాయన్న చరిత్ర, ఆయన పోరాట స్ఫూర్తి, సామాజిక సేవలు, ప్రజల కోసం చేసిన కృషిని భావితరాలకు పరిచయం చేయడంలో ప్రభుత్వ నిర్ణయం కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. సామాన్య ప్రజల పక్షాన నిలిచి, సామాజిక న్యాయం కోసం పోరాడిన పండుగ సాయన్న చరిత్రకు రాష్ట్ర స్థాయిలో అధికారిక గుర్తింపు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో స్థానికంగా నిర్వహించగా, రాష్ట్ర కార్యక్రమంగా గుర్తింపు లభించడంతో ఆయన చరిత్ర, వ్యక్తిత్వం, పోరాట స్ఫూర్తి మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఏర్పడిందన్నారు.

ముదిరాజ్ సమాజానికి గర్వకారణం

పండుగ సాయన్న జయంతి, వర్ధంతికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కల్పించడం ముదిరాజ్ సమాజానికి గర్వకారణమని గౌరబోయిన సంపత్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కేవలం ఒక వర్గానికి సంబంధించిన గౌరవం మాత్రమే కాదన్నారు. తెలంగాణ చరిత్రలో ప్రజా ఉద్యమాలు, సామాజిక పోరాటాలు, ప్రజాసేవకు గుర్తింపు ఇచ్చే చర్యగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నిర్ణయం ద్వారా పండుగ సాయన్న జీవితం, ఆయన చేసిన సేవలు, పోరాట పటిమ, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతపై యువత, విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు మరింత అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న జయంతి, వర్ధంతిని రాష్ట్ర కార్యక్రమాలుగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నంగునూరు మండల ముదిరాజ్ సంఘం తరఫున గౌరబోయిన సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముదిరాజ్ సంఘం స్వాగతిస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు మరింత విస్తృతంగా చేరవేసేందుకు సమాజం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

# పాలిటెక్నిక్ లను శక్తిలో చేర్చితే ప్రైవేట్ జోక్యం పెరుగుతుంది

■ బూరం అభినవ్, ప్రిన్సిపాల్, రాజగోపాల పేట పాలిటెక్నిక్

■ ఐదో రోజు కొనసాగిన ని రసన

■ నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు నినాదాలు




**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21:** పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో చేర్చితే ప్రైవేట్ రంగం జోక్యం పెరిగి ఇంజినీరింగ్ విద్యా ప్రమాణాలు దెబ్బ తింటాయని రాజగోపాల పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అభినవ్ తెలిపారు. ఫీజులు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. షార్ట్ టర్మ్ కోర్సులతో విద్యా నాణ్యత తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిణామాలతో విద్యార్థులు, ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందని, ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.తెలంగాణ పాలిటెక్నిక్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ--పీజేఏసీ) పిలుపు మేరకు, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను శక్తిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాజగోపాల్‌పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద సిబ్బంది గురువారం ఐదో రోజు నిరసన చేపట్టారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతిలో నినాదాల ఫలకాలు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. "పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి..శక్తిలో విలీనాన్ని నిలిపివేయాలి" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా టీ--పీజేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ఉన్న ప్రత్యేకత, స్వయం ప్రతిపత్తిని కాపాడాలని డిమాండ్ చేశారు.విలీన ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు.పాలిటెక్నిక్ విద్య, విద్యార్థుల భవిష్యత్తు,సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుత నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. "పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి--శక్తిలో విలీనాన్ని నిలిపివేయాలి." అని డిమాండ్ చేశారు. రాజేశ్, సయ్యద్ షాహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజమౌళి,కవిత, జ్యోతి, వైదేహి, దీపిక, సంతోష్, కిషోర్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయొద్దు

● వాసరి యాదమల్లు, బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21:** ప్రభుత్వ పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాలిటెక్నిక్ లు గ్రామీణ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందిస్తున్నాయని చెప్పారు. తరగతి తర్వాత తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అభ్యసించే గ్రామీణ, మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ముఖ్యమైన అవకాశాలను అందిస్తున్నాయన్నారు. వాటి ప్రత్యేకతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. విలీనంతో విద్యార్థుల డిప్లొమా విద్య, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్యా అవకాశాలు, అధ్యాపకుల ఉద్యోగ భద్రతపై అనిశ్చితి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని చెప్పారు. అయితే పాలిటెక్నిక్‌లను విలీనం చేయడం కాకుండా రెండు వ్యవస్థల మధ్య అనుసంధానం పెంచి విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని వాసరి యాదమల్లు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తే పలు అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సి ఉంటుందని యాదమల్లు అభిప్రాయపడ్డారు. డిప్లొమా కోర్సుల గుర్తింపు, సిలబస్, పరీక్షా విధానం, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు, డిప్లొమా తర్వాత బీటెక్ ప్రవేశ అవకాశాలు ఎలా ఉంటాయన్నది స్పష్టం చేయాలన్నారు. అధ్యాపకుల సర్వీస్ నిబంధనలు, పదోన్నతులు, బదిలీలు, ఉద్యోగ భద్రత, వేతనాలు, అర్హత ప్రమాణాలు, అకడమిక్ స్వయం ప్రతిపత్తి వంటి అంశాలపై ఆందోళన నెలకొందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు ఉన్న భూములు, భవనాలు, ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లు, పరికరాలు వంటి ప్రజా ఆస్తుల యాజమాన్యం, వినియోగం, భద్రతపై పారదర్శక విధానం ఉండాలని చెప్పారు. ఈ విషయాలపై స్పష్టత లేకుండా హఠాత్తుగా పునర్వ్యవస్థీకరణ చేపట్టడం విద్యా రంగంలో అనిశ్చితికి దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

# ఫారం పాండ్ పనులకు భూమిపూజ

● గ్రామీణాభివృద్ధికి ఫారం పాండ్లు దోహదం

● " ఎంపీడీవో జమలారెడ్డి "

● " సర్పంచ్ వరస మంగమ్మ "





**బూర్గంపాడు ( ప్రజావాణి) న్యూస్ ఆగస్టు 22 :** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి, భూగర్భ జలాల పరిరక్షణకు, వర్షపు నీటి సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఫారం పాండ్ పనుల్లో భాగంగా బూర్గంపాడు మండలంలోని ఉప్పుసాక గ్రామంలో ఫారం పాండ్ పనులకు భూమిపూజ చేసిన సర్పంచ్ వరస మంగామ్మ , ఎంపీడీవో జమల రెడ్డి గారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఫారం పాండ్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు.

వర్షాకాలంలో వృథాగా వెళ్లే నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని, అలాగే రైతులకు వ్యవసాయ అవసరాల సమయంలో నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామ పరిధిలో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఫారం పాండ్ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఫారం పాండ్ పనులు పూర్తయితే వ్యవసాయ భూములకు నీటి లభ్యతతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ వార్డు సభ్యులు కొరస.వెంకటేశ్వర్లు, అజ్మీర్ బాబురావు, మడకం.అరుణ,సోడే జయంతి, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస.లక్ష్మయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ సురేష్,, ఫీల్డ్ అసిస్టెంట్ దారావత్. శ్రీను పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పులుకుర్తిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన తరం యువకులతో కమిటీల ఏర్పాటు

- దామర మండల కో ఇన్చార్జ్ బిగోవింద్ రవికుమార్ మాదిగ

**ప్రజావాణి దామెర ఆగస్టు 21** దామెర, ఆగస్టు 21: దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో నూతన తరం యువకులతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ సమాజ్ పార్టీ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ గ్రామ కమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.దామెర మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇన్‌చార్జి ఆరేపల్లి పవన్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకాగా, మండల సహ ఇన్‌చార్జి గోవిందు రవికుమార్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పరిమళ శ్రీధర్ మాదిగ, మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లాలో మురళి మాదిగ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన తరం



యువకులతో పులుకుర్తి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ: అధ్యక్షుడిగా గోవిందు ఇసాక్ మాదిగ, అధికార ప్రతినిధిగా చిలుముల చందు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఈదునూరు మహేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బుర్ర జైపాల్ మాదిగ, కోశాధికారిగా చిలుముల అభి మాదిగ, కార్యదర్శులుగా గోవిందు సునీల్ మాదిగ, గోవిందు వికాస్ మాదిగ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా చిలుముల సీతయ్య మాదిగ, పరిమళ శ్రీధర్ మాదిగ, ఈదునూరి రాజు మాదిగలను నియమించారు.మాదిగ సమాజ్ పార్టీ నూతన కమిటీ: అధ్యక్షుడిగా తూటకూరి కిషన్ బీసీ, అధికార ప్రతినిధిగా జిల్లెల్ల అశోక్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గోవిందు రమేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఈదునూరు రాజేష్ మాదిగ, విజయ్ మాదిగ ఎన్నికయ్యారు.మాదిగ విద్యార్థి సమాఖ్య నూతన కమిటీ: అధ్యక్షుడిగా గోవిందు జీవన్ మాదిగ, అధికార ప్రతినిధిగా బుర్ర మున్న, ప్రధాన కార్యదర్శిగా గోవిందు అభిలాష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా గోవిందు మున్న మాదిగ, జిల్లెల్ల ప్రిన్స్ మాదిగ, కోశాధికారిగా గోవిందు మున్న మాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ సమాజ్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరగనున్న జాతీయ మహాసభను విజయవంతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి యువతను సమీకరించి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# 14వ వార్డులో చేతిపంపులను మరమ్మతులు చేపించి ప్రజల వినియోగంలోకి తీసుకొస్తున్న సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్

- సర్పంచ్ ,ఉప సర్పంచ్, ఈవో లకు కృతజ్ఞతలు తెలియజేసిన 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి



**ప్రజావాణి పినపాక నియోజకవర్గం ప్రతినిధి ఆగష్టు 21**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో ముత్యాలమ్మ పేట ఏరియా 14వ వార్డులో గత మూలన పడి వినియోగం లేని చేతిపంపు లను వార్డు మెంబర్ కొమరం సావిత్రి గుర్తించి ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా చేయాలని స్థానిక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ ,ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, ఈ ఓ జి రవికుమార్ లకు విన్నవించిన వెంటనే వారు స్పందించి పంచాయతీ సిబ్బందిని పంపించు పాత పంపులు అన్నిటిని మరమ్మతులు చేపించి ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తీసుకొస్తున్నారని వార్డు మెంబర్ కొమరం సావిత్రి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగవంతంగా పనులు చేపడుతున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసిన వార్డు మెంబర్ కొమరం సావిత్రి

# హన్మకొండ నడిబొడ్డున ఉన్న జేపీ నగర్ కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: సీపీఐ డిమాండ్

**ప్రజావాణి, హన్మకొండ ఆగస్టు 21**హన్మకొండ నడిబొడ్డున ఉన్న 31 వ డివిజన్ జేపీనగర్ కాలనీ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని, గత 20 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ హన్మకొండ మండల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాలనీలోని ప్రజా సమస్యలపై శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు అలకుంట్ల యకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారుతున్నా జేపీనగర్ కాలనీ రూపురేఖలు మాత్రం మారడం లేదని మండిపడ్డారు. పట్టణం మధ్యలో ఉన్నప్పటికీ ఈ కాలనీకి ఇప్పటికీ సరైన రోడ్డు, డ్రైనేజీ, మరియు తాగునీటి సౌకర్యాలు లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. కనీసం అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రావడానికి వీలులేని దుస్థితిలో రోడ్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు కాంచర్ల కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు:

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి: గత 10 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా హౌస్ టాక్స్ మరియు కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ కాలనీవాసులకు నివాస పట్టాలు ఇవ్వకపోవడం దారుణం. తక్షణమే లబ్ధిదారులందరికీ ఇళ్ల పట్టాలు అందించాలి.

ప్రాథమిక వసతులు కల్పించాలి: కాలనీలో వెంటనే సీసీ రోడ్లు,







అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, రక్షిత మంచి నీటి సౌకర్యాన్ని అందించాలి.పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి: మున్సిపాలిటీ చెత్త బండి కూడా కాలనీకి రాకపోవడం వల్ల పారిశుధ్యం క్షీణించి రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. రోజువారీగా చెత్త సేకరణ వాహనాన్ని కాలనీకి పంపించాలి.పన్నులు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధ, కాలనీ అభివృద్ధిపై చూపకపోవడం పురపాలక అధికారుల అలసత్వానికి నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి జేపీనగర్ కాలనీ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించకపోతే, కాలనీవాసులను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి మరియు భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ హన్మకొండ మండల నాయకులు అలకుంటా మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, నోముల కిషోర్, పసుల లింగయ్య, బొచ్చు నాగరాజు, మేకల రంజిత్, నీల, పల్లకొండ శ్రీకాంత్,అరుణ్,స్థానిక కాలనీప్రతినిధులు పాల్గొన్నారు.

# చిలుకూరు రైతులకు సబ్సిడీపై కంది,పెసర విత్తనాలు



**చిలుకూరు ఆగస్టు21(ప్రజావాణి)::** చిలుకూరు మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ముఖ్య సమాచారం వెల్లడించింది. కందులు,పెసర విత్తనాలు సబ్సిడీపై చిలుకూరు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.కందుల విత్తనాల పూర్తి ధర 4 కేజీలకు ?520 కాగా, ప్రభుత్వం కేజీకి 120 సబ్సిడీ అందిస్తోంది. దీంతో సబ్సిడీ పోను రైతు 4 కేజీల బ్యాగ్‌కు 400 చెల్లించాల్సి ఉంటుంది.అదేవిధంగా పెసర విత్తనాల పూర్తి ధర కేజీకి 544 కాగా, కేజీకి 240 సబ్సిడీ లభిస్తుంది. దీంతో రైతు సబ్సిడీ పోను కేజీకి 304 చెల్లించాలి.విత్తనాలు పొందాలనుకునే రైతులు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకుని చిలుకూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

# రామాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గరుడ స్తంభం పునరుద్ధరణ



**చిలుకూరు, ఆగస్టు21 (ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దెబ్బతిన్న గరుడ స్తంభం స్థానంలో నూతన గరుడ స్తంభాన్ని ప్రతిష్ఠించేందుకు గ్రామ పెద్దలు,దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం సమావేశమై నిర్ణయించారుఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయంలో దెబ్బతిన్న గరుడ స్తంభాన్ని తొలగించి,నూతన గరుడ స్తంభాన్ని ప్రతిష్టించి పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.నూతన గరుడ స్తంభం ప్రతిష్టాపనకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని మాజీ సర్పంచ్ తిపిరిశెట్టి కృష్ణ హామీ ఇచ్చారు.తన కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నిగడాల వీరయ్య, కమిటీ సభ్యులు వేమూరి వెంకటేశ్వర్లు, సాదే నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్,వార్డు సభ్యులు గన్నా. కోటేష్ వర్మ, వేమూరి కృష్ణయ్య,పాయిలి వెంకటనారాయణతో పాటు గ్రామ పెద్దలు తిపిరిశెట్టి కృష్ణయ్య, శ్రీనివాస్ రావు, వేమూరి బ్రహ్మయ్య,తిపిరిశెట్టి వెంకన్న,రాయబారపు వెంకటేశ్వర్లు, పాయిలి కోటేశ్వరరావు, ధనమూర్తి, వేమూరి వెంకటయ్య,కోటేశ్వరరావు, నరసింహారావు, నరేందర్, తిప్పిరిశెట్టి లక్ష్మీనారాయణ, వేమూరి జానకి, గోపతి శ్రీను, అమరగాని నరసింహారావు, బడేటి వెంకన్న, గన్నా వెంకటేశ్వర్లు, పాయిలి వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, రామ్మూర్తి తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదవులు పెళ్లాలాయి.. పెత్తనాలు మొగుళ్ళవి...?

- యాదాద్రి జిల్లాలో మహిళా సాధికారతకు తూట్లు..!
- మున్సిపల్ చైర్మన్- సర్పంచ్-ఉప సర్పంచ్-వార్డు నెంబర్ వరకు ఇదే తంతు.
- రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎంపీపీల ఎన్నికల తర్వాత పరిస్థితి ఏంటి.
- ప్రజా ప్రతిని ధులు అయిన భార్యలు కూర్చునే కుర్చీలలో భర్తలు కూర్చోవడం ఏంటి.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992కు తూట్లు.
- భారత రాజ్యాంగంలోని 243 డి ఆధికారణం.
- జిల్లా కలెక్టర్ స్పందించి భర్తల పెత్తనాలపై విచారణ చేపట్టాలి..?
- విచారణ చేపట్టి సస్పెన్షన్ వేటు వేయాలి.
- అసలైన ప్రజాప్రతినిధులే విధులకు రావాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని మండలాల్లో 'సర్పంచ్ భర్తల' ఇంకా ఆటలు సాగవు..!








**ఆగస్టు 21 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ఆలేరు నియోజక వర్గంలోని 423 గ్రామాలలో మహిళలు ప్రజాస్వామ్యబద్ధంగా సర్పంచ్‌లుగా ఎన్నికై పదవులు చేపట్టినప్పటికీ, కొన్ని గ్రామ పంచాయతీ ల్లో వారి స్థానంలో భర్తలు లేదా ఇతర కుటుంబ సభ్యులు అధికారిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే అంశం చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ ఓట్లతో ఎన్నుకున్న ప్రజాప్రతినిధి స్వయంగా గ్రామ పంచాయతీ పరిపాలనలో పాల్గొని ప్రజా సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా, ఎన్నిక కాని వ్యక్తులు సర్పంచ్ తరఫున అధికారులతో వ్యవహరించడం , సమావేశాలకు హాజ రవడం లేదా అధికారిక నిర్ణయాల పై ప్రభావం చూపడం జరిగితే అది స్థానిక స్వపరిపాలన వ్యవస్థ ఉద్దేశానికే విరుద్ధంగా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి.మహిళలకు స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు 73వ రాజ్యాంగ సవరణ చట్టం కీలకమైన మార్పులు తీసుకొచ్చింది. భారత రాజ్యాంగంలోని 243డీ అధికరణం ప్రకారం పంచాయతీల్లో మహిళ లకు రిజర్వేషన్లు కల్పించ బడ్డాయి. ఈ రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం మహిళ లను కేవలం పదవుల్లో కూర్చోబెట్టడం కాదు; వారిని స్థానిక పరిపాలన లో నిర్ణయాధికారులుగా తీర్చిదిద్దడమే. ఎన్నికైన మహిళా ప్రతినిధి స్థానం లో ఆమె భర్త లేదా ఇతర వ్యక్తి అధికారిక బాధ్యత లు నిర్వహించేందుకు రాజ్యాంగం ప్రత్యేకంగా అధికారం కల్పించలేదు.

అందువల్ల మహిళా సర్పంచ్‌ల పదవిని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు కనిపించే పరిస్థితులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లు స్వయంగా గ్రామ పంచాయతీ కార్యాలయాలకు హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి , అధికారులతో చర్చించి , గ్రామాభివృద్ధికి సంబంధించిన నిర్ణయాల్లో ప్రత్యక్షంగా పాల్గొనాలి. మహిళా రిజర్వేషన్ వెనుక ఉన్న రాజ్యాంగ లక్ష్యాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఎన్నికైన మహిళా ప్రతినిధులను కేవలం నామ మాత్రంగా ఉంచి , వారి స్థానంలో ఇతరులు పరిపాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం పరి శీలన చేపట్టాలని కోరుతున్నారు. కేవలం సర్పంచ్ భర్త కావడం వల్ల ఎవరికీ సర్పంచ్ అధికారాలు సంక్రమించ వని , అధికారిక బాధ్యత లు ఎన్నికైన ప్రజాప్రతినిధి కే ఉంటాయని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992)...**

స్థానిక స్వపరిపాలన వ్యవస్థలో ప్రజల భాగ స్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు మహిళలకు రాజకీయ ప్రాతి నిధ్యం కల్పించేందుకు 73వ రాజ్యాంగ సవరణ చట్టం కీలకమైన పునాది వేసింది. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళలు ప్రజా జీవితంలోకి వచ్చి నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని ఈ రాజ్యాంగబద్ధ వ్యవస్థ కల్పించింది. ఆ అవకాశాన్ని కుటుంబ సభ్యుల అనధికారిక జోక్యంతో పరిమితం చేయడం మహిళా సాధికారత లక్ష్యానికి విరుద్ధంగా మారుతుందని అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి.

**భారత రాజ్యాంగంలోని 243డీ అధికరణం...**

గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో 243డీ అధికరణం కీలకమైనది. మహిళా ప్రజాప్రతినిధుల కు లభించిన ఈ రాజకీయ ప్రాతినిధ్యం వారి స్వతంత్ర ప్రజా పాత్రను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఉంది. ఎన్నికైన సర్పంచ్ స్థానంలో ఎన్నిక కాని వ్యక్తి అధికారికంగా వ్యవహరించే పరిస్థితులు ఉంటే వాటిపై సంబంధిత చట్టాలు , నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

**కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలి...**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా సర్పంచ్‌ల స్థానంలో వారి భర్తలు లేదా ఇతర అనధికార వ్యక్తులు అధికారిక వ్యవహారాల్లో జోక్యం చేసు కుంటున్నారనే ఫిర్యాదు లు లేదా సమాచారం ఉంటే జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించాలని రాజకీయ విశ్లేషకులు కోరారు. గ్రామ పంచాయతీల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే విధులు నిర్వహిస్తున్నారా..లేదా అనే అంశం పై అవసర మైన స్థాయిలో పరిశీలన జరగాలని డిమాండ్ చేస్తున్నారు.

**విచారణ అనంతరం సస్పెన్షన్ వేటు వేయాలి...**

చట్టపరమైన నిబంధన లకు విరుద్ధంగా ఎన్నిక కాని వ్యక్తులు సర్పంచ్ అధికారాలను వినియో గిస్తున్నట్లు అధికారిక విచారణలో తేలితే , సంబంధిత నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే నిబంధనల ప్రకారం బాధ్యత వహించాల్సిన సర్పంచ్‌ల పై సస్పెన్షన్ వంటి చర్యల ను కూడా పరిశీలించాలని కోరాడం జరుగుతుంది.

**అసలైన ప్రజాప్రతినిధులే విధులకు రావాలి...**

ప్రజలు ప్రత్యక్షంగా ఎన్ను కున్న సర్పంచ్‌లే గ్రామ పంచాయతీ పరిపాలనలో ముందుండాలని , ప్రజల సమస్యలను స్వయంగా విని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పలువురు స్పష్టం చేశారు. మహిళా సర్పంచ్ పదవి కేవలం పేరుకే పరిమితం కాకుండా , ఆ పదవికి సంబంధించిన రాజ్యాంగ బద్ధమైన అధికారాలు , బాధ్యతలు ఎన్నికైన మహిళా ప్రతినిధి ద్వారానే అమలు కావాలని కోరుతున్నారు.

**రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల పరిస్థితులపై ఆందోళన...**

మున్సిపాలిటీ చైర్మన్ నుండి మొదలుకొని సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డు నెంబర్ల వరకు భార్యల పదవులపై భర్తల పెత్తనాలు కొన సాగుతున్న నేపథ్యంలో ఇప్పుడే ఇలా ఉంటే వచ్చే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో మహిళా సాధికారత భద్రతా ఆ విలువలకు తూట్లు పొడిచే అవకాశం ఉందని ,గ్రామ పంచాయతీ స్థాయిలోనే ఈ తంతు ఇలా జరుగుతే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల తర్వాత పరిస్థితులపై రాజకీయ విశ్లేషకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భర్తల పెత్తనాలపై సమగ్ర విచారణ చేపట్టి సస్పెన్షన్ వేటు వేయాలని పలువురు రాజకీయ విశ్లేషకులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న నూనె మిల్లుపై పంచాయతీ చర్యలు



**నల్లబెల్లి, ఆగస్టు 21 ప్రజావాణి:** గ్రామ పంచాయతీ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న నూనె మిల్లుపై పంచాయతీ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో జక్కుల నగేష్ నిర్వహిస్తున్న నగేష్ నూనె మిల్లును స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి సమక్షంలో పంచాయతీ కార్యదర్శి నూతనకంటి ప్రశాంత్ గురువారం సీజ్ చేశారు.పంచాయతీ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం.. సదరు నూనె మిల్లుకు గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ తీసుకోలేదు.అంతేకాకుండా యంత్రాలకు సరైన సేఫ్టీ గార్డులు లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల రంగాపురం గ్రామానికి చెందిన కందకట్ల కవిత పల్లీలు పట్టించేందుకు మిల్లుకు వెళ్లగా, రక్షణ కవచాలు లేని యంత్రంలో ఆమె కుడిచేయి ఇరుక్కొని తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనపై స్పందించిన పంచాయతీ అధికారులు మిల్లు యజమానికి 24 గంటల గడువుతో షోకాజ్ నోటీసు జారీ చేశారు. అయితే నిర్వాహకుడి నుంచి సమగ్ర వివరణ రాకపోవడంతో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 నిబంధనల మేరకు మిల్లును సీజ్ చేసినట్లు కార్యదర్శి తెలిపారు.గ్రామ పరిధిలో అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహించినా, ప్రజల భద్రతను విస్మరించి ప్రమాదకర పరిస్థితుల్లో పరిశ్రమలు నడిపినా ఉపేక్షించేది లేదని పంచాయతీ కార్యదర్శి నూతనకంటి ప్రశాంత్ హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతి, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె





ములకలపల్లి, ప్రజావాణి న్యూస్, ఆగస్టు 21:అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే - మన బడి అనే నూతన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమలాపురం గ్రామంలోని ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా నూతన బోరువెల్ మరియు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధన, తరగతి గదుల నిర్వహణ మరియు మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులతో కలిసి కూర్చుని వారికి భోజనం వడ్డించారు. మరియు భోజనం చేశారు, పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆరా తీస్తూ విద్యాబుద్ధులు నేర్పించి మార్గదర్శనం చేశారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఓక్లాండ్ వేదికపై ఒగ్గుకథ వైభవం అభినందనీయం...!

- ఓబీసీ ఆధ్వర్యంలో కళాకారులకు ఘనంగా సన్మానం.





//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 21 (ప్రజావాణి)తెలంగాణ జానపద కళకు అంతర్జాతీయ వేదికపై మరోసారి అరుదైన గౌరవం దక్కింది. వేములవాడకు చెందిన ప్రముఖ ఒగ్గుకథ కళాకారుడు స్వర్గీయ మిద్దె రాములు అందించిన కళా వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన మనుమడు మిద్దె వినీత్, ఆయన కుమారుడు మిద్దె పర్శరాములు అమెరికాలోని ఓక్లాండ్ వేదికపై ఒగ్గుకథ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. సిలికాన్ ఆంధ్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళా వైభవాన్ని ప్రవాస భారతీయుల సమక్షంలో చాటిచెప్పారు. ఒగ్గుకథకు అమెరికా వేదికపై లభించిన ఆదరణ తెలంగాణ కళా సంపదకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు అభివర్ణించారు. తరతరాలుగా కొనసాగుతున్న మిద్దె కుటుంబ కళా వారసత్వాన్ని విదేశీ గడ్డపై సైతం కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిద్దె వినీత్, మిద్దె పర్శ రాములు ప్రతిభను అభినందిస్తూ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో కళాకారులను ఘనంగా సన్మానించారు. ఒగ్గుకథ వైభవాన్ని ప్రపంచ స్థాయి కీర్తికి తీసుకెళ్లడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం సంతోష్ బాబు మాట్లాడుతూ వేములవాడకు చెందిన కళాకారులు వేలాది కిలోమీటర్ల దూరంలోని అమెరికా వేదికపై ఒగ్గుకథను ప్రదర్శించడం వేములవాడతో పాటు యావత్ తెలంగాణకు గర్వకారణమన్నారు. స్వర్గీయ మిద్దె రాములు అందించిన కళా వారసత్వాన్ని ఆయన కుటుంబ సభ్యులు సమర్థవంతంగా కొనసాగిస్తూ తెలంగాణ జానపద కళకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం ప్రశంసనీయమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తున్న కళాకారులను ప్రభుత్వం, ప్రజలు ప్రోత్సహించాలని సంతోష్ బాబు కోరారు. ఒగ్గుకథ వంటి ప్రాచీన జానపద కళారూపాలను కాపాడి, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మిద్దె రాములు కుటుంబ వారసులు ప్రదర్శించిన ఒగ్గుకథ అమెరికా వేదికపై మార్మోగడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మైలారం శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బుర్ర శేఖర్ గౌడ్, వివేక్ రెడ్డి, రేగుల రాజ్ కుమార్, నేరెళ్ల సాయి, మల్లారం తిరుపతి, నామాల శేఖర్, నందరగిరి రాహుల్, నేరెళ్ల కిరణ్, ఖమ్మం పృథ్వీరాజ్, అన్నారం శివ, కార్తీక్, హరీష్, శ్రీ రామ్ లతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి....!

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐకేఎంఎస్




ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ఖమ్మం లెనిన్ నగర్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ దేశంలో రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం ఇటీవల 2025-26 సంవత్సరానికి ప్రకటించిన ధరలు సహేతుకంగా లేవని మొక్కజొన్న క్వింటా కి పది రూపాయలు వరికి పది రూపాయలు పెంచడం దారుణం అన్నారు. ప్రకటించిన రేట్లను సవరించి పెరిగిన ధరలకు అనుకూలంగా పంటల గిట్టుబాటు ధరను పెంచకపోతే రైతాంగం బ్రతకడం సాధ్యం కాదని వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా తదితర దేశాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలని ఒప్పందం తిరుదేశాలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్పదేశానికే మేలు చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్రం మహాసభలు మంచిర్యాలలో సెప్టెంబర్ 8,9 తేదీలలో జరుగుతున్నాయని సెప్టెంబర్ 28,29,30 తేదీలలో ఖమ్మంలో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభలలో రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు కూలీల వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున రాబోయే రోజులలో ఉద్యమాలు నిర్వహించాలని చర్చించి సంగం బలోపేతం కోసం కర్తవ్యాలు తీసుకుంటామని ఈ సభలను జయప్రదం చేయవలసిందిగా రైతు కూలీలను వారు కోరారుఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్, ఎం గిరి, ఎస్.కె కాసిం, లింగన్న, మురళి, అప్పారావు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రూపారెడ్డి హత్యపై విద్యాసంస్థల ఆందోళన

- నిందితులను కఠినంగా శిక్షించాలి: విద్యాసంస్థల చైర్మన్
- పెద్దపల్లి కలెక్టర్‌కు వినతి పత్రం.. జిల్లాలో విద్యాసంస్థల బంద్



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 21: నల్లగొండ జిల్లాలో జరిగిన రూపారెడ్డి హత్య ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లాలోని విద్యాసంస్థల ప్రతినిధులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఘటనకు నిరసనగా జిల్లాలోని పాఠశాలలను బంద్ చేసి రూపారెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పిలుపు మేరకు తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు సంతాప సూచకంగా బంద్ పాటించాయని తెలిపారు. విద్యార్థులు గతంలో గురువులను ఆదర్శంగా తీసుకుని విద్యాబుద్ధులు నేర్చుకునేవారని, ప్రస్తుతం సమాజంలో స్వేచ్ఛ పేరుతో బాధ్యతారహిత ధోరణులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ అవసరమేనని, అయితే బాధ్యతతో కూడిన స్వేచ్ఛ ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉంటున్నారు, ఏం చేస్తున్నారు అనే విషయాలను నిరంతరం గమనించాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే పిల్లలను చెడు మార్గాల నుంచి కాపాడవచ్చని అన్నారు. 14 నుంచి 18 ఏళ్ల వయసున్న కొందరు విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలు, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులను మందలించడం, శిక్షించడం వంటి చర్యలు చాలాకాలంగా తగ్గిపోయాయని తెలిపారు. అయితే విద్యార్థులను చిన్నగా మందలించినా దానిని మరో విధంగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడటంతో ఉపాధ్యాయుల పట్ల గౌరవం తగ్గుతున్నదని అన్నారు. మైనర్లుగా ఉన్న పిల్లలు హత్యకు పాల్పడే స్థాయికి పరిస్థితులు చేరడం సమాజంలో మారుతున్న ఆలోచనా విధానంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య అధికంగా ఉందని, వారికి పాఠశాలల్లో తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆసుపత్రులు, వైద్యులపై దాడులు జరిగినప్పుడు వారికి చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నట్లే పాఠశాలలు, ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రూపారెడ్డి హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని విద్యాసంస్థల ప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు.

# గురువులు తల్లిదండ్రులతో సమానం.. విద్యార్థులు హంతకులు కావడం ఆందోళనకరం

- ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య అత్యంత విషాదకరం
- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి బిమంద శ్రీకాంత్



ప్రజావాణి ఆగస్టు 21నడికూడా మండల అధికార ప్రతినిధి కాకతీయ యూనివర్సిటీ, ఆగస్టు 21: గురువులను తల్లిదండ్రులతో సమానంగా భావించే భారతీయ సమాజంలో విద్యార్థులే హత్యలకు పాల్పడే పరిస్థితులు నెలకొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటన అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, మానవీయ విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించాల్సిన అవసరం ఉందని మంద శ్రీకాంత్ అన్నారు. విద్యార్థి దశ అనేది భవిష్యత్ సమాజ నిర్మాణానికి పునాది వంటిదని, అలాంటి వయసులో హింసాత్మక ఆలోచనలు పెరగడం సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. విద్యార్థులను కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం చేయకుండా నైతిక విలువలు, సామాజిక చైతన్యం, బాధ్యతాయుత ప్రవర్తనపై విద్యాసంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

గురువులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు మంచి భవిష్యత్‌కు మార్గనిర్దేశం చేస్తారని, వారిపట్ల గౌరవభావం పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపైనా ఉందన్నారు. అదే సమయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా వారి సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అర్థం చేసుకుని పరిష్కరించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం

విద్యార్థుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారి హక్కుల కోసం పోరాడుతున్న సంస్థగా ఎస్ఎఫ్ఐ పనిచేస్తోందని మంద శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా వసతులు, భద్రమైన విద్యా వాతావరణం అందించడంతో పాటు విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఎస్ఎఫ్ఐ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.

విద్యార్థులు సమస్యలను హింసతో కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యంతో పాటు ఇతరుల పట్ల గౌరవం, సహనం, మానవత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. రూపారెడ్డి హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# పాలిటెక్నిక్ విద్య విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- రాజగోపాలపేటలో విద్యార్థుల రాస్తారోకో
- జాతీయ రహదారిపై నిలిచిన వాహనాల రాకపోకలు






ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21: పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శనివారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిద్దిపేట--హనుమకొండ జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి తమ డిమాండ్లకు అనుకూలంగా నినాదాలు చేయడంతో కొంతసేపు రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల విద్యార్థుల విద్యా ప్రగతి, ఉన్నత విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన విద్యా విధానం, సాంకేతిక కోర్సులు, ప్రయోగాత్మక శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా రూపొందిన పాఠ్యప్రణాళిక ఉన్నాయని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యను ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థగానే కొనసాగించాలని, విలీన ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని విద్యార్థులు కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని, విలీన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళన కారణంగా సిద్దిపేట--హనుమకొండ ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు కొంతసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు సంఘీభావం తెలిపారు. రెడ్డి యాదగిరి, తప్పెట పరశురాములు, దాసరి రమేశ్, చింటు గౌడ్, ఎండీ గఫూర్, ఇమ్రాన్, అనిల్ రెడ్డి, అప్పాల శేఖర్, సాయి, బెదురు నర్సింలు, బిక్షపతి, సాయి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆకుల రాజు, నాంపల్లి వెంకటేశ్, చిన్న, సోహెల్, అనిల్, వినయ్, కాటం రాజు, ప్రకాష్, దువ్వల రాజు, చరణ్, శ్రీను, ప్రసాద్, రఘు, కార్తీక్, రాజు, ఇరుగంటి రమేశ్, చెట్టుపల్లి భాను చందర్, సంపంగి శ్రీకాంత్, జి. శ్రవణ్ గౌడ్, మన్నే ఆనంద్, గుండెల్లి నాగరాజు, ఎల్క అనిల్, లక్కీ ప్రభాకర్ తదితరులు పాల్గొని విద్యార్థుల డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న రాజగోపాలపేట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, డిమాండ్లను తెలుసుకున్నారు. అనంతరం ఆందోళనను విరమించాలని సూచించడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు. దీంతో పోలీసులు రహదారిపై నిలిచిపోయిన వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న ప్రతిపాదనపై విద్యార్థుల్లో ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో రాజగోపాలపేటలో జరిగిన రాస్తారోకో ప్రాధాన్యం సంతరించుకుంది. తమ విద్యా భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం విద్యార్థులతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటుందా, లేక విద్యార్థుల ఆందోళన మరింత విస్తరిస్తుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పేద మహిళలకు ఉచిత చీరల పంపిణీ...!

- పేదల సేవే పరమ ధర్మంగా సాయి రూప ట్రస్ట్.
- వేములవాడలో సాయి రూప ట్రస్ట్ సేవా కార్యక్రమం.
- కౌన్సిలర్ మమత అజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 21 (ప్రజావాణి)వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మమత అజయ్ మాట్లాడుతూ, సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ స్థాపించిన కొద్ది కాలంలోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలుస్తోందని అన్నారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని, భవిష్యత్తులోనూ మహిళల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు, సరళ మరియు నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతూ, సమాజంలోని పేదలకు, మహిళలకు అండగా ఉండేందుకే ప్రత్యేకంగా మహిళా విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజ సేవయే తమ ధ్యేయమని, ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఎద్దండి సరళ, దూలం లలిత, పిల్లి రోహిణి, గొంటి సమత, అడిగొప్పుల విద్యాశ్రీ, ట్రస్ట్ ముఖ్య కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, వాసాల హరిప్రసాద్, గొంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బిజి. ప్రభాకర్‌రెడ్డి డిమాండ్
- సిపిఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి బిమంద సంపత్
- సౌత్ మండల పార్టీ సభ్యుల విస్తృత సమావేశం పకిడే రాణి అధ్యక్షతన జరిగింది

**హనుమకొండ, ఆగస్టు 21:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సీపీఎం హనుమకొండ సౌత్ మండల పార్టీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీ సభ్యురాలు పకిడే రాణి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ పెట్టుబడిదారులకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతున్నారని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలు, హక్కులు కల్పించకుండా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారని విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.







రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మిగతా హామీల అమలులో జాప్యం చేస్తోందని అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వరంగల్ నగరంలోని మురికివాడల్లో నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం ఎలాంటి అదనపు ఆర్థిక భారం లేకుండా రెగ్యులరైజేషన్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

మురికివాడల సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అనేక డివిజన్లలో మౌలిక వసతులు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురికివాడల్లో పారిశుద్ధ్య సమస్యలతో పాటు కాలుష్యం, సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. సీపీఎం నిర్వహించిన అధ్యయన యాత్రలో తడి, పొడి చెత్త సేకరణ వాహనాలు కూడా రాని ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు.ప్రభుత్వాలు మారుతున్నా మురికివాడల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదన్నారు. మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. నగరంలోని పేదల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, చెరుపల్లి కుమారస్వామి, పొట్లపల్లి రాజు, జగనాల ఉప్పలయ్య, నకర కంటి సుకర్ణ, యజ్ఞం స్రవంతి, సప్పిడి మనోహర్, రేణిగుంట్ల చందర్, తుపాకుల సుధాకర్, దేవర సంపత్, ఎండి రజియా, నేతకాని భారతి, మరి లక్ష్మి, సముద్రాల అనిల్, చిలుక జంపన్న, వంగాల రవీందర్, కృష్ణవేణి, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లే వైకుంఠం.. ఇల్లాలే వరలక్ష్మి!

- కష్టసుఖాల కామధేనువు 'స్త్రీ'.. శ్రావణ శుక్రవారాన ఇంతిల భక్తి వైభవం.
- కేసముద్రం మండలంలో కనులపండువగా వ్రతాలు.. అర్పణపల్లిలో ఆధ్యాత్మిక శోభ.

**కేసముద్రం, ఆగస్టు 21, ప్రజావాణి.**సృష్టిలో అత్యంత పవిత్రమైన రూపం అమ్మ. ఆ అమ్మ రూపమే ప్రతి ఇంట్లో ఇల్లాలై నిలుస్తుంది. కుటుంబం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, కష్టాలను కడుపులో దాచుకుని, సుఖాలను అందరికీ పంచే కరుణామయి స్త్రీ. ఇల్లు చీకటి పడకుండా చూసే దీపం ఆమె. అలాంటి గృహలక్ష్ములను గౌరవించుకునే పవిత్రమైన రోజు ఈరోజు. శ్రావణ మాసపు రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని కేసముద్రం మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో 'వరలక్ష్మి వ్రతాలు' నిర్వహించారు. తెల్లవారుజామునే లేచి, ఇళ్లను రంగురంగుల ముగ్గులతో, తోరణాలతో అలంకరించి.. ప్రతి ఇల్లూ ఒక దేవాలయాన్ని తలపించేలా చేశారు.

**సౌభాగ్య సిరి.. కష్టసుఖాల సరిజోడి!**

పురుషుడి విజయాల వెనుక, కుటుంబాల ఎదుగుదల వెనుక ఉండేది ఇల్లాలి త్యాగమే. కష్ట సమయాల్లో ధైర్యంగా నిలబడి, సుఖ సంతోషాల వేళ అందరినీ నవ్వించే ఇల్లాలే అసలైన వరలక్ష్మి. ఈ నమ్మకంతోనే మహిళలంతా తమ ఐదవతనం పదికాలాల పాటు చల్లగా ఉండాలని, ఇల్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ లక్ష్మీదేవిని వేడుకున్నారు.మండలంలోని అర్పణపల్లి గ్రామంలో గంధసిరి యాకన్న - లావణ్య దంపతుల నివాసంలో వరలక్ష్మి వ్రత వేడుకలు కనులపండువగా జరిగాయి. బంధుమిత్రులు, తోటి మహిళల సమక్షంలో అమ్మవారి పూజను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవి విగ్రహానికి నూతన పట్టువస్త్రాలు కట్టి, బంగారు ఆభరణాలతో జగన్మాతలా అలంకరించారు. పసుపు, కుంకుమ, సుగంధ పుష్పాలు, తాజా పండ్లతో ప్రత్యేక అర్చనలు







చేశారు.ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో కళ్యాణి, మణెమ్మ, సృజన, అఖిల, నవీన, దివ్య తదితర మహిళలు పాల్గొన్నారు. అంతా కలిసి దీపారాధన చేసి, ఏకకంఠంతో లక్ష్మీ అష్టోత్తరాన్ని పఠించారు. ఇల్లంతా అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. వ్రత కథను శ్రద్ధగా విని, మంగళహారతులు ఇచ్చారు. పూజ అనంతరం విచ్చేసిన ముత్తైదువులకు లావణ్య సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, తాంబూలాలను అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

**అమ్మవారి దీవెనలే మా రక్ష!**

గృహిణి లావణ్య మాట్లాడుతూ.. "కుటుంబ బాధ్యతలను



మోస్తూనే, ప్రతి ఏటా వరలక్ష్మి వ్రతాన్ని ఇంత భక్తితో చేసుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. కష్టసుఖాలలో అమ్మవారి దీవెనలే మా కుటుంబానికి శ్రీరామరక్ష. ఇల్లు సుభిక్షంగా ఉండటమే ఇల్లాలికి ఆనందం" అని భావోద్వేగంగా చెప్పారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఇల్లాలి భక్తికి, ఆ తల్లి కరుణకు అద్దం పట్టిన ఈ వేడుక అర్పణ పల్లి గ్రామంలో ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించింది.

# జీవో 97 రద్దు కోరి వేములవాడ పాలిటెక్నిక్ వద్ద బీఆర్‌ఎస్‌వీ ధర్నా....!

- పోలీసుల అరెస్ట్‌తో ఉద్రిక్తత.. శుక్రవారం కళాశాల బంద్‌కు పిలుపు.
- క్యాంపస్‌లోకి అనుమతించలేదని రోడ్డుపై బైఠాయింపు.
- బీఆర్ఎస్ నాయకుల జోక్యంతో పోలీస్ స్టేషన్‌లో చర్చలు.

**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 21 (ప్రజావాణి)**జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేములవాడలోని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద బీఆర్‌ఎస్‌వీ నాయకులు గురువారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.కళాశాల ప్రాంగణంలోకి వెళ్లి విద్యార్థుల సమస్యలపై చర్చించేందుకు యత్నించిన బీఆర్‌ఎస్‌వీ నాయకులను ప్రిన్సిపాల్, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన నాయకులు కళాశాల ప్రధాన ద్వారం ఎదుట రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు.





విద్యార్థుల ప్రయోజనాల కోసం పోరాడుతున్న తమను అడ్డుకోవడాన్ని ఖండిస్తూ ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వేములవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనను నిరసిస్తూ శుక్రవారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలను బంద్ చేయాలని బీఆర్‌ఎస్‌వీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా నిరసనలను అణచివేయడం సరికాదని వారు ఆరోపించారు.అరెస్టైన నాయకులను వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో పరామర్శించారు. వారి వెంటనే విడుదల చేయాలని పోలీసు అధికారులతో చర్చలు జరిపారు.ఈ నిరసనలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్, పోతు అనిల్, మల్లారపు ఆరుణ్, గుండెల్లి కళ్యాణ్, జాలపల్లి మనోజ్, కావేరి వినోద్, సయ్యద్ జుబేర్, సందీప్, సాయిభరత్, మట్టె శ్రీనివాస్, భల్యాల ప్రవీణ్, నవీన్, శశి, సికిందర్, సాయి తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో కళాశాల వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

## జీవ ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:**మంథని మండలం సూర్యాపల్లి రైతు వేదికలో జీవ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత పద్ధతులను పాటించాలని సూచించారు.పి ఎస్ బి, ట్రైకోడెర్మా, వేపనూనె, అజోల్లా వంటి జీవ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు, ప్రయోజనాలను వివరించారు. జీవ ఎరువులతో నేల ఆరోగ్యం మెరుగుపడి, సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి డా. నవ్య తెలిపారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తూ అవసరమైన మేరకే రసాయనాలను వినియోగించాలని సూచించారు.స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయం చేపట్టాలని రైతులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో లక్కేపూర్ సర్పంచ్, ఎ ఇ ఒ లు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో ఘనంగా వరలక్ష్మీ పూజ...

- విప్ ఐలయ్య ఆశీస్సులు తీసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత.



**ఆగస్టు 21 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** శ్రావణమాసం తొలి శుక్రవారం రోజువరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని తన అధికారిక నివాసంలో వరలక్ష్మీ అమ్మవారిని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మ వారికి శాస్త్రోక్తంగా పూజలు , అభిషేకాలు నిర్వహించి , రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రజలందరికీ బీర్ల అయిలయ్య ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పూజ అనంతరం తన భర్త అయిన బీర్ల ఐలయ్య ఆశీస్సులు తీసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సిరి సంపదలు , ఆనందం , శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# చట్టాలు అవగాహన సమావేశం లో పాల్గొన్న నాల్సా కార్యదర్శి పి రమాదేవి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంఘం సహకారంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. దేవి మానస మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలు, నాల్సా పథకాల గురించి వివరించారు. వృద్ధులకు గౌరవ ప్రదమైన జీవితం, న్యాయం అందుబాటులో ఉండటం, భరణం, వేధింపులు లేని జీవితం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం, ఉచిత న్యాయ సహాయం, హెల్ప్ లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వయోవృద్ధుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.






# అంకిరెడ్డిపల్లిలో మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ

- ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మాణానికి శ్రీకారం



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 21** గ్రామీణ ప్రాంత మహిళల సంక్షేమం, సాధికారతే లక్ష్యంగా అంకిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా భవనానికి శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న ఈ భవన నిర్మాణ పనులను గ్రామ మహిళల సమక్షంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, స్థానిక సర్పంచ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...?మహిళా సాధికారతకు వేదిక గ్రామంలో మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి,అవగాహన సదస్సులకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు ఈ భవనం కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.?మౌలిక సదుపాయాల కల్పన ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో గ్రామంలో ప్రజా ప్రయోజనకరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని, భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ రమేష్ వార్డ్ మెంబర్లు చింతల రవి, సింగిరెడ్డి అనసూర్య, గ్రామ ప్రజలు సింగిరెడ్డి మాధవరెడ్డి పోచంపల్లి పోచయ్య మహంకాళి అంజి తదితరులు ,గ్రామ మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సర్--2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సర్--2026పై ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు.సర్ ప్రక్రియపై ప్రతి అధికారి, సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్‌పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు, తండ్రి--కొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాత--మనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు.ప్రతి అర్హత గల ఓటరు ఓటును పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేరు మార్పు సంబంధిత అనామలీస్‌కు శనివారం నుంచే నోటీసుల తయారీ ప్రారంభించాలని, సోమవారం నుంచి ఇతర ఓటర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్‌ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్‌ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్ ప్రారంభం

- బి ఆర్ ఎస్ మేడ్చెల్ పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్లాపూర్‌లో మై ఫ్లవర్ కేఫ్ రూఫ్‌టాప్ గార్డెన్ను ఘనంగా ప్రారంభించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ఉప్పల్ నియోజకవర్గం,మల్లాపూర్ లోని నోమా థియేటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మై ఫ్లవర్ కేఫ్ రూఫ్‌టాప్ గార్డెన్ ప్రారంభోత్సవ కార్యక్రమం శు క్రవారం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి జి ఎచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరై కేఫ్‌ను ప్రారంభించారు అనంతరం మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు ఇటువంటి ఆధునిక ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన కేఫ్‌ను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన సేవలు అందించాలని కోరుతూ, కేఫ్ నిర్వాహకులు ఎం. వేణు నాథ్ ఎం. శ్రీవాణిలకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కేఫ్ నిర్వాహకులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు

# రూ 13వేల లంచం తీసుకుంటూ పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి చిక్కిన ఘటన



**ప్రజావాణి ఆగస్టు 21** జనారం మండలంలోని లింగయ్య పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు గ్రామంలోని ఓ ఇంటికి అనుమతి పర్మిషన్ ఇచ్చేందుకు కార్యదర్శి వరలక్ష్మి లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం ఈ మేరకు శు క్రవారం పంచాయతీ కార్యాలయంలో 13 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి ఆమెను పట్టుకున్నట్లు తెలిసింది ఈ ఘటన ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు మండలంలోని పంచాయతీ కార్యదర్శి ఏసీబీ చిక్కిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న బత్తుల రాజు



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 21.**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లిలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో కమాన్‌పూర్‌కు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ బత్తుల రాజు పాల్గొని, రెడ్ క్రాస్ సంస్థకు తన 30వ సారి రక్తదానం చేశారు.ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడాలనే సంకల్పంతో క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్న రాజును ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు,తోటి ఫోటోగ్రాఫర్లు ఘనంగా అభినందించారు.సమాజ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన సేవలను పలువురు కొనియాడారు.ప్రముఖులు, తోటి ఫోటోగ్రాఫర్లు ఘనంగా అభినందించారు.సమాజ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన సేవలను పలువురు కొనియాడారు.

# ‘22-ఏ’ అంటే బీఆర్ఎస్‌కు భయం ఎందుకు?

- అక్రమ భూములు తిరిగి ప్రభుత్వం, దళితుల చేతుల్లోకి వెళ్తుంటే ఆందోళన ఎందుకు?
- దేవులపల్లి యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21:** ‘22-ఏ’ అంటే బీఆర్ఎస్ నాయకులు ఎందుకంత భయపడుతున్నారని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ప్రశ్నించారు. అక్రమంగా ఆక్రమించుకున్న ప్రభుత్వ, దళితుల భూములు తిరిగి ప్రభుత్వం, అర్హులైన దళితుల చేతుల్లోకి వెళ్తుండటాన్ని చూసి మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన విమర్శించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ నాయకులపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు, దళితుల భూములు పెద్దఎత్తున ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. ప్రస్తుతం వాటిని ప్రభుత్వం గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు చేపడుతోందని అన్నారు. హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలు ఎందుకు ఆందోళన చెందుతున్నారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ పేరుతో భూముల వ్యవహారాల్లో గతంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఫామ్ హౌస్‌లలో కూర్చొని భూములన్నింటినీ అనుకూలమైన వారికి పంచుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో దళితులకు కేటాయించిన భూములను వారి పేర్ల నుంచి మార్చి ఇతరుల పేర్లపైకి తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకుంటే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.అక్రమంగా సంపాదించిన ఆస్తులు, భూములు ఎప్పటికీ నిలవవని యాదగిరి అన్నారు. ప్రభుత్వం వాటిని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు. భూముల విషయంలో ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న విమర్శలను తప్పుబట్టారు.
ఇకనైనా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని బీ ఆర్ ఎస్ నాయకులు పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని యాదగిరి సూచించారు. లేకపోతే అక్రమాలకు పాల్పడిన వారిని ప్రజలే ప్రశ్నిస్తారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న భూసంస్కరణ చర్యలకు ప్రజలు, బాధిత దళిత కుటుంబాలు అండగా నిలవాలని ఆయన కోరారు.

# పాలమాకుల వెంకటేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 21:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కలశస్థాపన, వరలక్ష్మీదేవి ఆరాధన, మంత్రోచ్చారణల మధ్య సామూహిక వ్రతాలను నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హాజరై పూజా సామగ్రితో ప్రత్యేకంగా అలంకరించిన వరలక్ష్మీదేవి ప్రతిమల ఎదుట వ్రతాన్ని ఆచరించారు. కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు.శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళలు భక్తిగీతాలు,



మంగళహారతులతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

**గీత మందిర దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ**

ఈ సందర్భంగా గీత మందిర దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు అన్నప్రసాదాన్ని అందించారు.అన్నదానం మహాదానమనే భావనతో భక్తులకు భోజన సదుపాయం కల్పించడం పట్ల పలువురు భక్తులు నిర్వాహకులను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమంతో పాటు సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా భక్తిలో సేవాభావాన్ని చాటారని పేర్కొన్నారు.
సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడం వల్ల మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు పరస్పర ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆలయంలో మరిన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలతో పాలమాకుల వెంకటేశ్వర ఆలయం భక్తి, ఆధ్యాత్మికత, సేవాభావానికి వేదికగా నిలిచింది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గీత మందిర దాతృత్వ సంస్థ ప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత భూ సమస్యను ప్రజాప్రభుత్వం పరిష్కారిస్తుంది...

- ప్రభుత్వ విప్ బీర్ల ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**ఆగస్టు 21 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేరిన భూముల సమస్యపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల సమస్యపై సుమారు నాలుగు నెలల క్రితం తాను అసెంబ్లీలో ప్రస్తావించానని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ సమస్యను పరిష్క రించాలని సంబంధిత శాఖ మంత్రులు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించి , బాధితులకు న్యాయం చేస్తామని , సమస్యను పరిష్క రిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం , తప్పిదాల కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లిన పరిస్థితి ఏర్పడిందని బీర్ల ఐలయ్య అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు సంబంధిత



భూములను 22ఏ పరిధిలో ఉన్నట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయా లకు సమాచారం పంపడం వల్ల , ఆయా భూములు నిషేధిత భూములుగా నమోదైనట్లు వివరించారు. ఏ పేదవాడి భూమిని లాక్కోవడం , ఎవరినీ ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం కాదని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు , ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీలు , బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. పేదలకు భూములు అందించి , వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తున్న నేపథ్యంలో వాటిని ఓర్వలేక ప్రతిపక్షాలు అన వసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలకు వాస్తవాలను వివరించాల్సి న బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత జాబితా నుంచి అర్హులైన భూములను తొలగించి బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని బీర్ల ఐలయ్య తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 39 వేల కుటుంబాలకు సంబంధించిన భూములు ఈ సమస్యలో చిక్కుకు న్నాయని చెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరి శీలిస్తోందని , అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. పేదల భూములకు రక్షణ కల్పిస్తూ , వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పిల్లల ఆలోచనా విధానంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- పాఠశాలల్లోనూ కళాశాలలో విద్యార్థుల మార్కులతో పాటు వారి ప్రవర్తన పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందిబిఉపాధ్యాయులు
- బిఆర్ఎస్ నడికూడా వ ఎండల అధికార ప్రతినిధి బిలింగాల తిరుపతి

**నడి కూడా మండల ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 21** కొండమల్లేపల్లి: నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం.. డబ్బు కోసం ముగ్గురు మైనర్ విద్యార్థులు ముందస్తుగా ప్రణాళిక రూపొందించి, ఐదు రోజులపాటు పరిసరాలను గమనించిన అనంతరం దాడికి పాల్పడినట్లు తేలింది. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో రూపారెడ్డి మృతి చెందగా, నగదు, ఫోన్‌ను నిందితులు తీసుకెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటనను పరిశీలిస్తే కేవలం నేరానికి పాల్పడిన ముగ్గురు బాలల విషయంగానే కాకుండా.. పిల్లల పెంపకం, కుటుంబ వాతావరణం, స్నేహితుల ప్రభావం, నైతిక విలువలు, పాఠశాలల్లో మానసిక పర్యవేక్షణ వంటి అంశాలపై సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.టీనేజ్ వయసులో పిల్లలకు మంచి చెడు తెలిసినప్పటికీ, తక్షణ అవసరాలు, డబ్బుపై ఆకర్షణ, స్నేహితుల



ప్రభావం వంటి అంశాలు వారి నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. చిన్నచిన్న తప్పులను నిర్లక్ష్యం చేయడం, పదేపదే అబద్ధాలు చెప్పడం, దొంగతనాలకు పాల్పడటం, హింసాత్మక ప్రవర్తన, నిబంధనలు ఉల్లంఘించడం, ఇతరుల బాధను పట్టించుకోకపోవడం వంటి లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించి సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉంది.
పిల్లల్లో ప్రవర్తనలో మార్పులు కనిపించినప్పుడు వారిని అవమానించడం లేదా తీవ్రంగా శిక్షించడం కాకుండా.. ప్రేమతో మాట్లాడి కారణాలను తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు, డబ్బును ఎలా ఖర్చు చేస్తున్నారు, వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పులు వస్తున్నాయి అనే విషయాలను తల్లిదండ్రులు బాధ్యతగా గమనించాలి. మత్తు పదార్థాల వినియోగం, తీవ్రమైన కోపం, ప్రతీకార భావనలు వంటి అంశాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా నిపుణుల సహాయం తీసుకోవాలని సూచిస్తున్నారు.పాఠశాలల్లోనూ విద్యార్థుల మార్కులతో పాటు వారి ప్రవర్తనపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. విద్యార్థిలో ఆకస్మికంగా హింసాత్మక ప్రవర్తన, దొంగతనం, వ్యసనాలకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి.ప్రతి పాఠశాలలో విద్యార్థుల మానసిక, ప్రవర్తనా సమస్య లను గుర్తించే సలహా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తు న్నారు.రూపారెడ్డి హత్య ఘటన ఒక కుటుంబానికి తీరని విషాదా న్ని మిగిల్చింది. అదే సమయంలో పిల్లలను కేవలం చదువులో, ద్యోగాల్లో విజయవంతం చేయడమే కాకుండా.. బాధ్యత, సాను భూతి, ఆత్మ నియంత్రణ, నైతిక విలువలు కలిగిన మంచి పౌరులు గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కుటుంబం, పాఠశాల, సమాజంపై ఉందనే విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.పిల్లల్లో కనిపించే చిన్న మార్పులను నిర్లక్ష్యం చేయకుండా.. వారి ప్రవర్తన వెనుక ఉన్న ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని సకాలంలో మార్గనిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

# కార్మికుడు గుండేటి సత్తయ్యకు న్యాయం చేయాలి

- ప్రజా సంఘాల డిమాండ్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:** మంథని పట్టణంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదానికి గురై రెండు కాళ్లు ఫ్రాక్చర్ అయిన కార్మికుడు గుండేటి సత్తయ్యకు మెరుగైన వైద్యం అందించి, నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించిన నాయకులు, ప్రమాదానికి గల కారణాలు, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ప్రమాదం జరిగిన వెంటనే వైద్యుడిని సంప్రదించకుండా కేవలం ఎక్స్‌రే తీయించి నాటు వైద్యం చేయించి ఇంటి వద్ద వదిలేయడం నిర్లక్ష్యమని వారు ఆరోపించారు. ప్రమాదం జరిగి మూడు రోజులు గడిచినా మేస్త్రి, కాంట్రాక్టర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం దారుణమన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించడంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయకపోతే కార్మికులు, కుటుంబ సభ్యులను ఏకం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి, జిల్లా నాయకులు ఉప్పు రమేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.





# అన్నమేరువాగులోకి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వ్యర్థ జలాలు

● కృష్ణాలో కలుస్తున్న విషపు నీరు,ప్రజల ఆందోళన



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 21**(దామరచర్ల) నల్లగొండ జిల్లా మిర్యాల గూడ నియోజకవర్గం దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీఎస్) నుంచి వదులుతున్న వ్యర్థ జలాలతో కృష్ణా నది కలుషితమవుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. 2 నెలల క్రితం ఇదే అంశంపై ప్రజలునిరసనలుతెలపడం, మీడియాలో వాస్తవాలు వెలుగులోకి రావడం, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్లాంట్ ను పరిశీలించడం జరిగింది. అప్పట్లో వైటిపి ఎస్ అధికారులు హామీలు ఇచ్చినా నేడు మళ్లీ అదే సీన్ రిపీట్ అవుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దామరచర్ల మండలం వీర్లపాలెం - తాళ్ల వీరప్పగూడెం గ్రామాల మధ్య నుంచి ప్రవహించే అన్నమేరు వాగులోకి వైటి పిఎస్ ప్లాంట్ వ్యర్థ జలాలనువదులుతున్నారని, ఆ నీరంతా చివరకు కృష్ణా నదిలో కలుస్తోందని గ్రామస్థులుఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీ నుంచి వచ్చేరసాయ న వ్యర్థాలతో వాగు నీరు నల్లగా మారి, దుర్వాసన వస్తోందని చెబుతున్నారు. ఈ నీటిని తాగిన పశువులు అనారోగ్యానికిగురవుతున్నాయని,పంట పొలాల్లోకి వెళితేపంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలు, జంతువులు బలి కావాల్సిందేనా?

మీడియాలో నిజాలు వెల్లడైనా, వై టి పి ఎస్ అధికారుల్లో మార్పు రాలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వచ్చి చూసి వెళ్లడం తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదని అంటున్నారు. కోట్లాది మందికి తాగునీరు, సాగునీరు అందించే కృష్ణా నదిలోకి ఇలా వ్యర్థ జలాలు వదలడం వల్ల భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయనిపర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.ప్లాంట్ యాజమాన్యం వెంటనే వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్ (ఈటీపీ) ను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వీర్లపాలెం,తాళ్లవీరప్పగూడెం గ్రామాలప్రజలుహెచ్చరిస్తున్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందా ళ ఉపేందర్ రెడ్డి





**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఆగస్ట్ 21 శుక్రవారం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మాదాసు ఆదాశీ పగిడికత్తులు సిద్ధు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇటీవల మరణించిన మోర పద్మ చిత్ర పట్టానికి పులువేసి,నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కీ.శే.రాగం సుజాత యాదవ్ గారి దశదినకర్మ మహా కార్యక్రమం ఘనంగా నిర్వహణ -

● నివాళులర్పించిన ప్రముఖులు





**శేరిలింగంపల్లి,ఆగస్ట్21(మన సమగ్ర ప్రజావాణి):-**తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్పర్సన్,ప్రముఖ సామాజిక సేవకురాలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమైన కీ.శే.రాగం సుజాత యాదవ్ గారి (10-10-1974,13-08-2026)దశదినకర్మ కార్యక్రమం నల్లగండ్ల లోని వారి స్వగృహం - విల్లా నెం. 224,వర్టెక్స్ కింగ్స్ పార్క్ విల్లాస్,శేరిలింగంపల్లి నందు అత్యంత భక్తి శ్రద్ధలతో,ఘనంగా నిర్వహించబడింది.ఈ దశదినకర్మ కార్యక్రమానికి పిఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మాజీ ఏంపి,బీసీ వెల్ఫేర్, డెవలప్మెంట్ అడ్వైసర్ వి హన్మంత్ రావు,మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఏంపి గడ్డం రంజిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్,మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి బీజెపి కంటస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్,వర్టెక్స్ వర్మ ,చందానగర్ సీఐ శ్రీధర్,రాష్ట్ర నలుమూలల నుండి పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు,మాజీ మంత్రులు, కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,ప్రజా ప్రతినిధులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు,సామాజిక సంఘాల ప్రతినిధులు,అభిమానులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కీ.శే.రాగం సుజాత యాదవ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం కుటుంబ సభ్యులైన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ,కుమారులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రాగం సుజాత యాదవ్ గారు మహిళా సాధికారత కోసం,పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి లేని లోటు తీరనిదని పలువురు నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం విచ్చేసిన అతిథులు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం స్వీకరించారు.

# చికిత్స కోసం రూ.2.50 లక్షల ఎల్ ఓ సి అందజేత



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:** మంథని నియోజకవర్గం పలిమేల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన చింత రజిత అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం కోరగా, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు.మంత్రిగారి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో రజిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు రజిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియన్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ కౌన్సిలర్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా కొంగంటి రాజకుమార్ నియామకం







**ప్రజావాణి ఆగస్టు 21** భారతదేశంలో మానవ హక్కుల సామాజిక న్యాయ ప్రజలకు న్యాయాపరమైన అవగాహన కల్పించే దిశగా పనిచేస్తున్న ఇండియన్ ఉమెన్ రైట్స్ మరియు ఆర్.జి కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా కొంగంటి రాజకుమార్ నియమితులయ్యారు సమావేశ ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం సేవలు అందించడం సామాజిక న్యాయం కోసం కృషి చేయడంలో కొంగంటి రాజ్ కుమార్ ఇప్పటికే తనదైన గుర్తింపు తెచ్చుకోవడం గతంలో ఆర్ జి ఐ సంస్థలో ప్రజలకు సేవలు అందిస్తూ సామాజిక న్యాయం కోసం పని చేసిన ఆయనకు తాజాగా తెలంగాణ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు ఈ సందర్భంగా కోమటి రాజకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ అఖిలేష్ రెడ్డి తెలంగాణ అధ్యక్షులు బాతుల శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు మన హక్కుల పరిరక్షణ ప్రజల్లో న్యాయపరమైన అవగాహన పెంపొందించడం అట్టడుగు వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒకరికి న్యాయం అందేలా కృషి చేయడం తన లక్ష్యమని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో సంస్థ కార్యకలాపాల ను మరింతృతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా పని చేస్తానని రాజకుమార్ పేర్కొన్నారు గతంలో ఈ విధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశాను ఇకపై కూడా అదే అంకితభావంతో సంస్థ ద్వారా సేవలు అందిస్తారని తెలిపారు కొంగటి రాజకుమార్ సంస్థ వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ అఖిలేష్ రెడ్డి జాతీయ కార్యవర్గం సభ్యుడు తెలంగాణ అధ్యక్షులు బాతుల శంకర్ అభినందనలు తెలిపారు ఆయన నాయకత్వంలో తెలంగాణలో మనం హక్కుల అజయ్ అవగాహన సామాజిక న్యాయం కోసం సంస్థ మరింత విస్తృతంగా పని చేస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు

# పెద్దపల్లి జిల్లా డి పి ఆర్ వో గా బాధ్యతలు స్వీకరించిన

● బి. తిరుమల



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 21:** పెద్దపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిణి (డీపీఆర్వో)గా బి. తిరుమలను నియమిస్తూ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బి. తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పాలనాధికారి శ్రీ హర్షను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరేలా సమర్థవంతమైన ప్రచారం నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

# గిరిజన విద్యార్థి సంఘం దీక్షకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మద్దతు

● స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి -



**ప్రజావాణి మిర్యాలగూడ, నియోజకవర్గం ఆగస్టు 21**మిర్యాలగూడ గిరిజన విద్యార్థి సంఘం, ఎల్ హెచ్ పిఎస్ సంఘాలఆధ్వర్యం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.అన్ని ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని అన్నారు. విద్యార్థి సంఘాలు చేపడుతున్న న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘంనాయకులు,ఎల్ హెచ్ పి ఎస్ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు న్యాయ విజ్ఞాన సదస్సు...

● వృద్ధులకు పలు సూచనలు చేసిన కార్యదర్శి మాధవి లత.




**ఆగస్టు 21 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లోని వయో వృద్ధుల సంక్షేమ ఆశ్రయ భవనం , రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నేడు ప్రపంచ వయో వృద్ధుల సంక్షేమ దినోత్సవాన్ని పురస్క రించుకొని బీబీనగర్ వయో వృద్ధుల సంక్షేమ ఆశ్రయ భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత నిర్వహించారు. కార్య క్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 21న ప్రపంచ వయో వృద్ధుల సంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నట్లు, సమాజానికి వృద్ధులు అందించిన జీవితకాల సేవలను గౌరవించడానికి వారి ఆరోగ్యం , సంక్షే మానికి సంబంధించిన అంశాల పై అవగాహన పెంచడానికి ఈ రోజును కేటాయించినట్లు తెలిపి , వీలునామా , గిఫ్ట్ డీడ్ , భరణం , స్థిర ఆస్తుల పంపకం మొదలగు చట్టాలపై విషదీకరించారు. ఆశ్రమ భవనం అధ్యక్షులు కె. సత్యనారాయణ గౌడ్ , ఉపాధ్యక్షులు ఆగమయ్య గౌడ్ , జనరల్ సెక్రటరి లింగారెడ్డి , కార్యదర్శి ధర్మయ్య , రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు డి. బాలాజి , కె. చంద్రశేఖర్ కార్య క్రమంలో పాల్గొన్న వయో వృద్ధుల నుద్దేశించి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు , రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో వయో వృద్ధులు ఇతరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత వారసులదే




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:** ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి అపర్ణ మల్లాది మాట్లాడారు. వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ బాధ్యత వారి వారసులదేనని తెలిపారు. వృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం రెవెన్యూ డివిజనల్ అధికారి కేసులను విచారించి ఉత్తర్వులు జారీ చేస్తారని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కోర్టులు గరిష్ఠంగా మూడు నెలల జైలు శిక్షతో పాటు రూ.5 వేల వరకు జరిమానా విధించవచ్చన్నారు. సీనియర్ న్యాయవాదులు కే. రఘోత్తం రెడ్డి, సువర్ణ చంద్రశేఖర్ చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ, సింగరేణి కార్మికుల పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కటకం శ్రీనివాస్, సదన్ కుమార్, శశిభూషణ్ కాచె పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు





**ప్రజావాణి,ఇనుగుర్తి/ నెల్లికుదురు:** శ్రావణమాసంలో నిర్వహించే పవిత్రమైన హిందూ పండుగ వరలక్ష్మి వ్రతాలను మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి,నెల్లికుదురు మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. నియమ నిష్ఠలతో సొంత గృహాలలో వరలక్ష్మి దేవి వ్రతాలను కొందరు జరుపుకోగా,దగ్గరలోని ఆలయాలకు వెళ్లి సామూహిక వ్రతాలలో మరికొందరు పాల్గొన్నారు.వరలక్ష్మీ దేవిని పూజిస్తే అష్టలక్ష్మి లైన (ధాన్యం, ధైర్యం, సంతానం, విజయం, విద్యా, ధనం, గజ, సౌభాగ్య లక్ష్మి)లను పూజించినట్లేనని వ్రతాన్ని గొప్పగా ఆచరించారు. సిరుల తల్లి కటాక్షంతో ఇంట్లో సుఖసంతోషాలు,ధనధాన్యాలు సమకూరాలని వేడుకున్నారు.వివాహిత మహిళలు తమ కుటుంబ శ్రేయస్సు కోసము, భర్త ఆయురారోగ్యాలతో వర్ధిల్లి దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని జగజ్జనని కి మొక్కుకున్నారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో..మండల కేంద్రం ఇనుగుర్తి చారిత్రక మహిమాన్విత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు తిరునహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.లక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం,అలంకరణ,సామూహిక లక్ష్మి కుంకుమ అర్చనలు,తీర్థప్రసాదం వినియోగం జరిపించినట్లు వేద పండితులు కృష్ణమాచార్యులు తెలిపారు. వరలక్ష్మి వ్రతంలో స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్ సహధర్మచారిణి మాజీ ఎంపీటీసీ తమ్మడపల్లి రజిని, గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల అతనేత వద్దిరాజు కిషన్ సతీమణి శశిరేఖ,వార్డు సభ్యురాలు గుండ్రపల్లి రమ గ్రామ మహిళలు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# వైఎస్ జగన్‌ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

- హైదరాబాద్ పర్యటనలో ప్రత్యేకంగా సమావేశం
- ఆత్మీయంగా ముచ్చటించిన ఇరువురు నేతలు



**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 21(మన సమగ్ర ప్రజావాణి): -** హైదరాబాద్ పర్యటనలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చిర్రా రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరువురు నేతలు కొద్దిసేపు ఆత్మీయంగా సమావేశమై సరదాగా ముచ్చటించారు. హైదరాబాద్‌లో వైఎస్ జగన్‌ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్ ఆయనతో పలు విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ చిర్రా రవీందర్ యాదవ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల పరిస్థితి,ప్రస్తుత కార్యక్రమాలు తదితర అంశాలపై ఆరా తీశారు.చాలాకాలం తర్వాత కలిసిన ఆత్మీయతతో ఈ సమావేశం సాగినట్లు తెలిసింది.వైఎస్ జగన్‌తో తనకున్న అనుబంధం నేపథ్యంలో చిర్రా రవీందర్ యాదవ్ ఈ భేటీకి ప్రాధాన్యత ఇచ్చారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రత్యేకంగా సమయం కేటాయించి జగన్‌ను కలుసుకోవడం,కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో పాటు,భవిష్యత్ కార్యక్రమాలు,ఇతర అంశాలపై కూడా చర్చించినట్లు సమాచారం.వైఎస్ జగన్‌ను కలిసిన అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.జగన్‌తో జరిగిన ఈ ఆత్మీయ భేటీకి సంబంధించిన అంశాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.

# బీజేపీ కార్యాలయంపై ఘటనను ఖండించిన జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలతరెడ్డి



**గరిడేపల్లి ఆగస్టు 21(ప్రజావాణి)** హుజూర్నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామంలో బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ జెండా దిమ్మను పక్కకు జరిపి, జెండా రాడ్డును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించి, గ్రామంలో కట్టిన పార్టీ జెండాలను తొలగించిన ఘటనను బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలతరెడ్డి తీవ్రంగా ఖండించారు...ఇట్టి ఘటన సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆమె, పార్టీ నాయకులు, కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత ఎస్పైని కలిసి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, సీసీ కెమెరా ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను పరిశీలించి బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు...రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య హక్కులను, రాజకీయ పార్టీల స్వేచ్ఛను హరించే చర్యలను సహించబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలకు భద్రత కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని చల్ల శ్రీలతరెడ్డి అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బిక్షమయ్య, గరిడేపల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు చిత్తలూరు సోమయ్య, జెనెగల శ్రీనివాస్ , కాంపాటి రాజు మండల ప్రధాన కార్యదర్శి 10 వ వార్డు మెంబర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, ఉపాధ్యక్షులు మేకపోతుల వీర ప్రసాదు, ఉపాధ్యక్షులు, కుక్కడపు లక్ష్మయ్య , బంటు అంజి , కోల గోపి, పి దమర్తి అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు...

# మడిపల్లి గ్రామాన్ని పట్టించుకోని పాలకవర్గం

- గ్రామ యువకుడు మూగల ఓదేలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- మడిపల్లి గ్రామ కార్యదర్శిని దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా





**జమ్మికుంట ఆగస్టు 21 (ప్రజావాణి)**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ వాల్ చాంబర్లకు పైకప్పులు ఏర్పాటు చేయకపోవడంతో అవి చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిళ్లు వర్షపు నీటితో నిండిపోయి అపరిశుభ్రంగా మారుతున్నాయని గ్రామ యువకుడు మూగల ఓదేలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారుగ్రామపంచాయతీ సమీపంలోని ప్రధాన కూడలిలోనే ఈ పరిస్థితి నెలకొని ఉందని అక్కడ నిత్యం వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని ఫిర్యాదులో పేర్కొన్నారువాల్ చాంబర్లలో నీరు నిలిచి ఈగలు దోమలు వృద్ధి చెందడంతో పాటు దుర్గంధం వెదజల్లుతోందని తెలిపారుఈ సమస్యను గ్రామ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యవసర సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారుప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మూగల ఓదేలు తన ఫిర్యాదులో డిమాండ్ చేశారు.

# విద్యార్థుల సమస్యపై వెంటనే స్పందించిన పోచారం గారు.. ప్రత్యేక బస్సు సర్వీస్ ప్రారంభం

కొల్లూరు,దామరంచ, రైతునగర్,అన్నారం, చించోలి ,కిష్టాపూర్, బిర్కూర్, తిమ్మాపూర్, బొమ్మందేవ్‌పల్లి చౌరస్తా పరిసర గ్రామాల నుంచి SRNK డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు.

ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిపో మేనేజర్ శ్రీ రవి కుమార్ గారు, SRNK డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గంగాధర్ గారు మరియు బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు ఈ నెల 7వ తేదీన బాన్సువాడ పట్టణం నుంచి తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అభివృద్ధి పనుల నిమిత్తం వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో కిష్టాపూర్, బీర్కూర్ పరిసర గ్రామాలకు చెందిన నా=చీఖ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సమస్యను పోచారం గారి దృష్టికి తీసుకువచ్చారు. సమయానికి కళాశాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలియజేయడంతో, పోచారం గారు వెంటనే స్పందించి బాన్సువాడ డిపో మేనేజర్ శ్రీ రవికుమార్ గారితో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యేక బస్సు సర్వీస్



ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోచారం గారి సూచనల మేరకు బాన్సువాడ నుంచి కొల్లూరు–దామరంచ–రైతునగర్ – అన్నారం – కిష్టాపూర్ -- బిర్కూర్ తిమ్మాపూర్ -- బొమ్మందేవ్‌పల్లి చౌరస్తా మీదుగా SRNK డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఈరోజు బాన్సువాడ బస్టాండులో పోచారం శ్రీనివాసరెడ్డి గారు ప్రారంభించి,



విద్యార్థులతో కలిసి స్వయంగా బస్సులో SRNK డిగ్రీ కళాశాల వరకు ప్రయాణించారు.విద్యార్థులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా ఈ ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఉదయం మరియు సాయంత్రం రెండు వేళల్లో నడిపించాలని బాన్సువాడ డిపో మేనేజర్‌కు పోచారం గారు సూచించారు. తమ సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి, ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయించిన పోచారం శ్రీనివాసరెడ్డి గారికి విద్యార్థినులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మూడు నెలల్లో రైల్వే స్టేషన్ పనులు పూర్తి కాకపోతే ముట్టడి...!

- నున్నా నాగేశ్వరరావు
- రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పై స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సంవత్సరాల తరబడి ఖమ్మం రైల్వే స్టేషన్ పనులు చాలా నత్తనడక సాగుతున్నాయి అని, ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం.పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. రైల్వే స్టేషన్ అంతా బృందం కలియతిరిగి అధ్వానంగా నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి పనులు చాలా నత్తనడక గా ఆధునీకరణ పనులు నడుస్తుంటే ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. మూడు ప్లాట్ ఫాం లపై అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు వుంది ఆరోపించారు. 34 కోట్లతో అభివృద్ధి పనులు అంతా చాలా నెమ్మదిగా నడవటం తో



రోజు వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు అని విమర్శించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు వెంటనే పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. మంచి నీటి సౌకర్యం లేదు అని, ఎస్కలేటర్లు , లిఫ్ట్ పనులు పూర్తి స్థాయిలో కూడా చేయలేదు అని ఆరోపించారు. ఏసి వెయిటింగ్ హాల్ పనులు పెండింగ్ లో వున్నాయి అని విమర్శించారు. రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ముఖ్యమైన ఆఫీస్ కార్యాలయం, టికెట్ కౌంటర్ హాల్, అధికారుల ప్రధానమైన ఆఫీస్ లు ఇలా అన్ని పనులు నత్తనడకన



నడుస్తున్నాయి అని విమర్శించారు. రాబోయే మూడు నెలల్లో రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి కాకపోతే రైల్వే స్టేషన్ ను ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసురావు, మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, నాబూ ఎం ఎ జబ్బార్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనివాసురావు, ఎస్.కె నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్‌లో ఈ నెల 23వ తేదీన డీటీఎఫ్ జిల్లా విద్యా సదస్సు

- గడ్డం లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ
- కరపత్రం ఆవిష్కరించిన డీటీఎఫ్ ప్రతినిధులు

**ప్రజావాణి,సిద్ధిపేట, ఆగస్టు 21:** ఉపాధ్యాయ ఉద్యమంలో మూడు దశాబ్దాలుగా సేవలందించిన డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గడ్డం లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణను పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీన హుస్నాబాద్‌లో సిద్ధిపేట జిల్లా విద్యా సదస్సు, అభినందన సభ నిర్వహించనున్నట్లు డీటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ నాయకుడు ఎస్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ గడ్డం లక్ష్మారెడ్డి సుమారు 30 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా సేవలందించారని తెలిపారు.

డీటీఎఫ్‌లో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఉద్యోగ విరమణ సందర్భంగా డీటీఎఫ్ సిద్ధిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యా సదస్సు, అభినందన సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

**విద్యారంగ సంక్షోభంపై చర్చ**



సదస్సులో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ పాల్గొని 'ప్రస్తుతం తెలంగాణ లో విద్యారంగం--సంక్షోభం--కర్తవ్యాలు' అనే అంశంపై ప్రసంగించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, విద్యా పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణపై సదస్సులో చర్చ జరగుతుందన్నారు. డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కిష్టయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయి కరువు భత్యాలను వెంటనే విడుదల చేయడంతో పాటు వేతన సవరణ సంఘాన్ని ప్రకటించాలని కోరారు.

**బోధనా సంస్కరణలపై అవగాహన**

సదస్సులో డీటీఎఫ్ అకడమిక్ సెల్ కన్వీనర్ డా. బి.రామకృష్ణ 'బోధనా సంస్కరణలు--విద్యా ప్రమాణాలు' అనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మారుతున్న విద్యా పరిస్థితులకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో తీసుకురావాల్సిన మార్పులు, విద్యార్థుల్లో నాణ్యమైన అభ్యసన ఫలితాలను సాధించే విధానాలపై ఆయన ప్రసంగించనున్నారు.

ఈ సదస్సులో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, డీటీఎఫ్ శ్రేణులు, గడ్డం లక్ష్మారెడ్డి అభిమానులు, ఆత్మీయులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు వి.వెంకట రమణారెడ్డి, సుజాత, గడ్డం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుపుల రాములు, జిల్లా బాధ్యులు జె.శ్రీనివాస్, నర్సింహులు, వి.సమ్మయ్య, టి. సత్యం, మల్లేశం, బి. ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముసలితనానికి గౌరవం.. హక్కులకు ఊపిరి:

- చెన్నారావుపేటలో వయోవృద్ధుల జయకేతనం!

**చెన్నారావుపేట, ఆగస్టు 21 ప్రజావాణి** అనుభవాల నిధి, సమాజానికి మార్గదర్శకులైన వయోవృద్ధుల హక్కులను పరిరక్షించడమే నవసమాజ ప్రధాన బాధ్యత అని ఈగ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నారావుపేట వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో శివాలయం నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు నినాదాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాలయ ఆవరణలో ఆయన అధ్యక్షతన ఆత్మీయ సమావేశం కోలాహలంగా జరిగింది.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లకు ఉచిత రైలు, బస్సు ప్రయాణ వసతి కల్పించాలని స్పష్టం చేశారు. కంటికి రెప్పలా కాపాడిన కన్నపేగును గౌరవిస్తూ, వారి శేష జీవితానికి భరోసానిచ్చే పిల్లలే సమాజానికి అసలైన ఆదర్శమని ఉద్ఘాటించారు. అలాగే,



కోనపురం సిమెంట్ రోడ్డుపై వయోవృద్ధుల సౌకర్యార్థం డేకేర్ సెంటర్ మరియు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.?ఈ కార్యక్రమంలో భాగంగా 90 ఏళ్ల వయోధిక ప్రముఖుడు మారెల్లి కొమురయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో




కోశాధికారి కంది నారాయణరెడ్డి, ప్రతినిధులు వరంగంటి మల్లయ్య, కుమారస్వామి, సమ్మిరెడ్డి, గట్ల కృష్ణయ్య, తోట ఆనందం, పత్తి సంజీవరెడ్డి, సిద్ది కుమారస్వామి, దుద్దె కుమారస్వామి, దొర సారయ్య, మోహన్‌రెడ్డి, దొనికెల వీరయ్య, నానుమాస వీరస్వామి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరమణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న మల్లారెడ్డి..!!

- అర్హత లేకున్న ఫ్లాట్ల డబుల్ రిజిస్ట్రేషన్లు.. నకిలీ పత్రాల ఆరోపణలు
- బైలా నిబంధన కు విరుద్దంగా తన కుటుంబ సభ్యులకు పేర్లపై రిజిస్ట్రేషన్లు
- గతంలో ఉ న్నతాధికారులకు ఫిర్యాదు...మళ్ళీ ఫిర్యాదు చేయనున్న భాదితులు
- విలేకరుల సమావేశంలో సత్యనారాయణపురం కాలనీ అసోసియేషన్.....



**మేడిపల్లి ఆగస్టు 21( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పర్వతాపూర్ పరిధిలోని సత్యనారా యణపురం కాలనీలోని శ్రీరమణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పేరును అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడి కోట్లు దండుకున్న మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలని సత్యనారాయణపురం కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోస యేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.శుక్రవారం సత్యనారాయణపురం కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షుడి పేరుతో కె. మల్లారెడ్డి బైలా నిబంధనలకు విరుద్ధంగా సొసైటీకి సంబంధించిన లావాదేవీల్లో కుటుంబ సభ్యుల పేర్లతో ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు చేసి కోట్ల కూడకట్టుకున్నారని ఆరోపణలను అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తారు.అర్హత, సభ్యత్వ నిబంధనలు, ప్లాట్ కేటాయింపులపై జరిపారని తెలిపారు.
సుమారు 100 వరకు అనుమానాస్పద పత్రాలు ఉన్నాయని,ఒకే ప్లాట్ నంబర్,సర్వే నంబర్, హద్దులను ఆధారంగా చేసుకుని వేర్వేరు లావాదేవీలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. సొసైటీ బైలా నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వ్యక్తులను సభ్యులుగా చేర్చి సభ్యత్వ నంబర్లు కేటాయించారనే ఆరోపణలు చేశారు.సొసైటీకి సంబంధం లేని వ్యక్తులు రెక్టిఫికేషన్,క్యాన్సిలేషన్ డీడ్లను నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై గతంలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. ప్రస్తుతం నారాపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైన పలు డాక్యుమెంట్లను పోలీసులకు సమర్పించినట్లు తెలిపారు.ఇప్పటికే ఈ వ్యవహారంపై మల్లారెడ్డి మీద కొన్ని సివిల్, క్రిమినల్ కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.నకిలీ పత్రాలు,మోసం,డబుల్ రిజిస్ట్రేషన్లు,అనధికారిక ప్లాట్ కేటాయింపులపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీయాలని పోలీసులను కోరారు. బాధితుల ప్రయోజనాలను కాపాడేందుకు సంబంధిత రిజిస్ట్రేషన్ రికార్డులు, సొసైటీ బైలా,సభ్యత్వ రిజిస్టర్లు,ప్లాట్ కేటాయింపు పత్రాలను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సత్యనారాయణపురం కాలనీ అధ్యక్షుడు ఏ.జంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి టి.భాస్కర్,కోశాధికారి సోలిపురం ముత్యంరెడ్డి,సహాయ కార్యదర్శి జి రంగారెడ్డి,ముఖ్య సలహాదారులు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్‌కు నీళ్లు ఇవ్వాలి.. రైతులను ఆదుకోవాలి

- నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు ద్రోహం, మోసం చేస్తోంది
- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్
- రైతుల ప్రధాన డిమాండ్లు:
- నాగార్జున సాగర్ నిండేంత వరకు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలి
- నాగార్జున సాగర్ ఎ డమ కాలువ కింద రైతులకు సాగునీరు అందించాలి.
- ఏఎంఆర్‌పీ నీటితో గుడిపల్లి, పీఏ పల్లి మండలాల్లోని చెరువులు, కుంటలను ముందుగా నింపాలి.
- రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలి.
- ప్రజలు, పశువులకు తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.





**దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 21 (ప్రజావాణి):**నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు ద్రోహం, మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. శుక్రవారం పీఏ పల్లి మండలం గణపురం స్టేజ్ సమీపంలోని ఏఎంఆర్‌పీ మెయిన్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ మెయిన్ గేట్ల వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నాగార్జున సాగర్‌కు చుక్క నీరు రాకుండా పోతిరెడ్డిపాడు ద్వారా భారీగా నీటిని తరలిస్తున్నారని విమర్శించారు. సుమారు 25 వేల క్యూసెక్కుల నీటిని పోతిరెడ్డిపాడు నుంచి తరలిస్తున్నప్పుడు నాగార్జున సాగర్‌కు నీరు రాకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ నిండేంత వరకు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కృష్ణా నదికి ఎగువ ప్రాంతాల నుంచి సమృద్ధిగా నీరు వస్తున్నప్పటికీ రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించామని గుర్తుచేశారు. ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రెండు పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు.చెరువులు, కుంటలు ముందుగా నింపాలి
ఏఎంఆర్‌పీ నీటిని ముందుగా గుడిపల్లి, పీఏ పల్లి మండలాల్లోని చెరువులు, కుంటలకు విడుదల చేసి నింపాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో భూగర్భ జలాలు పడిపోతున్నాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు, పశువులకు సైతం తాగునీటి సమస్య ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ పట్టణానికి తాగునీరు అందించడంతో పాటు గుడిపల్లి, పీఏ పల్లి మండలాల్లోని చెరువులు, కుంటలను కూడా తప్పనిసరిగా నింపాలని కోరారు. "చెరువులు, కుంటలు నింపాలి.. స్థానిక రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలి" అని స్పష్టం చేశారు.స్థానిక ఎమ్మెల్యేకు నల్లమట్టిపై ఉన్న ప్రేమ రైతులపై లేదని విమర్శించారు. నల్లగొండకు నీటిని తరలిస్తున్నా స్థానిక రైతుల సాగునీటి అవసరాలపై ఎమ్మెల్యే స్పందించకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికనేని మాధవరావు, తోటకూరి పరమేష్, మద సుధాకర్ గౌడ్, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, నగేష్, రమావత్ కిషన్, అర్వపల్లి నర్సింహ, బొడ్డుపల్లి మహేందర్, దీపావత్ నరేందర్, ఎర్ర యాదగిరి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంకాపూర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పర్యటన

- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పరిశీలన
- అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విజ్ఞప్తి





**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 21(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ శుక్రవారం పర్యటించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి గ్రామంలో కొనసాగుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. పనుల్లో వేగం పెంచడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ఉంచారని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. ఇంకా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మిగులు లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా పూర్తి చేసి, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిధులు అందించి పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై మంత్రి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆలూరు ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ను కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కోలాహలంగా ప్రారంభమైన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026

- క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యం: రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా





**రామగుండం ఆగస్టు 21 ప్రజావాణి :**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 (క్లస్టర్--జ) కాళేశ్వరం జోన్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. క్రీడాకారులు ప్రదర్శించిన కవాతు, క్రీడా పటిమ మైదానంలో పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ పోటీలలో కాళేశ్వరం జోన్ పరిధికి చెందిన రామగుండం పోలీస్ కమిషనరేట్‌తో పాటు కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో ఓపెన్ కేటగిరీతో పాటు 18--30, 40o మరియు 50o వయస్సు కేటగిరీల్లో హోరాహోరీగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచే క్రీడాకారులు వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కాళేశ్వరం జోన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ... "పోలీస్ విధుల్లో ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి. నిరంతర సాధన, టీమ్‌వర్క్, పరస్పర సహకారంతో పాటు మన లోపాలను సరిదిద్దుకున్నప్పుడే విజయాలు వరిస్తాయి. శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ,సమన్వయం, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు.ప్రతీ పోలీస్ అధికారి,సిబ్బంది క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చిన ఆయన, క్రీడల్లో పాల్గొనే సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున అన్ని విధాలా పూర్తి సహకారం, అవసరమైన మద్దతు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, పెద్దన్న,రమేష్, మల్లేశం, ఆర్ఎస్ఐలు వెంకట్, శివతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

- స్పందన అనాథ ఆశ్రమము లో కేక్ కట్ చేసి పండ్లు పంపినీ చేసి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కి జన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు
- బీఆర్ఎస్వీ టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్






**జమ్మికుంట ఆగస్టు 21 (ప్రజావాణి)** బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంటలో బీఆర్ఎస్వీ నాయకులుకార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు స్పందన అనాథ ఆశ్రమము లో కేక్ కట్ చేసి పండ్లు పంపినీ చేసి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.విద్యార్థులయువకుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్నకృషినినాయకులుకొనియాడారు.బీఆర్ఎస్వీని బలోపేతం చేయడంలోయువతను ఐక్యంగా ముందుకు నడిపించడంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారుగెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు యువతకు మరింత సేవచేయాలనిఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో పదవులు అధిరోహించాలని నాయకులు కార్యకర్తలు కోరుకున్నారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్,జవ్వాజి అనిల్,నల్లగాష హరీష్ యాదవ్, నరేంగుల శివ యాదవ్,చింతల కౌశిక్ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక సమర్పించిన

- మాజీ కార్పొరేటర్ దంపతులు
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు...అమ్మవారి ఆశీస్సులు పొందిన కుటుంబ సభ్యులు
- పాల్గొన్న నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు





**బోడుప్పల్,ఆగస్ట్21(మన ప్రజావాణి)**బోడుప్పల్ లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ముక్కు పుడకను సమర్పించారు. సంప్రదాయబద్ధంగా ఆలయానికి చేరుకున్న దంపతులతో పాటు నాయకులు,ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ముక్కు పుడకను సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసా దాలను అందజేశారు.అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించారు.ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న భక్తి,విశ్వాసంతోనే ముక్కుపుడకను సమర్పించినట్లు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మిత పృధ్వీ యాదవ్,రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్,మాజీ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,రాసాల నర్సింగ్ రావు యాదవ్,రాసాల బాల మల్లేష్ యాదవ్,రాసాల శ్రీసైలం యాదవ్,రాసాల సత్యనారాయణ యాదవ్,రాసాల రమేష్ యాదవ్,ఆలయ కమిటి చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి,ఆలయ కమిటి సభ్యులు దేవరకొండ వీరాచారి,సామల జయేందర్ రెడ్డి,జనిగె బంగారు యాదవ్,జనిగె అంజనేయులు యాదవ్,కొండా రాంచందర్ యాదవ్,రాపోలు శంకరయ్య,మన్నె ప్రభాకర్ రెడ్డి,యర్రగుండ్ల సత్యమూర్తి యాదవ్,కొత్త కిరణ్ గౌడ్,శ్రీరాముల జ్ఞానేశ్వర్,పన్నాల జనార్ధన్ రెడ్డి,భక్తులు,స్థానికులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# ఇసన్నపల్లి గ్రామ ప్రజలకు నూతన బస్సు సౌకర్యం..

- బీబీపేట--జేబీఎస్ బస్సు సర్వీసు ఇసన్నపల్లి మీదుగా



**భిక్కనూర్ , ఆగస్టు 21 ( ప్రజావాణి ):**భిక్కనూర్ మండలం ఇసన్నపల్లి గ్రామ ప్రజలకు ఎట్టకేలకు బస్సు సౌకర్యం కలిగింది. బీబీపేట నుంచి జేబీఎస్ వరకు నడిచే బస్సు సర్వీసును ఇస్సన్‌నగర్, కంచర్ల, పెద్దమల్లారెడ్డి, ఇసన్నపల్లి, రామాయంపేట మీదుగా నడిపించేందుకు చర్యలు చేపట్టినట్లు గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు.గ్రామ ప్రజలు ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామ సర్పంచ్ మేకల రాములు, ఉపసర్పంచ్ బొమ్మగారి రాజమణి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి కామారెడ్డి డీఎం ను కలిసి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రజల సమస్యను షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని బస్సు సర్వీసు ఏర్పాటు చేయడానికి సానుకూల స్పందన లభించిందని గ్రామ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ బస్సు రోజుకు రెండుసార్లు---ఉదయం, సాయంత్రం నడిచే అవకాశం ఉందని తెలిపారు.బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తే విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, గ్రామస్తులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గడంతో పాటు సమీప పట్టణాలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. దీంతో ఇసన్నపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల రవాణా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# శివాలయంలోని గరుడ స్థంభంపై పశ్చిమ చాళుక్య రాజు అహవామల్ల దేవ

● జమ్మికుంట ఆబాదిలో పశ్చిమ చాళుక్యుల నాటి శిల్పంద






**జమ్మికుంట ఆగస్టు 21 (ప్రజావాణి)**జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంటలో గల రైతు వేదిక ప్రాంగణంలో ఒక పెద్ద రాయిపై ఈ శిల్పం చెక్కి వుంది. అబాది జమ్మికుంట శివాలయంలోని గరుడ స్థంభంపై పశ్చిమ చాళుక్య రాజు అహవామల్ల దేవ(తైలపదేవ ) పరిపాలనలో స్థానిక పరిపాలకుడు నాగేయ వేయించిన 995 నాటి కన్నడ శాసనం వుంది. తైలపదేవ-××ని ఉత్పల రాజ్యంపై విజయానికి గాను జమ్మికుంట శాసనం వేసారు. అదే సమయంలో రాజు లేదా స్థానిక పరిపాలకుడు నాగేయ యుద్ధం లో విజయానికి గాను ఈ విజయోత్సవ లేదా రాజును ఆహ్వానించే క్రమంలో ఈ శిల్పం చెక్కి ఉంటారుఈ శిల్పంలో ముందు జెండా పట్టుకున్న భటుడు కింద హంస వెనక ఛత్రధారిగుర్రంపై రాజు కత్తిఎత్తిపట్టుకునిభుజంపై విల్లుతోదక్షిణాభిముఖంగా..విజయోత్సవం చెక్కారుపశ్చిమ చాళుక్య పరిపాలన తర్వాత, పొలాస రాజుల కాకతీయ రాజుల కూతుబ్ షాహీఅసఫ్ జాహి నిజాంల పరిపాలనలో జమ్మికుంటను రాజులు లేదా సామంత రాజులు పరిపాలించినట్టు శాసనాలు శిల్పాలు లేదా ఇతర చారిత్రిక ఆధారాలు లేవు కావున ఇది పశ్చిమ చాళుక్యుల నాటి శిల్పంగా భావించవచ్చుజమ్మికుంట చరిత్రకు ఆధారమైన ఈ శిల్పాన్ని కాపాడుకోవలసిన అవసరం వుంది. మునిపాలిటీ పాలకవర్గం మరియు ప్రజలు ఈ శిల్పం శిథిలావస్థకు చేరుకోక ముందే రక్షించాలి

# బోడుప్పల్ బోనాల ఉత్సవాలకు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ప్రత్యేక ఆహ్వానం

● మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన మంద సంజీవరెడ్డి,సామల బుచ్చిరెడ్డి,పలువురు నాయకులు



**మేడిపల్లి ఆగస్టు 21( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్లో 23 ఆగస్టు ఆదివారం శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ బోనాల పండుగ జరుగుతున్న నేపద్యంలో మాజీ జెడ్పిటిసి,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి శుక్రవారం మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బందారం శ్రీధర్ గౌడ్, మైసగళ్ళ శ్రీకాంత్,ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హద్నూర్ పీఎస్, జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాల తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్








**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 21 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ శుక్రవారం హద్నూర్ పోలీస్ స్టేషన్, జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్, కార్యాలయాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను పరిశీలించారు.పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో బీట్, నిఘా పెంచాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు.జహీరాబాద్ సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాపై నిఘా కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సీఐలు హనుమంతు, రవి, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలు

● బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగడి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్





**జమ్మికుంట ఆగస్టు 21 (ప్రజావాణి)** నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగడి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ పదాధికారులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారుఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక సామాజిక సేవలను స్మరించుకుంటూఆయన చూపిన సమానత్వంసామాజిక న్యాయం సోదరభావం మానవతా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగాతీసుకోవాలని పిలుపునిచ్చారుసమాజంలో అంటరానితనం వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సందేశాన్ని చాటిన మహనీయుడు గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు

# వేములవాడ మాజీ చైర్‌పర్సన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ కౌన్సిలర్లు...!

- రాజన్న ఆలయ గుడి పరిధిలో అక్రమ నిర్మాణాలు గత పాలకవర్గం పాపమే.
- గట్టిగా మాట్లాడినం త మాత్రాన అబద్ధం నిజమైపోదు.
- గత మున్సిపల్ పాల కవర్గం అక్రమాలపై మీరు కోరుకున్నట్లే విజిలెన్స్ విచారణ జరిపిద్దాం: అన్నారం శ్రీనివాస్.
- రాజన్న ఆలయ పరిధి లోని అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు!.
- ఆవగింజంత తప్పు చేయలేదు... ఆధారాలతో నిరూపించండి: కాంగ్రెస్ నేతలు.
- దమ్ము, ధైర్యం అంటే ఏంటో వచ్చే ఐదేళ్ల అభివృద్ధిలో చూపిస్తాం: మహిళా కౌన్సిలర్లు.





**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 21 (ప్రజావాణి)**వేములవాడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ పాల్గొని గత మున్సిపల్ పాలకవర్గం వహించిన నిర్లక్ష్యాన్ని, చేపట్టిన అక్రమాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ?సమావేశంలో కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పాలకవర్గంలో తన సతీమణి కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న 2023 సమయంలో రాజన్న ఆలయ గుడి గోపురం నుంచి కిలోమీటర్ పరిధిలో గోపురం కంటే ఎక్కువ ఎత్తులో, అంటే 10 మీటర్లు దాటి ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రధానంగా రెండు షాపింగ్ మాల్స్‌తో పాటు ఒక గ్రాండ్ హోటల్‌పై అప్పట్లోనే అధికారులకు ఫిర్యాదు చేసినా నాటి మున్సిపల్ పాలకవర్గం ఎలాంటి చర్యలూ తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. అక్రమ నిర్మాణదారులతో కుదుర్చుకున్న లోపాయికారీ ఒప్పందాల వల్లే నాటి పాలకవర్గం ఆ నిర్మాణాలను ఆపలేకపోయిందని, ఆధారాలతో సహా నిరూపించినా చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకవర్గం ఏర్పడిన తర్వాత పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఫిర్యాదు చేయగానే వేగంగా స్పందించి, వాటిని పరిశీలించి పర్మిషన్లు రద్దు చేయడం జరిగిందని వివరించారు. ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారో, ఎవరు అక్రమాలకు కొమ్ము కాశారో ఈ చర్యలతోనే ప్రజలకు స్పష్టంగా అర్థమైపోయిందన్నారు .తమ పరిధిలోని 9వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో ఆధారాలతో చూపించినా నాటి పాలకులు పట్టించుకోలేదని, తన వార్డులో ఆవగింజంత తప్పు కూడా జరగలేదని శ్రీనివాస్ తేల్చిచెప్పారు. ఒకవేళ తప్పు జరిగినట్లు భావిస్తే ఆధారాలతో నిరూపించాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలోని అనేక అపార్ట్‌మెంట్లు, వెంచర్ల నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అక్రమ ఒప్పందాలు చేసుకున్నారని, వాటికి సంబంధించిన ప్రతీ ఒక్క ఆధారం తమ వద్ద ఉందన్నారు. ఆ అక్రమాలన్నింటినీ త్వరలోనే ఆధారాలతో సహా ప్రజల ముందు బహిరంగపరుస్తామని హెచ్చరించారు. నిజాలు మాట్లాడుతుంటే ప్రత్యర్థులు ఎందుకు భయపడుతున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు.మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి డిప్రెషన్‌లో ఉండి ప్రస్తుత పాలకవర్గంపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ఎంతమాత్రం సహించేది లేదని కౌన్సిలర్లు హెచ్చరించారు. మాజీ చైర్‌పర్సన్ అనే గౌరవంతో నడుచుకుంటుంటే, దానిని ఆసరాగా తీసుకుని బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదన్నారు. అక్రమాలు చేయడంలోనూ, సెటిల్‌మెంట్లు నిర్వహించడంలోనూ తమకు నాటి పాలకులకు ఉన్నంత అనుభవం లేదని ఎద్దేవా చేశారు. గట్టిగా మాట్లాడినంత మాత్రాన అబద్ధం నిజమైపోదని హితవు పలికారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన ప్రతి అవకతవకలపై వారు కోరుకున్నట్లే కచ్చితంగా విజిలెన్స్ విచారణ జరిపిస్తామని తెలిపారు. నాటి హయాంలో ఏ స్థాయిలో అక్రమాలు జరిగాయో వారి అంతరాత్మకే తెలుసని, వారు చేసిన అవకతవకల పరిణామాల వల్ల ఈరోజు అధికారులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకేమీ కాదనే భ్రమల్లో ఉన్నారని, కానీ ఏ ఒక్కరినీ చివరి వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ మాట్లాడుతూ, మున్సిపల్ పాలకవర్గంపై మాజీ చైర్‌పర్సన్ అయి ఉండి, బాధ్యతాయుతమైన రాజకీయంలో ఉంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. రామతీర్థపు మాధవి మాట్లాడిన దమ్ము, ధైర్యం అనే విషయాలకు తమ వద్ద సమాధానం ఉందన్నారు. ఆమె సవాల్ చేసిన దమ్ము, ధైర్యాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా చూపిస్తామని మహిళా కౌన్సిలర్లు గట్టి కౌంటర్ ఇచ్చారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన ప్రతి అక్రమాన్ని త్వరలోనే ప్రజా క్షేత్రంలో ఉంచుతామని స్పష్టం చేశారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు





**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 21**పట్టణం, మండలంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం అనాధిగా వస్తున్న ఆనవాయితి. శుక్రవారం ఉదయాన్నే ఇంటిల్లిపాది నిద్రలేచి, తలస్నాన మాడి,సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి, పూజా మందిరాలను అలంకరించుకొని,అనంయరం లక్ష్మీదేవి ప్రతిమను నిలుపుకొని, సుంగధ పరిమళ ద్రవ్యాలను ఉంచి, సువాసనలు వెదజల్లే పూలచే అమ్మవారిని అలంకరించుకొని, కలశాన్ని ఏర్పాటుచేసి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి వివిధ రకాలైన మధురమైన పదార్థాలు, పండ్లను నైవేద్యంగా సమర్పించారు. పూజానంతరం చుట్టుపక్కల గల బంధుమిత్రులను, ముత్తైదువుల ను ఆహ్వానించి, వారిచే ఆశీస్సులు తీసుకొని, వాయినాలు అందజేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.వరలక్ష్మీ వ్రతాన్ని పుర్కరించుకుని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో మహిళలు, భక్తులు పాల్గొని, తరించిపోయారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, శుభాలు కలుగుతాయని, దీర్ఘసుమంగళిగా వర్ధిల్లవచ్చునని ముత్తైదువుల విశ్వాసం. దీంతో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి భావంతో ఉదయం ఇంటివద్ద ముగించుకొని, సాయంత్రం మహిళలంతా ఆలయాలకు చేరుకోవడంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి.పట్టణంలోని పలు ప్రముఖ దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణం లోని బురద గూడెం లో గల కామాఖ్య దేవి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు మహిళల ను, భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తూ, వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభి షేకం,విశేష అర్చనలు నిర్వహించి,వివిధ రకాల పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.శ్రావణశుక్రవారం కావడంతో మహిళ లు,భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణా లు నిర్వహించి, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాల కోసం మొక్కులు చెల్లించు కున్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్థానిక కేకే 1 సిఎస్పి సమీపంలోని దుర్గ మాత ఆలయంలో సైతం వరలక్ష్మీ వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు.

# మెనూలో ఒకటి.. పేషెంట్లకు అందేది మరొకటి?

● జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనంపై రోగుల ఆవేదన

● భోజన కాంట్రాక్టర్ పనితీ రుపై అధికారులు తనిఖీ చేయాలని పేషెంట్ల బంధువుల కోరుతున్నారు.






**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 21 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందించాల్సిన భోజనం మెనూ ప్రకారం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జనరల్ డైట్ మెనూ బోర్డులో సూచించిన ఆహారానికి, వాస్తవంగా పేషెంట్లకు అందుతున్న భోజనానికి తేడా ఉందని రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు.పేషెంట్లకు ప్రతిరోజూ దాదాపుగా పాలు, బ్రెడ్ లేదా ఉప్మా, మధ్యాహ్నం అన్నం, పప్పు, చారు, వంకాయ--టమాట కూర, గుడ్డు, అరటిపండు, రాత్రి అన్నం, పప్పు, చారు, క్యాబేజీ--టమాట కూర మాత్రమే అందిస్తున్నారని చెబుతున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డైట్ మెనూ ప్రకారం రోగులకు నాణ్యమైన, వైద్యుల సూచనలకు అనుగుణమైన ఆహారం అందించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా మెనూను అమలు చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు స్పందించి తనిఖీ చేయాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.మెనూ బోర్డులో ఉన్న ఆహారం పూర్తిగా అమలవుతుందా? కాంట్రాక్టర్‌కు నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారా? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# ఆర్థిక భరోసా కలిగించిన యూనియన్ బ్యాంక్



**ఆత్మకూర్: 21, ఆగస్టు (ప్రజావాణి)** ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామంలోని యూనియన్ బ్యాంకు లో ఖాతా కలిగి 436/-రూపాయల ప్రధానమంత్రి జీవన్ భీమా యోజన పథకంలో చేరిన సభ్యులకు సాధారణ మరణం చెందిన సభ్యుల యొక్క కుటుంబానికి ఆర్థికంగా భరోసా కలిగిస్తుందని బ్యాంక్ మేనేజర్ మునివర్మ అన్నారు.నీరుకుల్ల యూనియన్ బ్యాంక్ లో ఖాతా కలిగిన వెన్నపురెడ్డి రాణి ఇటీవల సాధారణంగా మృతి చెందగా వెన్నపురెడ్డి రాణి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు బీమా సౌకర్యం పొందినారు వారికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మునివర్మ చేతుల మీదుగా రెండు లక్షల చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారులు 436 రూపాయలు, 20 రూపాయల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. అది వారి కుటుంబానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ నీలేష్, కృష్ణవేణి, సురేష్ రెడ్డి,కుమార్, స్వామి, బ్యాంకు మిత్ర కోటిలింగాచారి పాల్గొన్నారు.

# పెద్దాపూర్‌లో చోరీ

- ఇంటికి నిప్పు పెట్టిన నిందితుడి అరెస్ట్
- రూ.2.42 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం
- సీఐ సంతోష్





**ఆత్మకూరు : 21,ఆగస్టు (ప్రజావాణి)**ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఇంట్లో చోరీకి పాల్పడి, నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇంటికి నిప్పు పెట్టిన కేసులో నాగనబోయిన శివరాజ్ (22)ను అరెస్ట్ చేసినట్లు ఆత్మకూర్ సీఐ ఆర్ సంతోష్ తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం.ఈ నెల 18న రాత్రి పెద్దాపూర్‌కు చెందిన నాగనబోయిన రవి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన శివరాజ్ తలుపును తొలగించి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు,42 తులాల వెండి ఆభరణాలు, రూ.20 వేల నగదును అపహరించినట్లు తెలిపారు. అనంతరం తనపై అనుమానం రాకుండా,నేరాన్ని మరొకరిపైకి మళ్లించే ఉద్దేశంతో ఇంట్లోని సంచికి నిప్పంటించి ఇంటికి నిప్పు పెట్టినట్లు విచారణలో వెల్లడైందన్నారు.చోరీ చేసిన ఆభరణాలను విక్రయించేందుకు వరంగల్ వైపు వెళ్తున్న సమయంలో ఈ నెల 21న అక్కంపేట సమ్మక్క ఆర్చ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులనుచూసి నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించాడని, అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారని సీఐ తెలిపారు.నిందితుడి వద్ద నుంచి రూ.1.80 లక్షల విలువైన మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ.42 వేల విలువైన 42 తులాల వెండి ఆభరణాలు, రూ.20 వేల నగదు,మొబైల్ ఫోన్, హోండాద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం పరకాల కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి యువజన కాంగ్రెస్ ముందుండాలి




**భిక్కనూర్ , ఆగస్టు 21 ( ప్రజావాణి):**గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యువజన కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకోవాలని భిక్కనూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ అన్నారు.కామారెడ్డిలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడారు. సమావేశానికి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జ్ ఖలీల్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎదుర్కొంటున్న ఉపాధి, విద్య, మౌలిక వసతుల సమస్యలను గుర్తించి, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యువజన కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ముందుండే యువ నాయకులకు రాజకీయంగా తగిన అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. కష్టపడే నాయకుల సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తే యువత మరింత ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ కేవలం పార్టీ కార్యక్రమాల నిర్వహణకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లే బాధ్యతను నిర్వర్తిస్తుందని తెలిపారు.సమావేశంలో కామారెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, ఇతర మండలాల అధ్యక్షులు, భిక్కనూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, తిరుపతి, ప్రదీప్, స్వామి, సుధాకర్, వంశీ, భరత్, రమేష్, అనిల్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా మండలం మేడ్చల్ జిల్లాలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ కమిటీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గౌరవ ప్రవేట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి గారికి నివాళి





**జవహర్ నగర్ ఆగస్టు 21( ప్రజావాణి ప్రతినిధి):,** కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ యొక్క కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కర్నే సురేందర్,మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేట్ టీచర్లకు, ప్రిన్సిపాల్ లకు, లెక్చరర్స్ కు రక్షణ కల్పించాలని వీరిపై ఎవరైనా చేయి చేసుకున్న తిట్టిన చట్టరీత్యా చర్య ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రూపా రెడ్డిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాప్రా మండల ఎంఈఓ అజముద్దీన్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాలకు బానిసలు కాకుండా వారి తల్లిదండ్రులు చూసుకోవాలని వారి కర్తవ్యాన్ని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్ , ఘట్కేసర్ మండల అధ్యక్షులు బి గణేష్ , జిల్లా నాయకులు నాగరాజు , మురళి , భాగ్యలక్ష్మి , రశ్విత , విజ్ఞాన భారతి కాలేజీ ప్రిన్సిపాల్ పరమేశ్వర్ రెడ్డి , లెక్చరర్ జార్జ్ , భాస్కర్, శ్రీనివాస్ . సిపిఎంఎల్ పుల్లారెడ్డి వర్గం ఆల్ ఇండియా సెక్రెటరీ షేక్ సవాలి , సిపిఐ జిల్లా నాయకులు దశరథ్ , బిజెపి నాయకులు జోగారావు, బాబు, పీడబ్ల్యు నాయకులు సావిత్రి, మరియు ప్రైవేటు టీచర్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

# బస్టాండ్ వద్ద టాయిలెట్స్ నిర్మాణానికి స్థల పరిశీలన



**ప్రజావాణి,నెల్లికుదురు:** మండల కేంద్రం నెల్లికుదురు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజల సౌకర్యార్థం టాయిలెట్స్ నిర్మించడానికి స్థలపరిశీలన చేశారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్, స్థానిక సర్పంచి పులి వెంకన్న, ఎంపీడీవో సింగారపు కుమార్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తదితరులు బస్టాండ్ ఏరియాలోని సైడ్ కాలువ పక్కన ల్యాండ్ ను గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుమార్ మాట్లాడుతూ.. బస్టాండ్ ఏరియాలో ఆర్టీసీ సంస్థ గతంలో నిర్మించిన మరుగుదొడ్లు వినియోగించుకునేందుకు వీలుకాకుండా ఉండడంతో బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ప్రజావాణిలో సైతం ఈ మేరకు వినతి పత్రం అందజేశారని పేర్కొన్నారు. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు తక్షణ అవసరమన భావించి స్వచ్ఛభారత్ మిషన్ నిధుల నుంచి స్థానిక గ్రామపంచాయతీ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచి మంచాల వెంకన్న,పంచాయతీ కార్యదర్శి ఏ. దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రహ్మకుమారీస్ రాఖీ వేడుకలు





**భిక్కనూర్, ఆగస్టు 21 ( ప్రజావాణి ):**భిక్కనూర్ మండల కేంద్రంలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జయ బహన్‌జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భిక్కనూరు బ్రహ్మకుమారీస్, ఓం శాంతి సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భిక్కనూరు సర్పంచ్ బల్యాల రేఖకు బ్రహ్మకుమారీస్ సభ్యులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ, నరేష్, కు పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టారు. సోదరభావం, ప్రేమ, ఆత్మీయతకు ప్రతీకగా రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని బ్రహ్మకుమారీస్ సభ్యులు ఆకాంక్షించారు. సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించడమే రాఖీ పండుగ ప్రధాన సందేశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాజలింగం, రాజు, నారాయణ, రాకేష్, చక్రపాణి తదితరులతో పాటు బ్రహ్మకుమారీస్, ఓం శాంతి సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్, కవి మట్టె రవీందర్ కవితకు గుర్తింపు

- 23న లక్షెట్టిపేట్ లో తీరు తీరు పూలు పుస్తకావిష్కరణ






**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 21:**పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కవి మట్టె రవీందర్ రాసిన మరో కవిత పుస్తక ప్రచురణకు ఎంపికైంది. అక్షయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో తీరు తీరు పూలు శీర్షికతో వెలువడుతున్న సంచికలో రవీందర్ రాసిన నిస్సహాయ జీవితం కవిత ప్రచురితమైంది. అందంగా ముస్తాబైన ఈ సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట్ లోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత, చరిత్ర పరిశోధకులు డాక్టర్ తుమ్మల దేవ్ రావు, పుస్తక పరిచయకర్తగా ప్రముఖ రచయిత్రి నీలాదేవి హాజరు కానున్నట్లు అక్షయ సాహితీ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు న్యాతెంకి రవీందర్, వేనంక చక్రవర్తి లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎక్సైజ్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

- పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్షుడిగా శ్రీకాంత్.. జనరల్ సెక్రటరీగా సౌకత్ అలీ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 21:**పెద్దపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డీటీఎఫ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శిరీష ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీగా సౌకత్ అలీ, కోశాధికారిగా విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు.వైస్ ప్రెసిడెంట్‌గా ప్రశాంత్, మహిళా సమైక్య కార్యదర్శిగా తిరుమల, పబ్లిసిటీ సెక్రటరీగా సురేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శిరీష, సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, స్రవంతితో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సిబ్బంది సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా, అందరినీ సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతముయువర్ లక్ష్మి వ్రతంలో 40 మంది మహిళలు ప్రత్యేక పూజలు

- శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేల్ల రాజమౌళి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**జమ్మికుంట ఆగస్టు 21 (ప్రజావాణి )**జమ్మికుంట పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్.సామూహిక వరలక్ష్మి వ్రతము శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో ఎంతో ఘనంగా వరలక్ష్మీ వ్రతం జరిగింది యువర్ లక్ష్మి వ్రతంలో 40 మంది మాటలు పాల్గొని భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతము చేసినారుఈ వ్రతాన్ని ప్రసాద్ శర్మ చేసినారు ఈ వ్రతంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేల్ల రాజమౌళి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్ మామిడి ఐలయ్య బచ్చు శివకుమార్ రావి కంటి నీలకంఠం బుర్ర శివయ్యపాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ పోషకులు ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రామాలయం గుడిలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళ భక్తులు





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా** వనపర్తి లో ప్రసిద్ధిగాంచిన రామాలయం గుడిలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం రోజు అక్కడున్న అమ్మవారిని లక్ష్మీమాత రూపంలో అలంకరించి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి తమ మొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని సకల భక్తుల భక్తుల కెల్లా ఆయురారోగ్యాలతో పాటు సకల సిరి సంపదలు కలిగి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆలయ పూజారులు భక్తులందరినీ ఆశీర్వదించారు

# నూతన మండల కమిటీ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ గూడూరు మండల ఇన్చార్జ్ కొమ్ము నాగరాజు మాదిగ



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 21. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 9న జరగబోయే నూతన మండల కమిటీ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని, ఎమ్మార్పీఎస్ గూడూరు మండల ఇంచార్జ్ కొమ్ము నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహబూబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఉండబడిన అన్ని గ్రామాల నూతన కమిటీలు, మండల కమిటీలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 9న వరంగల్ లో జరగబోయే, నూతన మండల జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన తరాన్ని ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఒక సైన్యంలా తయారు చేస్తూ.. భవిష్యత్తులో కృష్ణ మాదిగ తీసుకునే నిర్ణయాలకు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు అంత సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు గ్రామంలో, ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా బాషికాల విజయ్ కాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా భాషికాల రవీందర్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా దాసరి ప్రశాంత్ మాదిగ, అధికార ప్రతినిధిగా భాషికాల ముఖేష్ మాదిగ, కోశాధికారిగా పాల్వాయి సాయిబాబు మాదిగ, గౌరవ సలహాదారుగా భాషికాల అంబరీష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఎర్రబెల్లి అశోక్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ, పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ

- పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,నాయకులు



**మేడిపల్లి ఆగస్టు 21( మన ప్రజావాణి)** బోడుప్పల సర్కిల్ ఇందిరా నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ,పోచమ్మ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ బొమ్మక కల్యాణ్ కుమార్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,చేంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, నాయకులు జక్క రాములు,పుల్లకండ్ల జంగారెడ్డి,దానగళ్ళ యాదగిరి,విశ్వం గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ వీరభద్రియ (వీరముష్టి) నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం



**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 21**తెలంగాణ వీరభద్రియ (వీరముష్టి) కుల నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘం హైదరాబాద్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆగుల తిరుమలేష్, మల్యాల గోపి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణం స్వీకారం చేశారు. సంఘం జిల్లా చైర్మన్ గా కడారి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులుగా మల్యాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దివిటి గణేష్, జిల్లా కోశాధికారిగా మల్యాల శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శిగా బాణాల రవి లు ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వీరభద్ర కులస్తులు చదువుల్లో రాణించాలని, కులంలో చదువుకునే పిల్లలకు తాము భరోసాగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో, హాస్టళ్లలో పిల్లలకు అడ్మిషన్లు ఇప్పిస్తామని, అదేవిధంగా వ్యక్తిగత రుణాలను ఎలాంటి హామీ లేకుండా బ్యాంకుల నుండి ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు చెవ్వ శ్రీనివాస్, కడెం జంగయ్య, కాటేపల్లి విట్టల్, కాటేపల్లి గండి స్వామి, పొన్నాల శివరాజు, వీరభద్ర కులస్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పసుపు బొట్టు చీరలు గాజులను పంపిణీ చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మచారిణి రెడ్డి శెట్టి నాగరాణి

- తల్లి వర మహాలక్ష్మి దయతో జవహ ర్ నగర్ లోని ప్రజలంతా చల్లగా ఉండాలి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి శెట్టి నాగరాణి





**జవహర్ నగర్, ఆగస్టు 21 ( ప్రజావాణి ప్రతినిధి):**తల్లి వర మహాలక్ష్మిని ఎవరైతే భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారి అందరి కోరికలను తీర్చే కల్పవల్లి అని సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు సహధర్మచారిని అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మాచారిని రెడ్డి శెట్టి నాగరాణి అన్నారు శుక్రవారం కీసర సర్కిల్ జవహర్ నగర్ జిహెచ్ఎంసి జవహర్ నగర్ జవహర్ నగర్ లోని సంతోష్ నగర్ లోనీ అంగన్వాడి స్కూల్ వద్ద శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని 100 మంది గర్భిణీ స్త్రీలకు పసుపు బొట్టు చీరలను గాజులను పంపిణీ చేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మచారిని రెడ్డి శెట్టి నాగమణి లు ఈ సందర్భంగా రెడ్డి శెట్టి నాగరాణి మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం నిర్వహించాలని ఆమె తెలిపారు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరము కూడా పసుపు బొట్టు చీరలను అందజేస్తున్నానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బుడిగే సవిత గౌడ్ మౌనిక రెడ్డి రజిత లేక గౌడ్ వసంత రాణి అంగన్వాడి టీచర్ బాలమణి మౌనిక కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# యువత ఉచిత కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

- యువజన కాంగ్రెస్ నేత రాయబారపు కిరణ్



**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 21**పట్టణ నిరుద్యోగ యువత ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్లో అందిస్తున్న ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోని, ఉద్యోగాలు సాధించాలని పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ తెలిపారుకార్మిక, గనుల శాఖ మంత్రి,చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక ఇన్స్టిట్యూట్ లను సందర్శించి, ఉచిత కోచింగ్ వివరాలను యువతకు వివరించారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, ఈ కోచింగ్ ద్వారా భవిష్యత్తులో జరగబోయే ఎస్ఐ,కానిస్టేబుల్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం కావచ్చునని తెలిపారు. అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో బోధన, ఉచిత స్టడీ మెటీరియల్, మధ్యాహ్న భోజన వసతి సైతం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, అర్హత ధృవీకరణ పత్రాలతో ఆగస్టు 31లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రదీప్, రిత్విక్, సాయికిరణ్, గణేష్, సతీష్, చోటు, కుమార్, సాత్విక్ లు పాల్గొన్నారు.

# సినారె కళా మందిరం సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి...!

- కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం.
- వేములవాడ పట్టణంలోని కళా మందిరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.





**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 21 (ప్రజావాణి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి సాంస్కృతిక ప్రతీకగా నిలిచిన సినారె కళా మందిరాన్ని ఆధునిక సదుపాయాలతో తీర్చిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ వేములవాడలో పర్యటించి, పట్టణంలోని సినారె కళా మందిరం భవనం, ఆవరణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనం ప్రస్తుత స్థితి, సీటింగ్, లైటింగ్, సౌండ్ సిస్టం, వేదిక, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"సినారె కళా మందిరం వేములవాడకు గుర్తింపు. ఇక్కడ కవి సమ్మేళనాలు, నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి. ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక వేదికగా మార్చాలి" అని అన్నారు. భవన సుందరీకరణ: బయటి రంగులు, ఫెసాడ్ లైటింగ్, ప్రవేశ ద్వారం అందంగా తీర్చిదిద్దడం

కొత్త సీటింగ్ ఏర్పాటు, ఎయిర్ వెంటిలేషన్, అగ్ని భద్రతా ప్రమాణాలు అధునాతన సౌండ్ సిస్టం, ఎల్ఈడీ లైటింగ్, ప్రొజెక్టర్, గ్రీన్ రూమ్

మౌలిక వసతులు: తాగునీటి సౌకర్యం, పురుషులు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు, దివ్యాంగులకు ర్యాంప్ ఆవరణ అభివృద్ధి పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్, సినారె విగ్రహం చుట్టూ అందంగా తీర్చిదిద్దడంప్రభుత్వ నిధులు, సీఎస్ఆర్ నిధులు, దాతల సహకారంతో పనులు చేపట్టేలా అంచనా వ్యయంతో కూడిన పూర్తి ప్రతిపాదనలను వారం రోజుల్లో సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కే.ఎస్.బీ. కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ, టీపీఓ అన్సార్, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు. కళా మందిరం నిర్వహణ, కార్యక్రమాల షెడ్యూల్, స్థానిక కళాకారులకు అవకాశాలపై కూడా కలెక్టర్ అధికారులతో చర్చించారు. స్థానికులు, సాహితీ ప్రియులు సినారె కళా మందిరం సుందరీకరణ వార్తపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులతో పాటు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ వెంటనే అంచనాలు సిద్ధం చేసి, పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి వైభవంగా ప్రత్యేక పూజలు...!

- రెండో శ్రావణ శుక్రవారం వేడుకల్లో పాల్గొన్న దేవస్థానం ఈవో శ్రీమతి రమాదేవి.



**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 21 (ప్రజావాణి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో వరలక్ష్మి వ్రతం, వరలక్ష్మి శుక్రవారంతో పాటు రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీమతి రమాదేవి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి చతుష్షష్టి ఉపచారములతో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి షోడశోపచార పూజలు, అర్చనలు, ప్రత్యేక సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు "యా దేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః" అనే దుర్గా సప్తశతి శ్లోకాన్ని పఠిస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. వరలక్ష్మి వ్రతం విశిష్టత శ్రావణమాసంలో వచ్చే శుక్రవారం ఆచరించే వరలక్ష్మి వ్రతం హిందూ మహిళలకు అత్యంత పవిత్రమైన వ్రతంగా భావిస్తారు. సకల సంపదలకు అధిష్ఠాన దేవత అయిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఈ రోజున భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు, సౌభాగ్యం, కుటుంబ సుఖశాంతులు, ఆరోగ్యం, సంతానాభివృద్ధి, ధనధాన్య సమృద్ధి కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి. అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.
శ్రావణమాసం విశిష్టత పౌర్ణమి రోజున శ్రవణ నక్షత్రం యుతంగా ఉండే ఈ మాసాన్ని శ్రావణమాసంగా పిలుస్తారు. శ్రవణ నక్షత్రం శ్రీమహావిష్ణువు జన్మనక్షత్రంగా భావిస్తారు. జగత్తుకు స్థితికారకుడైన శ్రీమహావిష్ణువు అనుగ్రహం ఈ మాసంలో విశేషంగా లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అందువల్ల కార్తీక, మాఘమాసాలతో సమానంగా శ్రావణమాసానికీ ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. శ్రీమహావిష్ణువు సహచరిణి అయిన శ్రీ మహాలక్ష్మి దేవిని ఈ మాసంలో పూజించడం వల్ల ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు, కుటుంబాభివృద్ధి, ధనధాన్య సమృద్ధి కలుగుతాయని ఆగమ శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు ఓడి బియ్యం సమర్పించి కుటుంబ సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.
ఛాయానక్త పూజకు విశేష ప్రాధాన్యంశుక్రవారం సూర్యాస్తమయం అనంతరం నిర్వహించే ఛాయానక్త పూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ సమయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని అర్చించిన వారికి దారిద్ర్య నివారణ, ఆర్థికాభివృద్ధి, సంతాన సౌభాగ్యం, ఉత్తర పౌత్రాభివృద్ధి, కుటుంబంలో సుఖశాంతులు చేకూరుతాయని వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ లక్ష్మణరావు,పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాలఅధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ వెల్లడించారు

# వరుస గొలుసు దొంగతనాల కేసులను ఛేదించిన ఏర్పేడు పోలీసులు

- ఇద్దరు నిందితుల అరెస్ట్ -- 75 గ్రాముల బంగారు ఆభరణాలు, కేటీఎం డ్యూక్ 250 బైక్ స్వాధీనం
- రూ.11.25 లక్షల విలువైన చోరీ సొత్తు రికవరీ





**తిరుపతి, ఆగస్టు 21, ప్రజావాణి:** తిరుపతి జిల్లా ఏర్పేడు పోలీసులకు కీలక విజయం లభించింది. మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుసగా గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 75 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు నేరాలకు ఉపయోగించిన కేటీఎం డ్యూక్ 250 మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం విలువ సుమారు రూ. 11.25 లక్షలు. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గొలుసు దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2024, 2025, 2026 సంవత్సరాల్లో నమోదైన ఐదు గొలుసు దొంగతనాల కేసులపై పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి ఛేదించారు. ఈ కేసులకు సంబంధించి ఏర్పేడు మండలం కోబాక ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ఏర్పేడు మండలం మోదుగులపాలెం పరిధిలోని కుమ్మరమిట్ట గ్రామానికి చెందిన యానాది విక్టర్ విజయ్‌రాజ్ (22), యానాది డేవిడ్‌కుమార్ (19)గా గుర్తించారు. వీరి వద్ద నుంచి సుమారు రూ. 9.75 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు రూ. 1.50 లక్షల విలువైన కేటీఎం డ్యూక్ 250 మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల దర్యాప్తులో మొదటి నిందితుడు విక్టర్ విజయ్‌రాజ్ తిరుపతిలోని ఆటోనగర్‌లో ఉన్న రంగనాథ్ ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రికల్ కోర్సు చదివినట్లు, రెండో నిందితుడు డేవిడ్‌కుమార్ అతని బంధువుగా ఉన్నట్లు వెల్లడైంది. ఇద్దరూ మద్యపానం, జల్సాలకు అలవాటు పడి, వాటికి అవసరమైన డబ్బు కోసం మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసుల దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్రైమ్స్ అదనపు ఎస్పీ శ్రీ ఏ. శ్రీనివాసులు పర్యవేక్షణలో, రేణిగుంట ఎస్‌డీపీఓ శ్రీ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పేడు సీఐ బి. శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఐలు ఎన్. శ్రీకాంత్‌రెడ్డి, టి. ఇమామ్ హుస్సైన్ బాబా, ఏఎస్ఐ ధర్మసింగ్, పోలీసు సిబ్బంది అరుణ్‌కుమార్, మునేంద్రబాబు, నమోరంగ తదితరులు కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారు.

ప్రజలకు పోలీసుల సూచన

మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులు లాక్కెళ్లే ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు సంచరిస్తున్నట్లు గుర్తించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

నేరస్తులపై కఠిన చర్యలు

ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ హెచ్చరించారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలను గుర్తించి వారి కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, సమర్థవంతమైన దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. వరుస గొలుసు దొంగతనాల కేసులను సమర్థవంతంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేసిన ఏర్పేడు పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అంతర్‌జిల్లా ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

● ఆరుగురు నిందితుల అరెస్ట్.. రూ.20 లక్షల విలువైన 18 బైక్‌లు, ఆటో స్వాధీనం

**తిరుపతి, ఆగస్టు 21, ప్రజావాణి:** చంద్రగిరి పోలీసుల ఆధ్వర్యంలో అంతర్‌జిల్లా ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన 18 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ ముఠా వాహనాల చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాల చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన చంద్రగిరి పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు నారావారిపల్లి--భీమవరం రోడ్డులోని శేషాపురం శివాలయం సమీపంలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

అరెస్ట్ అయిన వారిని నెల్లూరు జిల్లా పడారుపల్లికి చెందిన పఠాన్ అఫ్రోజ్ (21), చిత్తూరు జిల్లా పట్టు మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన ఎణిమేటి లోచన్ నివాస్ (19), తిరుపతి జిల్లా చంద్రగిరి మండలానికి చెందిన కృష్ణప్ప ఆచారి సాయి కృష్ణ (18), చిత్తూరు జిల్లా చంద్రయ్యగారిపల్లికి చెందిన మదారపు వంశీకృష్ణ (19),





తిరుపతి జిల్లా చంద్రగిరి మండలానికి చెందిన నీరుకొండ జితేంద్ర బెనర్జీ (20), నెల్లూరు జిల్లా పడారుపల్లికి చెందిన పందల సతీష్ బాబు (28)గా గుర్తించారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు అదే రోజు మధ్యాహ్నం 12.15 గంటలకు శ్రీనివాసమంగాపురం సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో దాచిపెట్టిన వాహనాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో చంద్రగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో 7 కేసులు, ఎస్వీయూ క్యాంపస్ పరిధిలో 3 కేసులు, తిరుపతి రూరల్‌లో 2, తిరుచానూరులో 1, శ్రీకాళహస్తి-1 టౌన్‌లో 2, నెల్లూరు రూరల్‌లో 2, వేదాయపాళెంలో 1, మనుబోలులో 1 కేసుకు సంబంధించిన చోరీ వాహనాలు గుర్తించారు. మొత్తంగా 18 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు**

ఈ కేసు ఛేదనలో చంద్రగిరి ఎస్‌డీపీఓ శ్రీ బి. ప్రసాద్, సీఐ శ్రీ ఎం. సురేష్ కుమార్, ఎస్ఐ శ్రీ బి. రవి ప్రకాష్ రెడ్డి, ఎస్ఐ శ్రీ ఈ. అరుణాచలం, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల సమన్వయంతో పనిచేసి కీలకంగా వ్యవహరించారు. వారి సమర్థవంతమైన దర్యాప్తు, కృషిని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

**వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి**

జిల్లాలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా ఉంచుకోవడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# తమ్ముడిని చంపి ఆత్మహత్యగా చిత్రీకరించిన అన్న అరెస్ట్: కేసు ఛేదించిన వాజేడు పోలీసులు!





**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 21 (ప్రజావాణి):** ములుగు జిల్లా వాజేడు మండలం ముత్తారం కాలనీలో చోటుచేసుకున్న అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించి, తమ్ముడిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించిన సొంత అన్నను అరెస్టు చేశారు. వాజేడు పోలీస్ స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ముత్తారం కాలనీకి చెందిన జాడి రాంబాబు (మృతుడు) మద్యం మత్తులో తన ఇద్దరు భార్యలను, అక్కాచెల్లెళ్లను కొట్టి వెళ్లగొట్టడమే కాకుండా, తన అన్న అయిన నిందితుడు జాడి జానకిరావు (63)ను తరచూ వేధిస్తూ, కొడుతుండేవాడు. ఈ వేధింపులు భరించలేక జానకిరావు ఈ నెల 15వ తేదీ రాత్రి నిద్రిస్తున్న రాంబాబు తలపై గడ్డి కొడవలితో కొట్టి హతమార్చాడు. అనంతరం హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని శుభ్రం చేసి ఇంట్లో పెట్టి, రాంబాబు చేతిలో రంపాన్ని ఉంచి గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించాడు. ఈ నెల 18న మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నివేదికలో అది హత్యగా తేలడంతో దర్యాప్తు ముమ్మరం చేసిన వాజేడు సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల సతీష్ మరియు బృందం, అనుమానంతో జానకిరావును విచారించగా ఆయన నేరాన్ని అంగీకరించాడు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకుని, హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నిస్సార్ పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ హత్యను ఖండిస్తూ ఏబీఎస్ఎఫ్ మౌన నిరసన

● ఉపాధ్యాయులపై దాడులు హత్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

● ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిమంద నరేష్

**ప్రజావాణి నడికూడా ఆగస్టు 21**హనుమకొండ: నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యకు గురైన ఘటనను ఖండిస్తూ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యార్థులే ప్రిన్సిపాల్ రూపా రెడ్డిని దారుణంగా హత్య చేయడం అత్యంత బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ద్యార్థులు గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లోకి సెల్‌ఫోన్లు తీసుకురాకుండా యాజమాన్యాలు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులపై దాడులు, హత్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువులే విద్యార్థులకు మార్గదర్శకులని, వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని మంద నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు గణేష్, సాయి, పవన్‌కల్యాణ్, శ్రీకాంత్, రవి, నవ్య, పల్లవి, శోభ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా గళం.. రైల్వే గర్జన!

● ప్రయాణికుల కష్టాలపై నరేందర్ రెడ్డి రాజీలేని పోరాటం!

● రైల్ నిలయం వేదికగా దక్షిణ మధ్య రైల్వే అధికారుల ముందు డిమాండ్ల జడివాన!

**కేసముద్రం ఆగష్టు 21,ప్రజావాణి.**మన ప్రాంత ప్రయాణికుల కష్టాలు తీరేదెప్పుడు? కోట్ల రూపాయల నిధులతో స్టేషన్లను ఆధునీకరిస్తున్నా.. కీలక రైళ్లు ఆగకపోతే ఆ అభివృద్ధి ఎవరి కోసం? అంటూ ప్రజానేత నరేందర్ రెడ్డి రైల్వే ఉన్నతాధికారులను నిలదీశారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ సభ్యుల ఉన్నత స్థాయి వార్షిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన ప్రాంతంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, కొత్త రైళ్ల ఏర్పాటు, రైల్వే స్టేషన్లలో హాల్టింగ్‌లు మరియు ప్రయాణికుల నిత్య జీవిత సమస్యలను రైల్వే బోర్డు అధికారుల ముందు అత్యంత బలంగా, ఆధారాలతో సహా ప్రస్తావించారు.

**భద్రాచలం భక్తుల కోసం కొత్త రైళ్లు!**

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద భద్రాచలం స్టేషన్‌ను అధునాతనంగా తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ.. కేవలం భవనాలు మారితే సరిపోదని, భక్తుల సౌకర్యార్థం ఇక్కడి నుండి తిరుపతి, షిరిడీ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తక్షణమే కొత్త రైళు నడపాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

**మహబూబాబాద్‌లో హాల్టింగ్స్ ఇవ్వాల్సిందే!**



మహబూబాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.26.49 కోట్లు ఖర్చు చేస్తున్న తరుణంలో.. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారుల ప్రయాణ అవసరాలను ఆయన అధికారులకు వివరించారు. ఇక్కడి ప్రయాణికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే: 12615/12616 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, 20805/20806 ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్, 12511/12512 రప్తి సాగర్ ఎక్స్‌ప్రెస్, 12295/12296 సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్‌లకు మహబూబాబాద్‌లో కచ్చితంగా హాల్టింగ్ (స్టాపేజ్) కల్పించాలని పట్టుబట్టారు.

**కేసముద్రం ప్రయాణికుల పక్షాన నినాదం!**

కేసముద్రం పరిసర ప్రాంత ప్రజల దీర్ఘకాలిక డిమాండ్లను నరేందర్ రెడ్డి రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 12763 పద్మావతి ఎక్స్‌ప్రెస్, 17208 / 17206 షిరిడీ ఎక్స్‌ప్రెస్‌లు, 12705/12706 ఇంటర్‌సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12745/12746 మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ రైళ్లను, కేసముద్రంలో ఆపడం ద్వారా వేలాది మంది ప్రయాణికులకు రవాణా కష్టాలు తప్పుతాయని స్పష్టం చేశారు.

**పెండింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేక నజర్!**

గతంలో రద్దయిన బెలగావి--మణుగూరు రైలును పునరుద్ధరించాలని, ప్రతిష్టాత్మకమైన డోర్నకల్ ( ఆర్ ఓ ఆర్ ) ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. వీటితో పాటు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డోర్నకల్--గద్వాల్ రైల్వే లైన్ ప్రస్తుత పురోగతిపై అధికారులను నివేదిక కోరుతూ, పనులు నత్తనడకన సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలోనే కాకుండా, నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజల ఇబ్బందులను గమనించడం వల్లే నరేందర్ రెడ్డి ఇంతటి సమగ్రమైన నివేదికతో రైల్వే బోర్డును కదిలించగలిగారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా, మన ప్రాంత భవిష్యత్తు కోసం, ప్రయాణికుల హక్కుల కోసం సింహంలా గర్జించిన నరేందర్ రెడ్డి ప్రజాపోరాటానికి నియోజకవర్గ ప్రజలంతా ముక్తకంఠంతో మద్దతు పలుకుతున్నారు. ప్రజాపక్షం వహించిన ఇలాంటి నాయకుడి అడుగుజాడల్లో నడవడమే మన ప్రాంత ప్రగతికి మార్గం.

# ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా రికార్డుల తనిఖీ: కేంద్ర బృందం సమీక్ష!



**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 21 (ప్రజావాణి):** మండలంలో మలేరియా నివారణ, నియంత్రణ చర్యలను పరిశీలించేందుకు మలేరియా సెంట్రల్ టీమ్ ప్రతినిధి లక్ష్మణ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అశోక్, సురేష్ లతో కలిసి వెంకటాపురం సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యుజిస్టర్ గాడ్ తో సమావేశమయ్యారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల అదుపు, గ్రామాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై సమీక్షించారు. సిబ్బంది ఇంటింటికీ తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, జ్వరం కేసుల్లో వెంటనే రక్త నమూనాలు సేకరించి పాజిటివ్ వచ్చిన వారికి తక్షణ వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ల్యాబ్‌ను తనిఖీ చేసి, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్ అందించిన రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలు దోమతెరలు వాడాలని, వారానికి రెండుసార్లు 'డ్రై డే' పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యూఓ నరసింహారావు, ఆరోగ్య విస్తరణ అధికారి కుప్పిలి కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత భూముల జాబితా లోని తప్పిదలను వెంటనే పరిష్కరించాలి

● బి జె పి మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నిషేధిత భూముల జాబితాలోని తప్పిదాలను వెంటనే పరిష్కరించాలి మల్కాజిగిరి బీజేపి జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి కోరారు శుక్రవారం నాడు భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి జిల్లా శాఖ అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షుల గిరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో తప్పిదాలు జరిగినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా అంగీకరించిన నేపథ్యంలో మల్కాజిగిరి జిల్లా ప్రాంతంలోని నిషేధిత జాబితాని పరిశీలించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే జిల్లా వ్యాప్తంగా 22ఏ జాబితాపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు 22ఏ జాబితాలో భారీ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలన్న మా డిమాండును ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని లేని పక్షంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ కంపెనీకి, మరో రియల్ ఎస్టేట్ కంపెనీ ఫీనిక్స్ నుంచి రూ.వేల కోట్ల విలువైన ప్రాపర్టీస్ బదిలీ జరిగిన ఉదంతంపై రాష్ట్ర



ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలనే మా డిమాండును ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలి. పై అంశాలను పరిగణనలోకి తీసుకుని, జిల్లా కలెక్టర్ చర్యలు తక్షణమే తీసుకోవాలని కోరుతున్నాము అని చెప్పడం జరిగింది. రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలను, కేవలం పరిపాలనా తప్పిదంగా పరిగణించకుండా, ప్రజల భూ హక్కులకు సంబంధించిన అంశంగా, ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతకు సంబంధించిన అంశంగా, అవసరమైతే ఆర్థిక నేరాల కోణంలోనూ సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణం ఎంత? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు ఆ జాబితాలో కొత్తగా ఈ జిల్లాల్లో ఎంత భూమి చేర్చారు ఏ సర్వే నెంబర్లు, ఏ భూ వర్గాలు, ఏ ఉత్తర్వుల ఆధారంగా చేర్చారు అనే వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. అందువల్ల మండలం గ్రామం-సర్వే నంబర్ వారీగా 22ఏ జాబితా వివరాలను బహిర్గతం చేయాలిని డిమాండ్ చేయడం జరిగింది. మాజీ ఎంఎల్ఏ బేతి సుభాష్ రెడ్డి గారు మాట్లాడుతూ 22ఎ నిషేధిత జాబితాతో పాటు ధరణి/భూ భారతి పోర్టల్ ఇతర డిజిటల్ భూ రికార్డులపై పోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలి. తప్పుగా 22ఏలో చేర్చిన భూములను గుర్తించి, యజమానులకు న్యాయం చేయాలి. విచారణ పూర్తయ్యే వరకు అనుమానాస్పదంగా జరిగిన కొత్త చేర్పులు/మార్పులను ప్రత్యేకంగా పరిశీలించి, రికార్డుల భద్రతను నిర్ధారించాలి. విచారణ నివేదికను ప్రజలకు బహిర్గతం చేసి, బాధ్యులపై తీసుకున్న చర్యలను ప్రకటించాలి ప్రభుత్వాని హెచ్చరించారు..! ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం నాయకులు, చిలుకానగర్ డివిజన్ కంటెస్టడ్ కార్పోరేటర్ గోనె శ్రీకాంత్, ఎనుముల మహేశ్, కాటెపల్లి రవీందర్, గడ్డం సాయి కిరణ్, బెక్కరి రవీందర్, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు గూడూరు శైలేష్ రెడ్డి, చిలుకానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ శివకుమార్, కాశువజ్జల విద్యాసాగర్, రత్నాపురం వెంకన్న, జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది. మీ పెరుమాళ్ శివకుమార్ ప్రధాన కార్యదర్శి చిలుకానగర్ డివిజన్

# ప్రభుత్వ, సీలింగ్ భూములపై సమగ్ర విచారణ జరపాలి

● అడ్వకేట్ వి. రవికృష్ణ డిమాండ్



**అమీన్‌పూర్, ఆగస్టు 21 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ మండలంలో 1035, 1036, 1042, 1043, 1044 సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ, సీలింగ్ భూములపై జరుగుతున్న రీ-లేఅవుట్లు, భారీ నిర్మాణాలు, రిజిస్ట్రేషన్లు, కోట్ల రూపాయల క్రయవిక్రయాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అడ్వకేట్ వి. రవికృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులకు అత్యవసర ప్రజా ప్రయోజన ఫిర్యాదు అందజేశారు. 1035, 1036 సర్వే నంబర్లకు సంబంధించి 1999లో జారీ చేసినట్లు పేర్కొంటున్న ఓఆర్సీ కాపీతో పాటు అసలు ఇనాం, సీలింగ్, రెవెన్యూ రికార్డులు, మ్యూటేషన్లు, ఓఆర్సీ జారీకి సంబంధించిన పూర్తి ఫైళ్లను పునఃపరిశీలించాలని ఆయన కోరారు. అలాగే 1042, 1043, 1044 సర్వే నంబర్లలో భూముల వర్గీకరణ, ప్రభుత్వంలో వెస్టింగ్, ప్రస్తుత స్వాధీనం, ఆక్రమణలు, నిర్మాణాలు, లేఅవుట్లు, రిజిస్ట్రేషన్లను సర్వే నంబర్ వారీగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో రీ-లేఅవుట్లు, జీ౦1 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు, ఒక్కో ఇంటిని సుమారు రూ.1.50 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని రవికృష్ణ తెలిపారు. ఇప్పటివరకు ఎన్ని ప్లాట్లు, ఇళ్లు విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరిగాయి, బిల్డర్లు, డెవలపర్లు, మధ్యవర్తులు ఎవరనే వివరాలను అధికారులు పరిశీలించాలని కోరారు. భూములపై జరుగుతున్న లావాదేవీలతో అనేక మంది కొనుగోలుదారులు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున రిజిస్ట్రేషన్ రికార్డులు, మున్సిపల్, టీఎస్-బీపాస్ అనుమతులు, ఆర్థిక లావాదేవీలను సమగ్రంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూముల వాస్తవ స్థితి తేలే వరకు అనధికారిక రీ-లేఅవుట్లు, నిర్మాణాలను నియంత్రించి అమాయక కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. సర్వే నంబర్ల వారీగా జాయింట్ ఫిజికల్ సర్వే నిర్వహించి, అసలు రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని రవికృష్ణ కోరారు. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# క్రిమినల్ కేసుల రాజీయే శాంతి స్థాపనకు మార్గం

● జిల్లా జడ్జి కె. మురళీమోహన్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు 21(ప్రజా వాణి )** మహబూబాబాద్ జిల్లాలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి, ఇరు పార్టీలను ఒప్పించి జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పవచ్చని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళీమోహన్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళీమోహన్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించడం, ఇరు వర్గాలతో సమన్వయం చేసి కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించడం వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఎక్సైజ్ కేసులు, సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారంపై సమీక్షించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ వస్తుందనే ఉద్దేశంతో కేసుల పరిష్కారంలో అలసత్వం వహించకుండా, రాజీ పడదగిన కేసులను ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా పోలీసు, న్యాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జడ్జి సూచించారు. ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేలా జిల్లా పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రాజీ పడదగిన పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు, పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని, తద్వారా కోర్టులపై పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు త్వరిత న్యాయం అందించవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో న్యాయమూర్తులు శాలిని షాకెళ్ళి, స్వాతి మురారి, ఏ. కృష్ణ తేజ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొడుప్పల్ లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ, పోచమ్మ ఆలయ పునః ప్రతిష్ట



**మేడిపల్లి ఆగస్టు 21 ( మన ప్రజావాణి)** బొడుప్పల్ సర్కిల్ ఇందిరా నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ, పోచమ్మ అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు బద్దుల సత్యనారాయణ యాదవ్, గోనె శ్రీనివాస్,రచ్చ కిషన్, జ్ఞానేశ్వర్,కోశాధికారి అనిల్,కార్యదర్శులు రాజ్ కీరణ్,మంగ సతీష్,ఎర్ర శ్రీను,నందివర్ధన్ రెడ్డి,అరుణ్ రెడ్డి,సాయికృష్ణ,మాధవరెడ్డి,కొత్త రాఘవ, దండు రమేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతం - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 21:** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ సబ్ డివిజన్లలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా ముగిశాయి. డిపిఓలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పరిశీలించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారంలో పోలీస్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 50 మంది పురుష సిబ్బందికి ఒకరు, 40 మంది మహిళా సిబ్బందికి ఒకరు చొప్పున ఎన్నుకోబడిన ప్రతినిధులంతా కలిసి జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా,డిసిఆర్బి డిఎస్పీ జనయ్య,డిటిసి డిఎస్పీ శ్రీనివాస్,డిఎస్బి ఇన్‌స్పెక్టర్లు నాగార్జున,జములప్ప తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ(SIR) ఫేస్. 2 సమావేశం.

- వీరబోయిన రాజేందర్. బిజెపి. మంథని మండల అధ్యక్షుడు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని పట్టణంలో శనివారం రోజున రామ్ రెడ్డి కాంప్లెక్స్ మంథనిలో మధ్యాహ్నం 1:00 గంటలకుSIR రెండో విడత మంతని నియోజకవర్గస్థాయి అవగాహన సమావేశం కలదు ఈ సమావేశానికి ఎస్ఐఆర్ కరీంనగర్ జోన్ కన్వీనర్ ఆంటోనీ రెడ్డి. భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ రెడ్డి చల్ల నారాయణరెడ్డి విచ్చేయుచున్నారు కావున ఈ సమావేశానికి మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు మండల పతాధికారులు బిఎల్ఎ. 2 లు జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు సీనియర్ నాయకులు తప్పకుండా రావాలని బిజెపి మంతని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ అన్నారు

## నూతనవధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

**రాయపోల్ ఆగస్టు 21 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో జి ఎల్ అర్.ఫంక్షన్ హాల్లో తిమ్మపల్లి గ్రామానికి చెందిన ఉడిది అనసూయ యాదగిరి ముదిరాజు వల కూతురు వివాహానికి మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్.వచ్చి నూతన వధూవరులనుఆశీర్వదించడు. ఆయన వెంట. ఉమ్మడి మండలంసీనియర్ నాయకుడు మైనార్టీ అధ్యక్షుడు ఎండి యూసుఫ్. గల్వలక్ష్మారెడ్డి. ఉడిది బిక్షపతి. తదితరులు ఉన్నారు



## ఆస్పత్రి భూమిపై రాజకీయాలు మానుకోవాలి



**చెన్నారావుపేట ఆగస్టు 21 ప్రజావాణి** నర్సంపేట లోని మెడికల్ కాలేజ్ ఆస్పత్రి భూమిని దానం చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్‌రావు సేవలను గుర్తించి తగిన గౌరవం ఇవ్వాల్సింది పోయి, ఆ అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి, డీసీసీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ మాదారపు చరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమికి సంబంధించిన నిజానిజాలు ప్రజలకు తెలియాలని, వ్యక్తిగత విమర్శలకు ఆస్పత్రిని వేదికగా మార్చవద్దని సూచించారు. తమ నాయకుడు, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని, ఇకనైనా శవ రాజకీయాలు, నాటకాలు బంద్ చేసి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ హెచ్చరికలకు మద్దతుగా కోరారు.

## నర్సంపేటలో పోలీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వాలి:బిఆర్ఎస్

**చెన్నారావుపేట ఆగస్టు 21 ప్రజావాణి** నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం అప్పుల పాలు కాకుండా, ప్రతిభకు పేదరికం అడ్డురాకుండా ప్రభుత్వమే ఉచితంగా పోలీస్ కోచింగ్ ఇప్పించాలని బిఆర్ఎస్ చెన్నారావుపేట మండల కార్యదర్శి సాదు నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. నర్సంపేట గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు ప్రైవేట్ సెంటర్లలో శిక్షణ పొందే ఆర్థిక స్తోమత లేనందున, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఉచిత కోచింగ్ సెంటర్ తో పాటు భోజనం, స్టడీ మెటీరియల్ కల్పించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సొంత ఖర్చులతో 800 మందికి శిక్షణ ఇప్పించి 140 మంది ఉద్యోగాలు సాధించడానికి కృషి చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూడా స్పందించి నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ వసతులు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## గ్రామపంచాయతీ లెక్కలు అడిగితే బెదిరిస్తున్నారు..

- ఉపసర్పంచ్ భర్తపై వార్డు సభ్యుడి ఫిర్యాదు
- వార్డు సభ్యులను కించపరిస్తే సహించేది లేదు..

**ప్రజావాణి శాయంపేట,** మండలంలోని సాధన పల్లె గ్రామ పంచాయతీకి సంబంధించిన లెక్కలు అడిగినందుకు ఉపసర్పంచ్ భర్త బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సాధనపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు పాలడుగుల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. శాయంపేట మండలం సాధనపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యుడు పాలడుగుల శ్రీనివాస్ గ్రామ పంచాయతీకి సంబంధించిన లెక్కలను సమావేశంలో అడిగారని తెలిపారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న ఉపసర్పంచ్ సాదు రజిత భర్త శ్రీను తనను దుర్భాషలాడుతూ బెదిరింపులకు గురి చేశారని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆయన తెలిపారు. దీంతో శుక్రవారం తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక



అధ్యక్షురాలు నాగవల్లి జ్యోతి సాధనపల్లి గ్రామానికి చేరుకుని ఘటనపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావును వివరణ కోరగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని జ్యోతి ఆరోపించారు. వార్డు సభ్యులు ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులని, వారికి గ్రామ పంచాయతీ లెక్కలు తెలుసుకునే హక్కు ఉందని జ్యోతి పేర్కొన్నారు. ఉపసర్పంచ్ భర్త వార్డు సభ్యుడిని బెదిరించడం సరైన విధానం కాదని అన్నారు. ప్రజా సేవలో ఉన్నప్పుడు ప్రజలకు సంబంధించిన లెక్కలను పారదర్శకంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. వార్డు సభ్యుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావుపై కూడా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ భర్తపై, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలోని వార్డు సభ్యులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం జిల్లా నాయకులు సదానందం, రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీరంగం సాగర్, భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి బోయినపల్లి శ్రీజ, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి గాడిపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం

- వరలక్ష్మీ అమ్మవారి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు
- శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి.

శ్రావణ మాసంలోని శుభ శుక్రవారం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఈ వ్రత కార్యక్రమం భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వరలక్ష్మీ అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వ్రత పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. భక్తులు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరశైవ జంగమ దూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, శ్రావణ మాసంలోని శు



క్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం అత్యంత విశిష్టమైనదని తెలిపారు. వరలక్ష్మీ అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో వ్రత కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి,కోడం



రమేష్ జ్యోతి,ఉడుత ప్రసాద్ మమత,పడిదల స్వామి రావు అరుణ,అంబాల వేణు సౌందర్య,అంబాల తిరుమల నవ్య శ్రీ, అంబాల కిషోర్ పద్మ, అంబాల రాంబాబు,మౌనిక,సౌమ్య, పూజిత,స్నేహిత,సుశాంత్, నాగరాజు,కార్తీక్ గ్రామస్తులు,భక్తులు, గ్రామ పెద్దలు,మహిళలు,యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు,వ్రత కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## పోలీస్ సిబ్బంది సంక్షేమం,సమస్యల పరిష్కారంలో పోలీస్ అసోసియేషన్ కీలక పాత్ర

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 21:** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ సబ్ డివిజన్‌లలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్,డీపీవో లో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల ఏర్పాట్లు మరియు నిర్వహణ తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పోలీస్ సిబ్బంది సంక్షేమం,వారి సమస్యల పరిష్కారం మరియు వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పోలీస్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా 50 మంది పురుష పోలీస్ సిబ్బందికి ఒక ప్రతినిధిని,40 మంది మహిళా సిబ్బంది కలసి ఒక ప్రతినిధి ని ఎన్నుకుంటారు. అనంతరం



ఎన్నికైన ప్రతినిధులందరూ కలిసి జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా,ఐపీఎస్,డీసీరబ్ డీస్పీ




జనయ్య,డీటీసీ ఋూ శ్రీనివాస్; డిఎస్ బి ఇన్‌స్పెక్టర్లు నాగార్జున,జములప్ప,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పెద్దమల్లారెడ్డిలో పేరుకే బంద్.. నడిచేదంతా జోర్!

- పచ్చని సంసారంలో చిచ్చులు పెడుతున్న బెల్ట్ షాపులు
- రోజురోజుకు పెరిగిపోతున్న బెల్టు షాపులు

**భిక్కనూర్ఆగస్టు 21 (ప్రజావాణి):** భిక్కనూర్,మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో విచ్చలవిడిగా/టీ పాయింట్లు, గాంధీ చౌక్ వద్ద మద్యం విక్రయాలపై ఆరోపణలు.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు?

పెద్దమల్లారెడ్డి:లో బయటికి చూస్తే బంద్ వాతావరణం.. కానీ లోపల మాత్రం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు పెద్దమల్లారెడ్డి గ్రామంలో కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా టీ పాయింట్ల వద్ద, గాంధీ చౌక్ పరిసరాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

టీ, టిఫిన్ విక్రయాల పేరుతో నడుస్తున్న కొన్ని ప్రాంతాల్లో మద్యం అందుబాటులోకి వస్తోందని, సమయపాలన లేకుండా విక్రయాలు




జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో గ్రామంలో మద్యం నియంత్రణపై ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారా?**

గ్రామంలో బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై ఫిర్యాదులు వస్తే వెంటనే తనిఖీలు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అందుబాటులోకి వస్తున్న అంశంపై పలు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, పెద్దమల్లారెడ్డిలోనూ పరిస్థితిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా ఎక్సైజ్ అధికారులు మరియు పోలీస్ అధికారులు స్పందించాలి గ్రామస్తులు కోరుచున్నారు. పెద్దమల్లారెడ్డిలో టీ పాయింట్లు, గాంధీ చౌక్ పరిసరాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న మద్యం విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కో ర్తున్నారు.

## హసన్‌పర్తిలో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

- 84 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్



**హసన్‌పర్తి, ఆగస్టు 20:** హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. రెండు ఆటో ట్రాలీల్లో అక్రమంగా తరలిస్తున్న 84 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. అక్రమంగా తరలిస్తున్న 200 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు రూ. 2.94 లక్షలు ఉంటుందని ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు. కిలో బియ్యాన్ని రూ. 15 చొప్పున కొనుగోలు చేసి, రూ. 35కు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా తరలించడం, కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా కొనసాగుతుందని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ మహేందర్ స్పష్టం చేశారు.

# జోరువానను సైతం లెక్కచేయని జయప్రద ఫౌండేషన్ సేవా సంకల్పం

**వేములనర్వ ఆగష్టు 21మన ప్రజావాణి** వత్సవాయి మండలం వేములనర్వ గ్రామం లో ఆకాశం నుంచి జోరువాన కురుస్తున్నా... సేవా సంకల్పం మాత్రం ఆగలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో వత్సవాయి మండలం వేములనర్వ గ్రామంలో ఉచిత నేత్ర, జనరల్ వైద్య శిబిరం నిర్వహించారు.

జయప్రద ఫౌండేషన్ చైర్మన్
తొండపు దశరథ జనార్ధన్ సేవా సంకల్పం మారుమూల గ్రామాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భరోసాగా నిలుస్తోంది. " ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలి " అనే ఉన్నత ఆశయంతో ఫౌండేషన్ ముందుకు సాగుతోంది.

వర్షం కురుస్తున్నా వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం జయప్రద ఫౌండేషన్ సేవలపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది. వృద్ధులు, మహిళలు, వికలాంగులు ప్రత్యేకంగా తరలివచ్చి తమ ఆరోగ్య సమస్యలకు వైద్యుల సలహాలు, పరీక్షలు పొందారు.

"మా గ్రామానికి ఇంతవరకు ఇలాంటి వైద్య శిబిరం రాలేదు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా మారుమూల గ్రామానికి వచ్చి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం. బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం ఎంతో గొప్ప సేవ" అంటూ గ్రామస్తులు జనార్ధన్ గారికి, జయప్రద ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్కరోజులో 463 మందికి వైద్య భరోసా

ఈ శిబిరంలో మొత్తం 463 మంది ఉచిత వైద్య సేవలు



పొందారు.

- 252 మందికి నేత్ర వైద్య పరీక్షలు
- 134 మందికి కళ్లజోడు అవసరమని గుర్తింపు
- 84 మందిలో శుక్లాలు, ఇతర కంటి సమస్యల గుర్తింపు
- 211 మందికి జనరల్ వైద్య సేవలు
- 255 మందికి బీపీ, షుగర్ పరీక్షలు
- 255 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు

వైద్యుల సూచనల మేరకు అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా మందులు అందించారు.

వైద్య శిబిరాన్ని ఎండిఓ రాజు గారు ఇతర అధికారులతో కలిసి సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, సుంకర సాయి సుధాకర్, గ్రామ నాయకులు




చిట్టూరి సుభాష్, టీడీపీ ప్రెసిడెంట్ ఇనపనూరి వీరయ్య, తాళ్లూరి జనార్ధన్, వక్కంతుల తిరుపతిరావు, కమతం లాజరు, పొన్నెకంటి శ్రీనివాసరావు, గుంటూరు మహాలక్ష్మయ్య, గోపయ్య, గడి సందుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, వీఓఏలు, ఆశా వర్కర్లు, జయప్రద ఫౌండేషన్ వాలంటీర్లు తమ సేవలను అందించారు.

వర్షం ఆపలేదు... సేవ ఆగలేదు!

దూరం అడ్డుకాలేదు... జనార్ధన్ గారి సేవా సంకల్పం వెనక్కి తగ్గలేదు!

" ఆరోగ్యమే మహాభాగ్యం మానవ సేవే మాధవ సేవ " అనే నినాదంతో జయప్రద ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో విశ్వాసాన్ని నింపుతున్నాయి.

# వరంగల్ కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష...

- హక్కుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు



**చెన్నారావుపేట ఆగస్టు 21 ప్రజావాణి**ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, వరంగల్‌ను సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు యంత్రాంగం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపీ శ్వేతలతో కలిసి నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి నెలా మండల స్థాయిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కాగా, నాగారం గ్రామంలో దళిత మహిళ ఇంటిని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ అందించిన వినతిపత్రంపై స్పందించిన చైర్మన్, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

# సిపిఎం పోరాట ఫలితంగా దుమ్ముగూడెం సీతారామ

- ప్రాజెక్టు భూ నిర్వసిత బాధితులకు నష్టపరిహారం విడుదల
- 6 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ నష్టపరిహారంకై అనేక దఫాలుగా సిపిఎం పోరాటాలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 21(ప్రజా వాణి )**
దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వశిత రైతులకు పెండింగ్ లో ఉన్న నష్టపరిహారశీ చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా ఇటీవల నష్టపరిహారం విడుదల చేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న 36 మంది భూనిర్వశిత రైతులకు 6 సంవత్సరాలుగా చెల్లించాల్సిన నష్టపరిహారం కై సిపిఎం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా జిల్లా కలెక్టరేట్,ఆర్ డి ఓ, గార్ల తహసీల్దార్ కార్యాలయాలలో ఆందోళనలు నిర్వహించి,గ్రీవెన్స్ లో కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. కెనల్ నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టపరిహారం రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు, బాధితులకు అండగా నిలిచి పోరాటం చేసిన సిపిఎం,రైతు సంఘాల మండల కమిటీలు,సిపిఎం బుద్ధారం శాఖకు భూ నిర్వసిత బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొౌర్రయ్య

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం, ఆగస్టు 21,** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం టేకులుబోరులోని సిపిఎం పార్టీ కార్యాలయంలోబొగ్గసుబ య్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొౌర్రయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజలు పలు రకాల ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రతి గ్రామంలో ప్రత్యేక హెల్త్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఏ సమయంలో ఏ వ్యాధి తమ కుటుంబాన్ని ప్రభావితం చేస్తుందోనని ప్రజలు భయాందోళనలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వరదల సమీక్ష సమావేశంలో ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేస్తామని ప్రభుత్వ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు దోమతెరలు పంపిణీ చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు విషజ్వరాల బారిన



పడుతున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ప్రతి కుటుంబానికి కనీసం ఇద్దరికి చొప్పున దోమతెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక హెల్త్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన మందులు అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యుల ఖాళీలను తక్షణమే భర్తీ చేసి, ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని కోరారు. అలాగే కూనవరం మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలను నియమించి, విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అనారోగ్యానికి గురైన విద్యార్థులకు తక్షణమే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి, కూనవరం మండలంలోని ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అవసరమైన మందులను దోమతెరలను వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కమిటీ నాయకులు మేకల నాగేశ్వరావు మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య మాడెం బాబు జోడే రాజు మడకం పొద్దయ్య గుండం బాబురావు వుయిక కన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఘన నివాళి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 21(ప్రజా వాణి** )అనారోగ్యానికి గురై గత నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది మరణించిన మండల కేంద్రానికి చెందిన తోటి పూర్వ విద్యార్థిని దువ్వ ఉమారాణి తల్లి దువ్వ చిలకమ్మకి పదవ తరగతి 2993-94పూర్వ విద్యార్థులు శుక్రవారం ఘనంగా నివాళ్లు అర్పించారు. మరణ వార్త తెలుసుకొని మిత్ర బృందం మండల కేంద్రంలోని సహచర విద్యార్థిని గృహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి అధైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కత్తి రామకృష్ణ, జంగం వేణు, షేక్ సలీం, మేడి రమేష్, వీరబత్తిని రాము, తాళ్లూరి కొండల్, జింక రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీ రమాదేవికి జిల్లాలో ఘన స్వాగతం

- బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అం బికాతో కలిసి నగరంలో భారీ ర్యాలీ
- బీసీల్లో అట్టడుగు వర్గానికి చెందిన నాకు అవకాశం ఇచ్చారు.. రమాదేవి
- వడ్డెర్ల సమస్యలపై చట్ట సభ లో వాణి వినిపిస్తానన్న రమాదేవి
- పార్టీలో క్రమశిక్షణగా, బాధ్యతగా పని చేస్తే పదవులు వస్తాయి.
- బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్న దగ్గుపాటి
- అనంతపురం, బీసీలపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానం.. ఎంపీ అంబికా

**అనంత పురం బ్యూరో ఆగస్టు 21 మన ప్రజా వాణి** నూతన ఎమ్మెల్సీ వడ్డె దళవాయి రమాదేవికి అనంతపురం జిల్లాలో ఘన స్వాగతం లభించింది. ఎవరూ ఊహించని విధంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకున్న రమాదేవి.. తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా వడ్డెర్లు, బీసీలు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, కుటుంబ సభ్యులతో కలిసి గుత్తి లోని బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి వడ్డెర్లు, బీసీ నేతలతో కలసి అనంతపురం నగరానికి వచ్చారు. తపోవనం వద్ద వడ్డెర్లు, బీసీలు భారీ గజమాలతో స్వాగతం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే, ఎంపీతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ బీసీల్లో అట్టడుగున ఉన్న వడ్డెర కులానికి చెందిన నాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,





మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న నాకు ఈ అవకాశం రావడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి ఎంతో ఉందని.. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నా వడ్డెర కులస్థులు నా వెన్నంటే ఉండి ప్రోత్సహించారని.. కచ్చితంగా వారి కోసం పని చేస్తానని ఆమె చెప్పారు. వారికి ఏ కష్టం ఆడబిడ్డగా ముందుంటానని.. చట్టసభలో మా వాణి వినిపిస్తానని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్నది మరోసారి నిరూపించారన్నారు. రమాదేవి గతంలో యూనిట్ ఇన్ ఛార్జిగా, అంగన్వాడీ సంఘం పార్లమెంట్ అధ్యక్షురాలిగా పని చేశారన్నారు. ఒకటిన్నర సంవత్సరం నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఎంతో కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఏపని ఇచ్చినా వందశాతం పూర్తి చేస్తున్నారన్నారు. డోర్ టూ డోర్ కార్యక్రమం కూడా 95శాతం పూర్తి చేశారన్నారు. పార్టీలో క్రమశిక్షణ, బాధ్యతగా ఉంటే ఎవరికైనా పదవులు వస్తాయని చెప్పడానికి రమాదేవి నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లతో పాటు 38వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించారన్నారు. ఇటు ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఉంటే అందులో బీసీలకు ఒకరికి అవకాశం ఇచ్చారన్నారు. మొదటి నుంచి అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. అందులో భాగంగా ఈసారి బీసీ మహిళ కు ఎమ్మెల్సీ అన్నది చిన్న విషయం కాదన్నారు. ఒక సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జి వడ్డెర కులానికి చెందిన మహిళకు పిలిచి అవకాశం ఇచ్చారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వడ్డెర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా రన్నారు. ఇప్పటికే పట్టణాల్లో 33.33శాతం, గ్రామాల్లో 34శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించారన్నారు. మేమంతా ఐకమత్యంగా చట్టసభల్లో పని చేసి.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని ఎంపీ అంబికా తెలిపారు.

## రాశీదారి ఆగాడ కామారెడ్డి పీఠం స్వామి జి మరియు నరసాపురం చిన్న అరుణాచలం స్వామివారి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 21** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం ఈరోజు,శ్రావణ శుక్రవారం, సందర్భంగా, కూనవరం మండలం, జగ్గవరం గ్రామంలో, రాందారి అకాడ,కామారెడ్డి పీఠం స్వామి జీ, మరియు, నర్సాపురం, చిన అరుణాచలం స్వామి, వారి ఆధ్వర్యంలో, సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వరలక్ష్మి వ్రతం,



కుంకుమ పూజ విశిష్ట ను, హైందవ దర్మం, గురించి, వివరించటం జరిగింది. పూజ క్రతువును, కూనవరం శివాలయ, పూజారి దంపతులు, చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, నోముల రామారావు,పాల్గొన్నారు. ఈ కార్య క్రమ నిర్వహణ బాధ్యత, గేద శ్రీనివాసరావు, అకాడ డివిషన్ కన్వీనర్, (సామాజిక కార్య కర్త )నిర్వహించడం జరిగింది.

# చెరువుల మట్టి తరలింపుపై దుమారం

- సీజ్ చేసిన జేసీబీని ఎందుకు విడిచారు?
- అధికారుల తీరుపై సామాజిక కార్యకర్త హరిప్రసాద్ ఆగ్రహం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 21** చెరువులు, కుంటల్లోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త ఉత్తరాది హరిప్రసాద్ ఆరోపించారు. సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హైకోర్టు స్పష్టం చేసినప్పటికీ.. స్థానిక అధికారులు మాత్రం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని తిరుమణపల్లిలో ఈ నెల 19న చెరువు నుంచి పది ట్రాక్టర్లు, ఒక జేసీబీతో మట్టిని తరలిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు హరిప్రసాద్ తెలిపారు. ఫిర్యాదు మేరకు అధికారులు జేసీబీని సీజ్ చేసినప్పటికీ.. అనంతరం రెవెన్యూ అధికారులు దానిని విడుదల చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

ఎవరి ఆదేశాలతో విడుదల చేశారు?

అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు ఫిర్యాదు చేసి సీజ్ చేసిన జేసీబీని తిరిగి ఎందుకు విడిచిపెట్టారు? ఎవరి ఆదేశాలతో విడుదల చేశారు? మట్టి తరలింపునకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఉన్నాయి? నిబంధనలు పాటించారా? అనే విషయాలను రెవెన్యూ అధికారులు ప్రజలకు స్పష్టం చేయాలని హరిప్రసాద్ డిమాండ్ చేశారు. సీజ్ చేసిన వాహనాన్ని తిరిగి వదిలేయడం వల్ల అధికారుల చర్యలపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

ఉన్నతాధికారులు విచారణ చేయాలి

చెరువులు, కుంటలు ప్రభుత్వానికి చెందిన సహజ వనరులని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని హరిప్రసాద్ అన్నారు. అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాల్సిన అధికారులు మొదట చర్యలు తీసుకుని, ఆ తర్వాత సీజ్ చేసిన వాహనాన్ని విడుదల చేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి.. మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటించారా? జేసీబీని విడుదల చేయడానికి కారణమేంటి? వంటి అంశాలను తేల్చాలని కోరారు.ప్రభుత్వ ఆస్తులైన చెరువులు, కుంటలను కాపాడేందుకు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టప్రకారం వ్యవహరించాలని ఆయన సూచించారు. సహజ వనరుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లో పర్యావరణంతో పాటు ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని హరిప్రసాద్ పేర్కొన్నారు.

# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నీటిపారుదల ప్రాజెక్టుల పనులకు ఆటంకం లేకుండా చర్యలు..
- పరిహారం, పునరావాస ప్రక్రియలను సత్వరం పూర్తి చేయాలి.
- పెండింగ్ భూసేకరణకు రూ.2,800 కోట్ల విడుదలకు చర్యలు.
- కొత్త ఆయకట్టు సృష్టించేలా భూసేకరణ పనులు పూర్తి చేయాలి.

**భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (21 ఆగస్టు 26):** జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రోజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసం తదితర అంశాలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ. 2,800 కోట్లను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. రైతులకు చెల్లించాల్సిన పరిహారం, పునరావాసానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్, భూసేకరణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారం పాటు ఈ జ్యూస్ తాగితే.. బీపీకి చెక్ .. గుండె, లివర్ సేఫ్..!!

బీట్ రూట్. ప్రతీ ఇంటి వినియోగించటం పరిపాటి. బీట్ రూట్ తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. బీట్‌రూట్ రసం అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉండే ఎరుపు రంగు కారణంగా ఇది రక్తహీనత ఉన్నవారికి చాలా మేలు చేస్తుందని అంటారు. బీట్ రూట్ ను జ్యూస్ చేసుకుని ప్రతి రోజూ తీసుకుంటూ ఉంటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయని చెబుతారు. వారం పాటు ఈ జ్యూస్ తాగితే శరీరం లో వచ్చే మార్పులతో పాటుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.బీట్ రూట్ ఆరోగ్య పరంగా పోషకాల ఘని. కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నవారు మాత్రం వైద్యుల సూచనల మేరకే తీసుకోవాలి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తనాళాలను విస్తరింపజేయడానికి సహాయపడతాయి. రక్తనాళాలు విస్తరింపజేసి నప్పుడు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, దీనివల్ల గుండెపై భారం తగ్గుతుంది. ఒక అధ్యయనం ప్రకారం ఒక వారం పాటు క్రమం తప్పకుండా బీట్‌రూట్ రసం తాగడం వల్ల రక్తపోటు 5–10 mmHg వరకు తగ్గుతుందని తేల్చారు. బీట్‌రూట్ లో బీటాలైన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఈ సమ్మేళనం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక అధ్యయనంలో, బీట్‌రూట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వాపుకు కీలక సూచిక అయిన సి-రియాక్టివ్ ప్రోటీన్ తగ్గుతుందని కనుగొన్నారు. వాపు తగ్గడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, కీళ్ల నొప్పులు తగ్గుతాయి, జీవక్రియ పెరుగుతుంది.పరిమితంగా తీసుకోవటంతోనే ప్రయోజనాలు బీట్‌రూట్ లోని సమ్మేళనాలు గ్లూటాథియోన్‌ను పెంచడం ద్వారా కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడతాయి. గ్లూటాథియోన్ అనేది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది శరీరం నుండి విషపదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ రసం తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. బీట్‌రూట్ రసంలోని పీచుపదార్థం ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది.

# సమస్యల వలల్లో చిక్కుకుంటున్న మత్స్యకారులు

- నమ్ముకొన్న సంద్రమే గంగపుత్రులను నట్టేట ముంచుతుంది..
- ఏటా పదులు సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు
- రోడ్డున పడుతున్న కుటుంభాలు
- పాలకులు మారిన గంగ పుత్రులు గోడు పట్టించు కోరన్న విమర్శలు ఉన్నాయి








**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాల్లో జీవిస్తున్నా మత్స్య కారులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇక్కడ మత్స్యకారులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు తమ కుటుంబాలు కాదేందుకు వీలుగా సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. అయితే నమ్ముకొన్న సంద్రమే గంగపుత్రులను నట్టేట ముంచుతుంది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సర్కారు గణాంకాలు ప్రకారము ఏటా ఇక్కడ గంగపుత్రులు పదులు సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు.సముద్రాన్ని నమ్ముకుని జీవించే మత్స్యకారుల నిత్య జీవితం ప్రాణాపాయ సాహసాలతో, తీవ్రమైన ఆర్థిక అనిశ్చితితో కూడుకుని ఉంటుంది. ప్రతిరోజూ అలలతో పోరాడుతూ వారు అనేక రకమైన కష్టాలను ఎదుర్కొంటారు. ప్రాణాలకు ప్రమాదం అకస్మాత్తుగా వచ్చే తుఫానులు, ఈదురుగాలులు మరియు రాక్షస అలల వల్ల సముద్రంలోనే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.సాంకేతిక లోపాలు లేదా దిక్సూచి పనిచేయక సముద్రంలో దారి తప్పిపోయే సందర్భాలు ఉంటాయి.సరిహద్దులు దాటారన్న అపార్థంతో పొరుగు దేశాల నావికాదళాల చేతిలో అరెస్టులు, దాడికి గురికావడం జరుగుతుంది.

ఆర్థిక కష్టాలు, అప్పులు

డీజిల్, బోట్లు మరియు వలల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల వేటకు అయ్యే ఖర్చు విపరీతంగా పెరుగుతోంది.

సముద్రంలో చేపలు తక్కువగా దొరికినప్పుడు పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కి రాక అప్పుల ఊబిలో చిక్కుకుంటారు.

వేట నిషేధ సమయాల్లో (పునరుత్పత్తి కాలం) ఉపాధి లేక కుటుంబాలను పోషించడం కష్టమవుతుంది.

వాతావరణ మార్పులు, కాలుష్యం

సముద్రంలో ప్లాస్టిక్ మరియు పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యం పెరిగిపోవడం వల్ల మత్స్య సంపద తగ్గిపోతోంది.

వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పుల వల్ల చేపలు ఎక్కడ లభిస్తాయో అంచనా వేయడం కష్టంగా మారుతోంది.

సరైన సౌకర్యాలు లేకపోవడం

పట్టుకున్న చేపలను నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ (శీతల గిడ్డంగి) సౌకర్యాలు సరిగ్గా లేకపోవడం వల్ల తక్కువ ధృవీకరణ ధరకే అమ్ముకోవాల్సి వస్తుంది.

మధ్యవర్తుల దోపిడీ కారణంగా కష్టపడి సంపాదించిన దానిలో అసలు లాభాలు దక్కవు.

సరైన వైద్యం, పిల్లలకు నాణ్యమైన విద్య మరియు తీరప్రాంతాల్లో మౌలిక వసతుల లేమి వీరిని నిత్యం వెనక్కిలాగుతున్నాయి.

వేటకు వెళ్లే మత్స్య కారులు కు పాలకులు ముందుస్తు జాగ్రత్తలు చెప్పాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# కోట్లు వ్యయం చేసే వారికే పలాస మున్సిపాలిటీ పీఠము దక్కుతుందా ?

- రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ పదవి కోసం గెలిపించేది ఎవరు?,
- ధనమా.. కులమా.. పార్టీ అధిష్టానమా ?
- ప్రత్యక్ష ఎన్నికలతో మున్సిపాలిటీ చైర్మన్ పదవి కోసం పెద్ద చర్చ జరుగుతుంది
- సీనియర్ నేత ముందుగానే రాజకీయ పావులు కదుపుతున్నట్లు సమాచారము.







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మున్సిపాలిటీ కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మున్సిపాలిటీ అయ్యాక తొలి మున్సిపాలిటీ చైర్మన్ గా వజ్జ బాబురావు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నిక అయ్యారు.ఆతర్వాత జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో పరోక్ష ఎన్నికల ద్వారా చైర్మన్లు గా కోట్నీ దుర్గా ప్రసాద్ ను ఎన్నుకున్నారు. అలాగే బళ్ల గిరిబాబు ను ఇక్కడ ప్రజలు ఎన్నుకున్నారు. దశాబ్దాలుగా తర్వాత మళ్లీ ప్రత్యక్ష ఎన్నికల కు సర్కారు రంగము సిద్ధము చేశారు.ప్రస్తుతము జరగ బోయే మున్సిపాలిటీ చైర్మన్ పదవికి కోసము ధనం.. అలాగే కులము తొ పాటు అధికార పార్టీ ఆదేశాలు ఉంటే మున్సిపాలిటీ చైర్మన్ గా కొత్త చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఇక్కడ చర్చ జరుగుతుంది.ముందుగా పాత పద్ధతిలో మున్సిపాలిటీ చైర్మన్ పదవికి ఎన్నికలు జరిగితే తనకు అవకాశము ఇస్తారని నమ్మిన సీనియర్ నేత లోడగల కామేశ్వర రావు, అలాగే బడ్డ నాగరాజు , మల్లా శ్రీనివాస్ లు మున్సిపాలిటీ చైర్మన్ పదవికి కోసము పోటీ పడుతున్నట్టు సమాచారం అయితే మారినా సర్కార్ పద్ధతులు వల్ల ప్రత్యక్ష ఎన్నికలతో మున్సిపాలిటీ చైర్మన్ పదవికి కోసము ఎవరు ముందుకు వస్తారో వేచి చూడాల్సిన అవకాశం ఉందని ఇక్కడ ప్రజలు చర్చ జరుగుతుంది.

# వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు

- ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 21 (ప్రజావాణి న్యూస్ )**సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన 1800 మంది పైగా భక్తులువ్రతములో పాల్గొనవారందరికీ చీర, రవికవస్త్రం, వృక్ష ప్రసాదం అందజేత వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు

వరలక్ష్మీవ్రత పర్వదినాన్ని పురస్కరించుకునిదేవస్థానం ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది. ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ ఉచిత సామూహికవ్రతాలు నిర్వహించబడ్డాయి. 1800 మందికి పైగా భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు.కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది.సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం అర్చకస్వాములు వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, కంకణాలు, వృక్షప్రసాదంగా తులసి మొక్క, పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేయబడ్డాయి.వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి.

కాగా భక్తులందరూ వ్రతక్రియను సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా చంద్రవతి కల్యాణమండపంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డి స్క్రీనును కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దంపతులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన వైదికసంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారు మహాశక్తి స్వరూపిణి శ్రీభ్రమరాంబాదేవివారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైలమహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందరు కూడా ఎంతో అదృష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ధర్మకర్తల మండలి వారి సూచనల మేరకు భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు.

# ఐరన్ లోపంతో థైరాయిడ్‌పై ప్రభావమా? ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

శరీరంలో థైరాయిడ్ ఆరోగ్యం, ఐరన్ స్థాయిలు అనేక రోజువారీ శారీరక విధులతో సన్నిహితంగా సంబంధం కలిగి ఉంటాయి. వీటిలో ఏదైనా అసమతుల్యంగా ఉన్నప్పుడు అలసట, జుట్టు రాలడం, చలి ఎక్కువగా అనిపించడం, నిద్ర సరిగా లేకపోవడం, మెదడు మందగించినట్లుగా అనిపించడం లేదా బరువులో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాల్లో కొన్ని ఒకదానితో ఒకటి పోలి ఉండటం వల్ల ఒక్క పరీక్ష ఫలితాన్ని మాత్రమే చూసి అసలు సమస్యను గుర్తించకుండా ఉండే అవకాశం ఉంటుంది. పోషకాహార నిపుణులు తెలిపిన ప్రకారం.. థైరాయిడ్ పరీక్షల్లో వచ్చే సంఖ్యలను మాత్రమే పరిశీలించడం కంటే, పూర్తి ఐరన్ ప్యానెల్‌తోపాటు థైరాయిడ్ సూచికలను పరిశీలించడానికే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. థైరాయిడ్ హార్మోన్ల తయారీలో కీలకమైన ఓ ఎంజైమ్‌కు ఐరన్ అవసరమని వివరించారు. అందువల్ల శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినప్పుడు థైరాయిడ్ పనితీరుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంలో నిల్వగా ఉన్న ఐరన్‌కు సూచికగా ఉండే ఫెరిటిన్ స్థాయిని ప్రస్తావించారు.ఎలాంటి ప్రభావం ఉంటుంది..ఫెరిటిన్ తగ్గినప్పుడు టీఎస్‌హెచ్ పెరుగుతుంది. థైరాయిడ్ పనితీరుకు జీర్ణాశయంలోని ఆమ్లం, ఐరన్ శోషణతోనూ సంబంధం ఉంటుంది. అలాగే ఐరన్ స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల అధికంగా రుతుస్రావం జరిగే అవకాశం ఉంటుంది. దాంతో శరీరం నుంచి మరింత ఐరన్ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఫెరిటిన్ స్థాయిలు తగ్గడం, థైరాయిడ్ పనితీరు మందగించడం, టీఎస్‌హెచ్ పెరగడం, కడుపులో ఆమ్లం తగ్గడం, అధికంగా రుతుస్రావం కావడం, తద్వారా ఫెరిటిన్ మరింత తగ్గడం వంటి పరిణామాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఒక్క రక్త పరీక్షలోని ఒక సంఖ్యను మాత్రమే పరిశీలించడం ద్వారా పూర్తి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోవడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఫెరిటిన్‌కు 70 నుంచి 100 నానోగ్రాములు ప్రతి మిల్లీలీటర్‌కు, సీరమ్ ఐరన్‌కు 85 నుంచి 130 మైక్రోగ్రాములు ప్రతి డెసీలీటర్‌కు, టీఎస్‌హెచ్‌కు 0.8 నుంచి 2.3 మిల్లీ ఇంటర్నేషనల్ యూనిట్లు ప్రతి లీటర్‌కు, యాంటీ–టీపీఓకు 0 నుంచి 6.8 ఇంటర్నేషనల్ యూనిట్లు ప్రతి మిల్లీలీటర్‌కు, యాంటీ–టీజీకి 0 నుంచి 1 ఇంటర్నేషనల్ యూనిట్ ప్రతి మిల్లీలీటర్‌కు మార్గదర్శక స్థాయిలుగా సూచిస్తారు. స్థాయిలు మారుతాయి..అయితే ఇవి మార్గదర్శకంగా ఉపయోగించే స్థాయిలే తప్ప, అందరికీ వర్తించే సార్వత్రిక వైద్య లక్ష్య స్థాయిలు కావు. వివిధ ప్రయోగశాలల్లో సూచించే సాధారణ స్థాయిలు మారుతాయి. అలాగే థైరాయిడ్, ఐరన్ పరీక్షల ఫలితాలను లక్షణాలు, వైద్య చరిత్ర, ఇతర పరీక్షల ఫలితాలతో కలిపి వైద్య నిపుణులు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఏదైనా పరీక్షలో స్థాయి తక్కువగా లేదా ఎక్కువగా ఉందని మాత్రమే ఆధారంగా చేసుకుని స్వయంగా చికిత్స ప్రారంభించడం కాకుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

# ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ప్రమాద ఘంటికలు




**హైదరాబాద్, ఆగస్టు 21:** ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికం గా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని హై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పింఛన్లు, ఇత ర బెనిఫిట్లు ఇవ్వడం లేదంటూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కోర్టులను ఆశ్ర యిస్తున్నారని న్యాయస్థానం పేర్కొంది. ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో కోర్టులు జోక్యం చేసుకో లేనప్పటికీ పన్నుల చెల్లింపు వల్ల వచ్చే ఆదా యాన్ని ఉచితాలకు ఉపయోగించడం సరికాదని ధర్మాసనం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్?పై హైకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది.బాల్య వివాహాల ను నిర్మూలించడానికే : భూసేకరణలో భాగంగా భూమి కోల్పోయిన బాధితులకు అందించే పరిహారానికి సంబంధించిన వివరాలను దాఖలు చేయాలంటూ హైకోర్టు బుధవారం జరిపిన విచారణ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్?ఖాన్?ను ఆదేశించి ంది. వివరాలు సమర్పించడానికి సమయం కావాలని నాటి విచారణ సందర్భ ంగా ఏఏజీ ధర్మాసనాన్ని కోరారు. బాల్య వివా హాలను నిర్మూలించడానికే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని, బడ్జెట్?లో ఈ పథకాలకు ప్రత్యేకంగా కేటాయింపులు ఉన్నాయని ఏజీ వాదించారు.సమగ్ర కౌంటర్ దాఖలు చేయండి : ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్?లో సమగ్ర వివరాలు లేవంటూ హైకోర్టు తప్పు పట్టింది. ఆర్టికల్ 162ను అఫిడవిట్?లో ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. సంబంధం లేని ఆర్టికల్?ను ప్రస్తావిస్తూ అఫిడవిట్?ను దాఖలు చేయడం తప్పు కాదా? అని ప్రశ్నించింది. పొరపాటున అలా జరిగిందని ఏఏజీ ఒప్పుకోవడంతో దాన్ని సరిదిద్ది సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని అప్పుడే తదుపరి వాదనలు వింటామని న్యాయస్థానం స్పష్టం చేసింది.నిధుల కొరత ప్రస్తావన : అప్పులు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చెల్లింపులకు నిధుల కొరత ఉందని కోర్టుకు హాజరైన అధికారులు పేర్కొన్న విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభదాయక ంగా మార్చి, ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వినియోగించవచ్చని కోర్టు సూచించింది. తాము ఏ రాజకీయ పార్టీని లేదా విధానాన్ని విమర్శించడం లేదని, కేవలం 2014 నుంచి కల్యాణలక్ష్మి పథకంపై జరిగిన వ్యయం వివరాలను మాత్రమే కోరుతున్నామని హైకోర్టు స్పష్టం చేసింది. స్టే ఉత్తర్వును ఎత్తివేయాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరగా, పూర్తి వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. పిటిషన్ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం : కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి జారీ చేసిన 8 ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్? గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరపున వాదిస్తూ అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్?ఖాన్ ఈ పిటిషన్ విచారణార్హం కాదని వాదించారు. ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే పిటిషన్ల ద్వారా సవాలు చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా కల్యాణ లక్ష్మి వంటి పథకాలు అమలులో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.బడ్జెట్?ను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి : ఏఏజీ వాదనల సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి ఈ పథకాల అమలుకు ఉన్న చట్టపరమైన ప్రాతిపదికపై వివరణ కోరారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్థిక శాఖ ఆమోదాలు సరిపోతాయా అని ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని, శాసనసభ ఈ కేటాయింపులను ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏఏజీ నొక్కి చెప్పారు. పిటిషనర్ తరపున వాదనలు వినిపిస్తూ చట్టపరమైన అనుమతి లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను వినియోగించకూడదని వాదించారు. తన వాదనలను కొనసాగిస్తూ, ఇప్పటికే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశామని పిటిషనర్ లేవనెత్తిన నిర్దిష్ట అంశాలను ప్రస్తావిస్తూ సమగ్రమైన కౌంటర్ అఫిడవిట్?ను సమర్పిస్తామని ఏఏజీ హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లో సవతుల పోరు.. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటోంది: సీపీఐ నారాయణ



**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతున్నా యని, నాయకుల మధ్య సవతుల పోరు నడు స్తోందని సీపీఐ సీనియర్ నేత నారాయణ సంచ లన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతల అంత ర్గత విభేదాల కారణం వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకుంటోందని ఆయన ఆరో పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా తప్పులు చేయకుండా నిక్కచ్చిగా వ్యవహ రించినప్పుడే మంత్రులు, కిందిస్థాయి అధికా రులలో భయం ఉంటుందని నారాయణ పేర్కొ న్నారు. సీఎం ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి పూర్తిస్థాయిలో పాలనపైనే దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో నిషేధిత 22ఏ భూము ల నిబంధనలను కొందరు అధికారులు, నాయ కులు దారుణంగా దుర్వి నియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనలు, ఆందో ళనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపో వడం శోచనీయమన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ంలో తమ సీపీఐ పార్టీ భాగస్వామి కాదని, గడిచిన శాసనసభ ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని గుర్తుచే శారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తాము ఇస్తున్న సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం లేదని చేశారు. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని హెచ్చరించారు.

## హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ.. సెప్టెంబర్ 16న తీర్పు




**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మె ల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాద నలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడిం చనున్నట్లు న్యాయస్థానం తెలిపి ంది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపిం చారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మె ల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయ స్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయిం పు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికా రిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఆదీచీ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపా రు.చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను బీఆర్ఎస్ తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరు పక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# బహిష్కరించకముందే వెళ్లిపోండి.. కొండా సురేఖపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్టు 21:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు.సుస్మిత వ్యాఖ్యలపై సురేఖ స్పందించాలి: బీర్ల ఐలయ్యప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు.సీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం: వేముల వీరేశంకుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెలించాలా? మీ ఎంటర్టైన్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు.సీఎం రేవంత్‌ను బలహీనపర్చాలని చూస్తున్నారు: బాలు నాయక్పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు.ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా: నాయిని రాజేందర్కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృథా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని, ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.

# పోలీస్ శాఖలో కొలువుల జాతర




బెల్లంపల్లి(మంచిర్యాల): పోలీసు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ప్రభు త్వం తీపి కబురు చెప్పింది. ఇటీవల నోటి ఫికేషన్ విడుదల చేయగా తాజాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ మొదలైంది. ప్రభుత్వం వేల సంఖ్యలో ఖాళీలకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయి. పలువురు కోచింగ్ సెంటర్‌లకు వెళ్తుండడంతో సందడి మొదలైంది.కమిషనరేట్ పరిధిలో వందల పోస్టులు ఖాళీలు...కమిషనరేట్ పరిది లో వందల సంఖ్యలో పోలీసు కొ లువులు ఖాళీ ఉన్నాయి. జిల్లాలో ప్రతి సంవత్సరం పో లీసు ఉద్యోగాల కోసం పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతుంటారు. స్థానికత(లోకల్ కేడర్) ప్రకారం ఖాళీల వివరాలను సంబంధిత శాఖలు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఇప్పటికే పంపి ంచినట్లు అధికారులు ప్రకటిం చారు దీంతో స్థానిక కేడర్ ఆధారంగా పోస్టుల పంపిణీ జరుగనున్న నేపథ్యంలో జిల్లాకు కూడ గణనీయమైన పోస్టులు వచ్చే అవకాశం ఉందని నిరుద్యోగులు భావిస్తు న్నారు. జిల్లాలో ప్రతి నియామకంలో పోలీసు ఉద్యోగాలకు వేలాది మంది పోటీ పడుతుంటారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో మొత్తం 1875 మంది పోలీసులకు గాను 1334 మంది విధులు నిర్వహి స్తున్నారు. 541 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో సివిల్ కానిస్టేబుల్స్‌కు సంబంధించి 1325 పోస్టులకు గా ను 819 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. 506 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఏఆర్ కానిస్టే బుళ్లు 563కు గాను 485 మంది విధులు నిర్వహిస్తు న్నా రు. 78 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.పరుగుపందెం, పరీక్షలో నెగ్గితేనే...పోలీసు ఉద్యోగం సాధించాలంటే పరుగుపందెంతో పాటు పరీక్షలో సైతం ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. పురుషులైతే రన్నింగ్ 1600మీటర్లు(7.15నిమిషాల్లోపు), లాంగ్‌జంప్ నాలుగుమీటర్లు, షాట్‌పుట్ 6మీటర్లు, మ హిళలు పరుగుపందెంలో 800 మీటర్లు (5.20నిమి షాలు), లాంగ్‌జంప్ 2.5మీటర్లు, షాట్‌పుట్ 4 మీటర్ల విభాగాల్లో అర్హత సాధించాలి.శ్రీనివాస్, సోమగూడెంపోలీసు ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్తాను. దేహదారుఢ్యం కోసం జిమ్‌కు వెళ్తున్నాను. అలాగే రన్నింగ్, ఇతరత్ర కోసం ప్రతి రోజు మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్నా. ఎలాగైన మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించి కల నెరవేరు ్చకుంటాను.పోలీసు కావాలన్నదే కల .వెంకటేశ్, చర్లపల్లిచిన్నప్పటి నుంచి పోలీసు కొలువు సాధించాల నేది ఆశగా పెట్టుకున్నాను. గతసారి నోటిఫికేషన్ విడుద లైన సమయంలో చాలా కష్టపడ్డాను. కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం సాధించలేకపోయాను. ఈసారి ఎలా గైన కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి కల నెరవేర్చు కోవడంతో పాటు కుటుంబానికి అండగా ఉంటాను.ఆత్మవిశ్వాసంతో శ్రమించా పట్టుదల, ఆత్మవిశ్వాసం మెండుగా ఉం టే ఉద్యోగం సాధించవచ్చు. ప్రతీరోజు మైదానంలో తప్పని సరిగా కసరత్తులు చేయాలి.

## శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు




**సిరిసిల్ల:** GO 97 రద్దు కోరుతూ బీఆర్ఎస్వీ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాజరాజేశ్వర స్వామి పాలిటెక్నిక్ కళా శాల ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టా రు. ఈ సందర్భంగా వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న నాయకులపై పోలీసుల అత్యుత్సాహం తగదని ఆ సంఘం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. GO 97ను రద్దు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై లాఠీచార్జ్ చేసిన పోలీసుల తీరును ఖండిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల డిమాండ్లపై చర్చించకుండా ప్రభుత్వం పోలీసులతో అణచివేయడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం, వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు అనే నినాదంతో విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే GO 97ను రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రాజకీయ కక్ష సాధింపులు ఇక చెల్లవు?

**ఖమ్మం రూరల్ :** ఇది పాత కాలపు ప్రాచీన యుగం కాదని, జెన్ జీల ఆధునిక యుగమని ఈ యుగంలో రాజకీయ కక్ష సాధింపులకు తావు లేదని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్‌తో కలిసి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా గూడూరు పాడులో పర్యటించిన కందాల ఇటీవల రాజకీయ కక్షల నేపథ్యంలో కొందరు వ్యక్తుల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త మారుతి రామారావు, మరో బాధితుడు బట్టు రామారావును పరామర్శించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ అకారణంగా పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తే సహించేది లేదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.మంచితనంతో ప్రజల మనసులు, మన్ననలు పొందాలని భయభ్రాంతులను చేసి రాజకీయం చేస్తామనుకోవడం సరికాదన్నారు. అనంతరం మంగళ గూడెం లో జరిగిన పలు ఆలయాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా తీర్థాల, సత్యనారాయణపురం, నాయుడుపేట, పొన్నెకల్ గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

# కుభీర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ.




**కుభీర్ :** పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక ంగా అండగా నిలుస్తున్న కల్యాణలక్ష్మి షాదీము బారక్ పథకాలను యథావిధిగా కొనసాగిం చాలని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమ న్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసు ందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తహసీల్ కార్యాలయం వద్ద బైటా యించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకు ముందు అన్నబావు సాటే, చత్రపతి శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీ విఠలే శ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈపాటికి ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం చెల్లించకపోవడంతో రైతు బీమా పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆందోళనలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియోద్దిన్, సుంకేటపోశెట్టి, ఎన్నిల అనిల్, గంధం పోశెట్టి, బాబు, దొంతుల దేవి దాస్, జి కాశీనాథ్, దేవన్న, చిన్న పార్డి దత్తు, ఏఖినోద్దీన్, గడపాలే దత్తాత్రి, జీవన్, వర్ని రమేష్, చోండి పోతన్న, మాదన్న, నాయకులు పాల్గొన్నారు.

# తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం దిశగా పాకిస్థాన్



## నిప్పులు చెరిగిన ఇంగ్లండ్ జట్టు బౌలర్లు

## పెవిలియన్‌కు క్యూ కట్టిన పాక్ బ్యాటర్లు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో 238 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్.. 76 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ జట్టు ఇంకా 160 ప్లస్ రన్స్ వెనుకంజలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లు జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, ఓలీ రాబిన్సన్ నిప్పులు చెరగడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. షాన్ మసూద్(29) క్రీజులో నిలబడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని జోష్ టంచ్ పెవిలియన్ చేర్చాడు. అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), కెప్టెన్ సల్మాన్ అఘా(4) కూడా వెనుదిరగడంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో మహమ్మద్ రిజ్వాన్(8 బ్యాటింగ్)తో పాటు అలి ఉస్మాన్(2 బ్యాటింగ్) ఉన్నాడు. మరో సెషన్నర ఆట మిగిలి ఉండగా.. మూడో రోజు ఆటలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలనుంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలవ్వనుంది. అంతుకుముందు 366/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోర్డాన్ కాక్స్(73), కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), డాన్ లారెన్స్ సత్తా చాటారు. పాక్ బౌలర్లలో అలి ఉస్మాన్(5/95) ఐదు వికెట్లు తీయగా.. ఖుర్రమ్ షెహ్‌జాద్(3/133) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ అలీ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. అబ్దుల్లా షఫీక్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇమామ్ ఉల్ హక్(42) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(5/51), జోష్ టంగ్(5/46) ఐదేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. గాయంతో బాబర్ ఆజామ్ ఈ మ్యాచ్‌కు దూరమవ్వడంతో పాక్ బ్యాటింగ్ లైనప్ బలహీనంగా మారింది. ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలబడలేకపోయాడు. మరోవైపు జో రూట్ అరుదైన ఘనత నమోదు చేశాడు. క్రీజులో పాతుకుపోయి ఆడిన రూట్ 112 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 66 రన్స్ చేసి పెవిలియన్ కు చేరాడు.

ఈ ఇన్నింగ్స్‌తో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఇండియన్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ 68 ఫిఫ్టీల రికార్డును రూట్ సమంగా చేసి, చరిత్రకెక్కాడు. వెస్టిండీస్ గ్రేట్ శివనారాయణ్ చంద్రపాల్ 66 ఫిఫ్టీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్, ఇండియా దిగ్గజం రాహుల్ ద్రవిడ్ 63 ఫిఫ్టీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కెప్టెన్‌గా 42వ సారి యాభై ప్లస్ స్కోరు సాధించిన రూట్ ఈ జాబితాలో ఐదో స్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ 61 స్కోర్లతో టాప్ స్థానం దక్కించుకున్నాడు.

# జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..



టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచ కప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించా లని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.



# సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో సాత్విక్- చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్- వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్‌లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్- చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్‌తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్ హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21- 18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్‌ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్‌కు అర్హత సాధించడమే కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్‌లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్‌లో ఓడిపోయింది.

# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ



భారత్‌కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్‌లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్ తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్‌ను 21-16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్‌లో భారత జోడీ సూపర్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్‌కు దిగింది. మ్యాచ్‌లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్‌ను ట్రీసా- గాయత్రి ద్వయం 21-15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్‌ను 21-13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా - అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా - గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహబిలిటేషన్‌కు వెళ్లింది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఇటీవల ఇండోనేసియా ఓపెన్‌లో ఈ ద్వయం మళ్లీ బరిలోకి దిగింది. ఆపై యూఎస్ ఓపెన్, ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పైన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో విజేతగా నిలిచింది. ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్స్‌షిప్స్‌లోనూ పతకం ఖాయం చేసుకుంది.

# సచిన్ రికార్డును సమం చేసిన రూట్

హైదరాబాద్ : పాకిస్తాన్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో జో రూట్ అరుదైన ఘనత సాధించాడు. పాక్ తో జరుగుతున్న తొలి టెస్ట్ సందర్భంగా 68వ అర్థ సెంచరీ పూర్తి చేసుకున్న ఇంగ్లాండు టెస్ట్ కెప్టెన్ రూట్... సచిన్ టెండూల్కర్ రికార్డ్ ను సమం చేశాడు. సచిన్ టెండూల్కర్ ఇప్పటి వరకు 68 అర్థ సెంచరీలు టెస్టులలో సాధించారు.ఆ తర్వాత చందర్ పాల్ 66, బోర్డర్ 63, రాహుల్ ద్రావిడ్ 63 అర్ధ సెంచరీలు నమోదు చేశారు.



# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ




టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# నటి షావుకారు జానకి మృతి

**వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత**
**షావుకారు సినిమాతో పేరు స్థిరం**

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి




సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని

అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి




చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల



లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విఘ్ణ ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.



# 'స్పిరిట్'లో ప్రకాశ్ రాజ్ లేరు..
# క్లారిటీ ఇచ్చిన నిర్మాత

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' చిత్రం నుంచి ఒక కీలక అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ నటించడం లేదని అధికారికంగా స్పష్టత వచ్చింది. చిత్ర నిర్మాత ప్రణయ్ వంగా స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ చిత్రంలోని జైలర్ పాత్ర కోసం తొలుత ప్రకాశ్ రాజ్‌ను సంప్రదించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది విడుదలైన టీజర్‌లో ప్రకాశ్ రాజ్ వాయిస్ ఓవర్ వినిపించడంతో ఆయన ఈ ప్రాజెక్టులో భాగమయ్యారని అందరూ భావించారు. అయితే, ఆ తర్వాత ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా నిర్మాత చేసిన ప్రకటనతో ఆ వార్తలకు బలం చేకూరినట్లయింది.

మరోవైపు 'స్పిరిట్' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ వస్తున్న ఊహాగానాలకు కూడా ప్రణయ్ వంగా తెరదించారు. ఈ సినిమాలో చిరంజీవి ఎలాంటి క్యామియో చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.

# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీ భోర్సే
## వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com